# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01, సంచిక 15 ఎడిటర్:వెంకటేశ్వర్లు రాపోలు మంగళవారం ఆగస్టు 25, 2026 పేజీలు: 12 వెల, 10రూ/-




## నాకు తెలుగు అర్థమవుతుంది

- ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్
- ముసునూరులో పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తనాన్ని ఆవిష్కరించిన రాధాకృష్ణన్
- తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించిన రాధాకృష్ణన్
- నదుల అనుసంధానం వాస్తవ రూపం దాలుస్తుందని ఆశాభావం



### ఫుడ్ ప్రాసెసింగ్‌తో పంటలకు విలువ..

# ప్రపంచ మార్కెట్లే లక్ష్యం

- దేశీయ పాప్‌కార్న్ విత్తనాలను ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి, సీఎం
- ఫుడ్ ప్రాసెసింగ్‌తో వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు
- ఆంధ్రా పాప్‌కార్న్, అరకు కాఫీలను గ్లోబల్ బ్రాండ్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- రాయలసీమను ఉద్యాన హబ్‌గా మార్చేందుకు భారీ ప్రణాళిక
- నదుల అనుసంధానంతో నీటి భద్రత సాధిస్తామన్న చంద్రబాబు

**అమరావతి**

వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులకు ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా విలువ జోడించి, అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఫుడ్ ప్రాసెసింగ్ ప్రక్రియతో ఉత్పత్తుల విలువ పెరిగి, రైతులకు ప్రయోజనం కలగడమే కాకుండా రాష్ట్రంలో సంపద సృష్టి జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం ఏలూరు జిల్లా ముసునూరు వద్ద ఏర్పాటు చేసిన 'గార్మే పాప్ కార్నికా' నాన్–జీఎంఓ హైబ్రీడ్ మొక్కజొన్న విత్తనాలను ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో కలిసి ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అనంతరం దేశంలోనే అతిపెద్ద పాప్‌కార్న్ ప్రాసెసింగ్ యూనిట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. "రైతులపై ఉన్న ప్రేమతో ఉపరాష్ట్రపతి ఏలూరు జిల్లాకు వచ్చి జన్యుమార్పిడి చేయని మొక్కజొన్న విత్తనాలను ఆవిష్కరించారు. గార్మే పాప్ కార్న్ సంస్థ మన దేశీయ నేలపైనే రైతులతో కలిసి నాన్–జీఎంఓ విత్తనాలను ఉత్పత్తి చేయడం అభినందనీయం. నూజివీడు గడ్డపై పండిన ఈ పాప్‌కార్న్ దేశవిదేశాలకు ఎగుమతి కావడం గర్వకారణం" అని అన్నారు. 17,500 మంది రైతులతో 40 వేల ఎకరాల్లో ఈ పంటను సాగు చేస్తూ, దేశీయ పాప్‌కార్న్ ఉత్పత్తిలో 70 శాతం వాటాను కలిగి ఉండటంపై గార్మే సంస్థను ఆయన ప్రశంసించారు. ఇప్పటివరకు పాప్‌కార్న్ కోసం బ్రెజిల్ వంటి దేశాలపై ఆధారపడ్డామని, ఇకపై ఆ సంపద మన దేశంలోనే ఉంటుందని తెలిపారు. "ఆంధ్రా పాప్‌కార్న్, అరకు కాఫీ, కోస్తా కోకో వంటివి ప్రపంచ ప్రసిద్ధి చెందిన బ్రాండ్లుగా మారాలి. రైల్వే స్టేషన్లలోనూ వీటి కౌంటర్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. - మిగతా2లో

## మాజీ మంత్రి కారుమూరికి 14 రోజుల రిమాండ్..

- మద్యం రవాణా కేసులో కారుమూరికి జ్యుడిషియల్ కస్టడీ
- హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలుకు తరలింపు
- మద్యం రవాణా కేసులో ఈడీ అదుపులోకి తీసుకున్న వైనం
- ఆదివారం రాత్రి అరెస్ట్, సోమవారం కోర్టులో హాజరు



## 22ఏ భూముల అంశంలో ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు




**హైదరాబాద్**

22ఏ భూముల అంశంలో ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని.. వారికి న్యాయం చేస్తామని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రతి సోమవారం జిల్లా అధికారులతో దీనిపై సమీక్ష నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "22ఏ జాబితాలోనివి, వివిధ ఆర్డర్లలో ఉన్న వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశాం. రిలాక్సేషన్ వచ్చిన వాటిని క్లియర్ చేశాం. మేడ్చల్‌లోని భూదాన్ భూముల్లోని వాటిని తిరస్కరించాం. ఈనెల 18 నుంచి టోల్‌ఫ్రీ నంబర్‌కు 1162 కాల్స్ వచ్చాయి. టోల్‌ఫ్రీ నంబర్‌కు వచ్చిన కాల్స్‌ను జిల్లాల వారీగా పంపించాం. ప్రైవేటు ఆస్తులవి కాకుండా ప్రభుత్వ ఆస్తుల సమస్యలే ఎక్కువ. 22ఏకు సంబంధించి రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన వాటిని 24 గంటల్లో క్లియర్ చేశాం.




## ప్రజలకు నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం

- హెచ్ఎల్‌సీ, ఎల్ఎల్‌సీ కాలువల ద్వారా రైతులకు నీటిని అందించామన్న నిమ్మల
- ప్రజలకు నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడి
- కర్నూలు జిల్లాకు 10 గురుకుల పాఠశాలలు మంజూరయ్యాయన్న మంత్రి

### నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కేంద్రం

# అవమానించింది

- అమెరికా పర్యటనకు అనుమతిపై రేవంత్ తీవ్ర ఆగ్రహం
- ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని వ్యాఖ్య
- విదేశాల్లో స్పందిస్తే దేశద్రోహి అనేవారని వెల్లడి
- అమెరికాకు తెలంగాణ అధికారులను పంపినట్లు ప్రకటన


2లో

**హైదరాబాద్**

అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడంపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది తనకు జరిగిన అవమానం కాదని.. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానమని అన్నారు. కేంద్రం తీరు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని విమర్శించారు. బ్రిటన్ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. బ్రిటన్ పర్యటనకు అనుమతించారని, కానీ అమెరికా పర్యటనకు మాత్రం అనుమతి ఇవ్వలేదన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌తో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నామని చెప్పారు. తన పర్యటనలో ఎలాంటి దాపరికం లేదని స్పష్టం చేశారు. ఏదైనా దాపరికం ఉందని విదేశాంగ శాఖ భావిస్తే అందుకు కారణాలను స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. విదేశాల్లో ఉన్నప్పుడే ఈ అంశంపై స్పందిస్తే తనను దేశద్రోహి అంటారని రేవంత్ అన్నారు. అందుకే భారత్‌కు తిరిగొచ్చిన తర్వాత స్పందిస్తున్నానని చెప్పారు. తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడమే తన పర్యటన ఉద్దేశమని తెలిపారు. అమెరికా పర్యటనకు తాను వెళ్లలేకపోయినా రాష్ట్ర అధికారులు అక్కడికి వెళ్లారని రేవంత్ చెప్పారు. పెట్టుబడులు, అంతర్జాతీయ - మిగతా3లో

## హైదరాబాద్ నుంచి ఏపీకి అక్రమంగా చికెన్ వ్యర్థాల తరలింపు

- 100 టన్నులు సీజ్
- చికెన్ వ్యర్థాల తరలింపును అడ్డుకున్న అధికారులు
- ఏపీలోని చేపల చెరువులకు చికెన్ వ్యర్థాల తరలింపు
- పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన సైబరాబాద్ పోలీసులు

2లో



# బెస్ట్‌లో... బెస్ట్ స్కిల్ డెవలప్మెంట్

## బెస్ట్ యూనివర్సిటీలో... హ్యాండ్స్ ఇన్ డేటా సైన్స్ ప్రోగ్రామ్స్.





**గోరంట్ల ఆగస్టు 24** ఇండో-యూరో సింక్రొనైజేషన్ భాగస్వామ్య సంస్థగా, రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ పెర్ఫార్మెన్స్ ప్రోగ్రామ్ కింద, ఏపీ ఎం ఎస్ ఎం ఈ సహకారంతో బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ అప్లైడ్ టెక్నాలజీ డేటా సైన్స్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంపై మూడు వారాల హ్యాండ్స్-ఆన్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించింది.డేటా సైన్స్, వ్యవస్థాపకత, ఆవిష్కరణ మరియు వర్ధమాన సాంకేతికతలలో విద్యార్థులకు ఆచరణాత్మక జ్ఞానం మరియు పరిశ్రమకు సంబంధించిన నైపుణ్యాలను అందించే లక్ష్యంతో ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మూడు వారాల హ్యాండ్స్-ఆన్ సెషన్‌లు, పాల్గొనేవారికి అనుభవ పూర్వక అభ్యాసం మరియు ఆచరణాత్మక అనుభవాన్ని అందించేలా రూపొందించబడ్డాయి, ఇవి వారి ఉపాధి మరియు వ్యవస్థాపక సామర్థ్యాలను మెరుగుపరుస్తాయి. ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె. నాగజ్యోతి మాట్లాడుతూ, పరిశ్రమ మరియు వ్యవస్థాపకత యొక్క మారుతున్న అవసరాలను తీర్చడానికి విద్యార్థులను సిద్ధం చేయడంలో నైపుణ్య ఆధారిత విద్య మరియు ఆచరణాత్మక శిక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, పరిశ్రమ మరియు సంస్థాగత సహకారాల ద్వారా అందించబడిన అవకాశాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని ఆమె విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యాభ్యాసం, పరిశ్రమ అవసరాలు మరియు వ్యవస్థాపకత అభివృద్ధి మధ్య సంబంధాన్ని బలోపేతం చేయడంలో ఇటువంటి సహకార కార్యక్రమాల ప్రాముఖ్యతను రిజిస్ట్రార్ డాక్టర్ ఇమ్మాన్యుయేల్ హైలైట్ చేశారు.స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ అప్లైడ్ టెక్నాలజీ ) డీన్, డాక్టర్ ఎం. ముని బాబు, విద్యార్థుల సాంకేతిక సామర్థ్యా లను మరియు వృత్తిపరమైన విశ్వాసాన్ని పెంపొందించడంలో హ్యాండ్స్-ఆన్ లెర్నింగ్ మరియు నైపుణ్యాభివృద్ధి యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడారు.డేటా సైన్స్ ట్రైనర్ శ్రీ టి. శ్రీ వెంకట్, శిక్షణా కార్యక్రమం యొక్క లక్ష్యాలు మరియు పరిధిని పాల్గొనేవారికి పరిచయం చేసి, సెషన్‌ల సమయంలో అనుసరించబోయే ఆచరణాత్మక అభ్యాస విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి సీట్ అధ్యాపక సభ్యులు, సిబ్బంది మరియు విద్యార్థులు హాజర య్యారు, వీరంతా ప్రారంభోత్సవ సెషన్‌లో చురుకుగా పాల్గొ న్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు డేటా సైన్స్‌లో విలువైన ఆచరణాత్మక అనుభవాన్ని అందించడంతో పాటు, వారిలో వ్యవస్థాపక ఆలోచనా విధానాన్ని మరియు ఆవిష్కరణలను పెంపొందిస్తుందని ఆశిస్తున్నారు. ప్రభుత్వ సంస్థలు మరియు భాగస్వామ్య సంస్థలతో అర్థవంతమైన సహకారాల ద్వారా పరిశ్రమల ఆధారిత విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణలు మరియు వ్యవస్థాపకతను ప్రోత్సహించాలనే బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ యొక్క నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబిం బిస్తుంది. ఈ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని సాధ్యం చేయడం లో తమ మద్దతు మరియు సహకారం అందించినందుకు, ర్యాంప్ కార్యక్రమం కింద ఏపీ ఎంఎస్ఎంఈకి మరియు ఇండో-యూరో సింక్రొనైజేషన్‌కు బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ తన ప్రశంసలను తెలియజేసింది.

## నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను కేంద్రం అవమానించింది

-మొదటిపేజీ తరువాయి

సంస్థలతో సంబంధాల విషయంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీతో ఒప్పందం చేసుకోబోతున్నామని తెలిపారు. గుజరాత్ సీఎంకు విదేశీ పర్యటనలకు అనుమతులు ఇస్తున్నారని రేవంత్ అన్నారు. తెలంగాణ సీఎంకు మాత్రం ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇది వివక్షకు నిదర్శనమని ఆరోపించారు. గుజరాత్ గుత్తాధిపత్యానికి ఇదే ఉదాహరణ అని వ్యాఖ్యానించారు. తెలంగాణకు పెట్టుబడులు తీసుకురావడాన్ని అడ్డుకోవడమే కేంద్రం నిర్ణయం ఉద్దేశమని రేవంత్ విమర్శించారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు గుజరాత్‌కు మద్దతు ఇస్తున్నారా అని ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధి బీజేపీ ఎంపీలకు అవసరం లేదా అని నిలదీశారు.

## లక్ష్యం జూనియర్ కాలేజీపై విచారణ.



**గోరంట్ల ఆగస్టు 24** పట్టణ సమీపంలోని గుమ్మయ్యగారిపల్లి ( క్రేడ్స్ పాఠశాల) వద్దగల లక్ష్యం జూనియర్ కళాశాల నిర్వాహన వాటి అనుమతులపై జిల్లా డిఐఈఓ చెన్నకేశవులు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాల కు జిల్లా అధికారి చేరుకొని కళాశాల నిర్వహణ తీరు అనుమతి పత్రాలపై ఆరా తీశారు. అయితే ఇంకా అనుమతులు పూర్తిస్థాయిలో లేవని నిర్ధారించిన అధికారులు వారం గడువు ఇస్తూ నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సమావేశాలు ముగియలేదు, వాయిదానే వేశారు

పార్లమెంటు ఉభయసభలు నిరవధికంగా వాయిదాపడి 10రోజులు దాటినా వర్షాకాల సమావేశాలను ప్రభుత్వం ఇంకా అధికారికంగా ముగించలేదు.లో క్‌సభ, రాజ్యసభ నిరవధికంగా వాయిదా పడి పది రోజులు గడిచినా, ఇప్పటివరకు సమావేశాల ప్రొరోగ్‌పై అధికారిక ప్రకటన వెలువడలేదు. రాష్ట్రపతి ఇంకా ఉత్తర్వులు జారీ చేయకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. ఇలా చేయడం వెనక కేంద్ర ప్రభుత్వ వ్యూహం ఏమైనా ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా మహిళా రిజర్వేషన్ చట్టం అమలుకు సంబంధిం చిన రాజ్యాంగ సవరణ బిల్లును తీసుకొచ్చే అవకాశం ఉందనే ఊహాగానాలు మరోసారి ఊపందుకున్నాయి. పార్లమెంట్ సమావేశాలు నిరవధిక వాయిదా కావడం, 'ప్రొరోగ్' కావడం రెండూ వేర్వేరు. సభలను నిరవధికంగా వాయిదా వేయడాన్ని అడ్జర్న్‌మెంట్ సైన్ డై అంటారు. అయితే రాష్ట్రపతి అధికారికంగా సమావేశాన్ని ముగిస్తూ ప్రకటన జారీ చేసినప్పుడే ప్రొరోగేషన్ పూర్తవుతుంది. రాజ్యాంగ నిబంధనల ప్రకారం రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వ సిఫార్సుతో పార్లమెంట్ సమావేశాలను పిలుస్తారు, ముగిస్తారు. సాధారణంగా ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడిన రెండు నుంచి నాలుగు రోజుల్లోనే ప్రొరోగేషన్ జరగుతుంది. ఉదాహరణకు ఈ ఏడాది బడ్జెట్ సమావేశాలు ఏప్రిల్ 18న ముగియగా, ఏప్రిల్ 20న ప్రొరోగేషన్ ఉత్తర్వులు జారీ చేశారు. కానీ వర్షాకాల సమావేశాల విషయంలో మాత్రం పది రోజులు గడిచినా ఆ ఉత్తర్వులు జారీ కాలేదు.

### కీలక బిల్లుపై కేంద్రం వ్యూహమా?

ఈ ఆలస్యానికి కారణం ఏంటన్న దానిపై అధికారికంగా ఎలాంటి స్పష్టత లేకపోయినా, మహిళా రిజర్వేషన్‌కు సంబంధించిన చట్ట సవరణపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందే మహిళా రిజర్వేషన్‌ను అమల్లోకి తీసుకురావడానికి అవసరమైన రాజ్యాంగ సవరణను కేంద్రం ముందుకు తీసుకురావచ్చునే ప్రచారం జరుగుతోంది. మహిళలకు లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టం ఇప్పటికే ఆమోదం పొందింది. అయితే జనగణన, నియోజకవర్గాల పునర్విభజన అనంతరం ఈ రిజర్వేషన్లను అమలు చేయాలని నిబంధనలు ఉన్నాయి. దీంతో డీలిమిటేషన్ అంశం కీలకంగా మారింది. బడ్జెట్ సమావేశాల సమయంలోనే దీనిపై చర్చ జరిగినప్పటికీ, అవసరమైన సంఖ్యాబలం సమకూరకపోవడంతో ప్రభుత్వం ముందుకు వెళ్లలేకపోయిందనే ప్రచారం జరిగింది.

## మాజీ మంత్రి కారుమూరికి 14 రోజుల రిమాండ్..

ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైసీపీ నేత కారుమూరి నాగేశ్వరరావుకు నాంపల్లి కోర్టు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. కోర్టు ఆదేశాల మేరకు సోమవారం ఉదయం ఆయన్ను హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలుకు తరలించారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం రవాణా విధానంలో చోటుచేసుకున్న అక్రమాలకు సంబంధించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు ఆయన్ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. మద్యం రవాణా కేసులో విచారణ నిమిత్తం కారుమూరి నాగేశ్వరరావును ఈడీ అధికారులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. విచారణ అనంతరం ఆదివారం రాత్రి ఆయన్ను అరెస్ట్ చేశారు. అరెస్టుకు ముందు ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆ తర్వాత ఈడీ కార్యాలయానికి తరలించారు. సోమవారం ఉదయం కోర్టులో హాజరుపరిచారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, కారుమూరికి 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఉత్తర్వుల అనంతరం, పోలీసులు కారుమూరి నాగేశ్వరరావును చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలించారు. గత ఏపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం వ్యాపార కార్యకలాపాల్లో జరిగిన అవకతవకలపై ఈడీ దర్యాప్తు కొనసాగిస్తోంది. ఈ కేసులో కారుమూరి నాగేశ్వరరావును నిందితుడిగా పేర్కొన్నారు. ఆయన రిమాండ్‌తో ఈ కేసు విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది.

## ప్రజలకు నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నాం

ఎల్‌నినో ప్రతికూల ప్రభావం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతన్నలను ఆదుకునేందుకు హెచ్ఎల్‌సీ, ఎల్ఎల్‌సీ కాలువల ద్వారా సాగు, తాగునీటిని అందించామని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ప్రజలకు ఎటువంటి నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. రైజింగ్ స్టార్‌గా నిలిచిన నారా లోకేశ్ నాయకత్వంలో డ్రోన్ హబ్‌తో పాటు పలు పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. డీఎస్సీ ద్వారా త్వరలోనే మరిన్ని ఉద్యోగ నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. కర్నూలు జిల్లాకు రెండు విడతల్లో 10 గురుకుల పాఠశాలలు మంజూరయ్యాయని, వచ్చే ఏడాది ఆలూరుకు మరొక గురుకులాన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే జిల్లాలో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుకు కృషి చేయడంతో పాటు, బీసీల సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని వివరించారు. రాయలసీమ ప్రాజెక్టుల అంశాలపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని మండిపడ్డారు. గత ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులకు చేసిన ఖర్చుపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త ఇళ్లు, పింఛన్లను అందజేస్తామని ప్రకటించారు.

## హైదరాబాద్ నుంచి ఏపీకి అక్రమంగా చికెన్ వ్యర్థాల తరలింపు..



-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు అక్రమంగా తరలిస్తున్న భారీ చికెన్ వ్యర్థాల అక్రమ రవాణాను అధికారులు అడ్డుకున్నారు. ఏపీలోని చేపల చెరువులకు దాణాగా వేసేందుకు అక్రమ మార్గంలో తరలిస్తున్న దాదాపు 100 టన్నుల మాంసపు వ్యర్థాలను సైబరాబాద్ పోలీసులు, వెటర్నరీ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో సీజ్ చేశారు. నగరంలోని వివిధ కోళ్ల దుకాణాలు, మాంసం ప్రాసెసింగ్ యూనిట్ల నుంచి వెలువడే వ్యర్థాలను కొందరు అక్రమార్కులు సేకరించి, లారీల్లో ఆంధ్రప్రదేశ్‌లోని చేపల చెరువులకు తరలిస్తున్నారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన సైబరాబాద్ పోలీసులు, పశువైద్య అధికారులు వాహనాలను తనిఖీ చేసి ఈ 100 టన్నుల వ్యర్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఇలాంటి అపరిశుభ్రమైన, ప్రమాదకరమైన చికెన్ వ్యర్థాలను మేతగా వేసి పెంచిన చేపలను వినియోగించడం వల్ల ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని అధికారులు హెచ్చరించారు. ఈ తరహా కలుషిత చేపలను ఆహారంగా తీసుకోవడం వల్ల పలు రకాల వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ అక్రమ రవాణాదారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

## స్టాక్ పాయింట్ ను ఆకస్మికంగా తనకి చేసిన పౌరసరఫరాల అధికారి



**మడకశిర ఆగస్టు 24** జిల్లా పౌరసరుపారల అధికారి వంశీ కృష్ణ రెడ్డి సోమవారం ఆకస్మికంగా పట్టణంలోని పౌరసరఫరాల గోదామును ఆకస్మికంగా తనిఖీ చేశారు. మడకశిర లో ఉన్న స్టాక్ పాయింట్ గ్యాస్ గోడన్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ పాయింట్ అధికారి, డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మీనరసింహ తదితరులు ఉన్నారు.

## మేఘాలు గాలిలోనే ఆవిరి..!!

-మొదటిపేజీ తరువాయి

ఉదారవాదులు ఏర్పాటు చేస్తే ప్రభుత్వం పనికి ఆహార పథకాన్ని అమలు చేసినట్లు వృద్ధులు తెలియచేస్తున్నారు. ఇదిలా ఉండగా నానాటికి వేరుశనగ పంట ద్వారా జరిగే నష్టాలను చూసి రైతులు తీవ్ర నిరాశా నిస్పృహలకు గురైనారు. ఈ నేపథ్యంలో వేరుశనగ స్థానంలో కంది, మొక్కజొన్న, ఆముదం పంటల సాగుకు మొగ్గు చూపుతున్నారు. ఇంకా వర్షాలు కురిసే అవకాశాలుగానీ, సాగు విస్తీర్ణం పెరిగే అవకాశాలు కానీ ఎక్కడా కనిపించడం లేదు. ఏ కోశానా రైతుకు పంట సాగుపై ఆశలు చిగురించడం లేదు. వ్యవసాయానికి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం కూడా అంతంత మాత్రమే కావడంతో ఈ ఏడాది కరువు కూడా గతంలో మాదిరిగా చరిత్రలో నిలిచిపోయే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వం కూడా రైతులను ఆదుకోవడంలో ఏ మాత్రం చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదు. పరిస్థితులు చూస్తుంటే సమీప భవిష్యత్ లో గ్రామీణ ప్రజలు కుటుంబాలతో సహా భారీగా ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లే అవకాశాలు మెండుగా ఉన్నాయి. గ్రామాలలో ఎవరిని కదిలించినా వారి ముఖంలో నవ్వు మాయమైంది. కుటుంబపోషణ, పిల్లల చదువులు, వివాహాలు, వారి భవిష్యత్ పట్ల ఆశలు అడుగంటాయి. వర్షాలు లేక పచ్చిక బయలు కూడా ఎండిపోవడంతో పశువుల పోషణ పశుగ్రాసం లేక భారంగా మారింది. విదిలేక రైతులు తమ పశువులను కబేళాకి తరలించడం ఇప్పటికే ప్రారంభం అయింది. కాగా రైతుకు వ్యవసాయంతో పాటు బ్రతుకు తెరువుకు ఆలంబనగా నిలిచే పాడి సైతం పశువుతో పాటు కనుమరుగు అవుతోంది. ఏది ఏమన్నా ప్రజాజీవనం అస్తవ్యస్థంగా మారింది. ప్రభుత్వం తక్షణ సహాయక చర్యలు చేపట్టని పక్షంలో జనజీవనం స్తంభించి మళ్ళీ రైతుల ఆత్మహత్యలు పెరిగే ప్రమాదం నెలకొంది.ఈ నేపథ్యంలో గతంలో ఉన్న అప్పులను పరిగణలోకి తీసుకోకుండా బ్యాంకర్లు రైతులపై నమ్మకంతో కొత్త రుణాల మంజూరు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఎకరా రూ.6 లక్షల విలువచేసే భూములపై బ్యాంకర్లు ఎకరాకు కేవలం రూ.40 వేలు మాత్రమే అప్పుగా ఇచ్చి చేతులు దులుపుకోవడం ఆశ్చర్యకరం.రైతులకు కొంత వెసులుబాటు కల్పిస్తూ రుణం పరిమితిని బ్యాంకర్లు పెంచాలని రైతులు కోరుతున్నారు.

## నాకు తెలుగు అర్థమవుతుంది

ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గ పరిధిలోని ముసునూరులో నాన్-జీఎంఓ పాప్‌కార్న్ హైబ్రిడ్ విత్తనాన్ని భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సీఎం చంద్రబాబుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించి సభలోని వారిని అలరించారు. తనకు తెలుగు అర్థమవుతుందని.. కానీ స్పష్టంగా మాట్లాడలేనని చెప్పారు. మన దేశంలో జనవరి 14న సంక్రాంతి పంటల పండుగను విభిన్న పేర్లతో కలిసికట్టుగా జరుపుకుంటామని పేర్కొన్నారు. ఏపీ, తెలంగాణల్లో సంక్రాంతిగా, తమిళనాడులో పొంగల్‌గా, పంజాబ్‌లో లోహ్రీగా, అసోంలో బిహూగా పిలుచుకుంటామని గుర్తుచేశారు. దేశంలో 8 రాష్ట్రాల్లో 17,500 మంది రైతులు దాదాపు 40 వేల ఎకరాల్లో పాప్‌కార్న్ మొక్కజొన్నను పండించడం అభినందనీయమన్నారు. అమెరికా నుంచి పాప్‌కార్న్ దిగుమతి చేసుకోవడం మానేసి, మనమే అక్కడికి ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. రైతుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని చెప్పారు. డ్రోన్లను రైతులకు అద్దెకు ఇచ్చే పథకం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.1,200 కోట్లను మహిళా సంఘాలకు కేటాయించిందని వివరించారు. మహానది నుంచి కావేరి నది వరకు నదుల అనుసంధానం కేవలం కలగానే మిగిలిపోదని, కొంత సమయం పట్టినా భవిష్యత్తులో తప్పకుండా వాస్తవ రూపం దాలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఫుడ్ ప్రాసెసింగ్‌తో పంటలకు విలువ.. ప్రపంచ మార్కెట్లే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

కొండపల్లి కొయ్యబొమ్మల వంటి స్వదేశీ ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు చేరాలి. కేంద్ర, రాష్ట్రాల్లోని ఎన్డీఏ ప్రభుత్వాలు వ్యవసాయాన్ని ఆర్థిక శక్తిగా, రైతులను పారిశ్రామికవేత్తలుగా చూస్తున్నాయి. పసుపు, మిరప, ఆక్వా ఉత్పత్తులకు విలువ జోడించి ఎగుమతి చేయడమే మా లక్ష్యం" అని చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 10 శాతం ఉత్పత్తులు మాత్రమే ప్రాసెస్ అవుతున్నాయని, ఈ శాతాన్ని పెంచడం ద్వారా అధిక సంపదను ఆర్జించవచ్చని అన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలని, ముఖ్యంగా యువత ఈ రంగంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.

### రాష్ట్ర సమగ్రాభివృద్ధికి జల భద్రతే కీలకం

రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికల గురించి వివరిస్తూ.. "రాయలసీమను ఉద్యాన పంటల హబ్‌గా మార్చేందుకు కార్యాచరణ సిద్ధం చేశాం. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులతో సీమను అభివృద్ధి చేస్తాం. రూ.35 వేల కోట్లతో 36 సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తాం" అని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ నెలాఖరులో వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు నీరందిస్తామన్నారు. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం ఉన్నప్పటికీ గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తరలించి పంటలను కాపాడామని గుర్తుచేశారు. చింతలపూడి ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంత భవిష్యత్తు మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా నదుల అనుసంధానం జరగాలన్నది ఎన్డీఏ ప్రభుత్వ ఆలోచన అని ముఖ్యమంత్రి తెలిపారు. "గోదావరి-కృష్ణా, తుంగభద్ర, పెన్నా-కావేరీ నదుల అనుసంధానంతో 4 రాష్ట్రాల్లో నీటి సమస్యలు తీరతాయి. గంగ, మహానది, గోదావరి నదులను కూడా కలిపితే వేల టీఎంసీల నీటిని సద్వినియోగం చేసుకోవచ్చు. నీటి భద్రత సాధిస్తే దేశాభివృద్ధి అన్‌స్టాపబుల్" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, కె. అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి, పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
మంగళవారం ,ఆగస్టు ,25, 2026
www.trinetnews.com

# రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన



- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి
- తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు

ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026

వనపర్తి పట్టణ వాస్తవ్యులు శ్రీమతి ఉషారాణి విశ్వేశ్వర్ రెడ్డి ఆహ్వానం మేరకు వారి కుమారుని రిసెప్షన్ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై నూతన జంట కార్తీక్ రెడ్డి & సాహిత్య ని ఆశీర్వదించారు.
ఈకార్యక్రమంలోవనపర్తిమండల్ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షుడు చరణ్ రాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి,మణిగిల్ల బాల్ రాజు,నందిమల్ల రాము, రాఘవరెడ్డి పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# బాన్సువాడ నియోజకవర్గం






ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి లండన్ పర్యటనలో భాగంగా మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి

## వాడవాడలా మావుళ్ళమ్మ జాతరలు నిర్వహించడం శుభ పరిణామం.

## భీమవరంలోని 14,25,26 వార్డులో సుంకర పద్దయ్య, చిన్ని వారి తోట, సెంట్ ఆన్స్ రోడ్డులో జాతర మహోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు .

ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026



వాడవాడలా శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను ప్రతి వారం నిర్వహించడం శుభ పరిణామమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. ఆదివారం భీమవరం పట్టణంలోని 14,25,26వ వార్డులోని సుంకర పద్దయ్య వీధిలోని ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద జాతర కమిటీ, 14వ వార్డులోని టిడిపి పట్టణ అధ్యక్షులు మద్దుల రాము అధ్వర్యంలో నిర్వహించిన శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని, 26వ వార్డు సెయింట్ ఆన్స్ రోడ్డులోని జాతర కమిటి అధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి జాతర మహోత్సవాన్ని ఎమ్మెల్యే అంజిబాబు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఇటువంటి జాతర మహోత్సవాలు పట్టణ, గ్రామ శాంతిని కోరుకుంటాయని, అమ్మవారి కరుణ కటాక్షలు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. అనంతరం శక్తి వేషాలతో గరగల నృత్యాలతో, కాంతార వేషధారణలు, బుట్ట బొమ్మలు, శివ పార్వతులు, అఘోరాలు వంటి వేషధారణ ప్రదర్శనలతో వాడవాడలా అమ్మవారి జాతర మహోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా వార్డుల జాతర కమిటీ సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

## కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కోసం ఉచిత శిక్షణ శిబిరం

## ఉచిత శిక్షణ శిబిరం పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు



ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026

ఆంధ్రప్రదేశ్ లో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కు సిద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థుల కోసం భీమవరంలో శ్రీవిజేత ఇనిస్టిట్యూట్ ఉచిత కోచింగ్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటి చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం శ్రీవిజేత ఇనిస్టిట్యూట్ వారి ఉచిత శిక్షణ శిబిరం పోస్టర్ ను ఎమ్మెల్యే అంజిబాబు ఆవిష్కరించారు. ఎస్సై, కానిస్టేబుల్స్, గ్రూప్ -1,2, ఆర్ఆర్ బి, ఎస్ఎస్ సి, బ్యాంకుల వంటి కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కోసం మన భీమవరంలో ఇటువంటి ఉచిత శిక్షణ శిబిరం నిరుద్యోగ యువతకు ఉపయోగపడుతుందన్నారు. శ్రీవిజేత ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ జి రాము, ప్రిన్సిపాల్ పివి రమణ మాట్లాడుతూ డిగ్రీ క్వాలిఫికేషన్ తో 18 ఏళ్ల నుంచి 42 ఏళ్ల వరకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సెప్టెంబర్ 5వ తేదీ లోపు అడ్మిషన్లు పొందాలన్నారు. మరెన్నో వివరాల కోసం 63047 57471, 86889 79696 లకు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, ఎఎంసి వైస్ చైర్మన్ బండి రమేష్

# నూతన ఓటర్ల నమోదు స్పెషల్ క్యాంప్.

ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026



మండలంలోని చంద్రాలలో నూతన ఓటర్ల నమోదుకు స్పెషల్ క్యాంప్‌ను నిర్వహించారు. స్థానిక పోలింగ్ స్టేషన్‌లో వీఆర్వో సనకా భాస్కరరావు ఓటర్ల నుంచి నమోదుకు దరఖాస్తులనుస్వీకరించారు. ఓటు హక్కును వినియోగించుకునేందుకు నూతన ఓటర్లకు ఎన్నికల కమీషన్ ఆహ్వానంపలుకుతుందని వీఆర్వో భాస్కరరావు తెలిపారు.

# ఫీజుల బకాయి-బిజెపి లడయి..

# హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026




40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోంది.
రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి.
రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె.అరుణమ్మ సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్‌బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని సోమవారం గద్వాల పట్టణంలోని బిజెవైఎం యువ మోర్చా బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎం. ఎ.ఎల్.డి కాలేజ్ నుండి క్రిష్ణ వేణి చౌక్,రాజీవ్ మార్గ్, పాత బస్టాండ్ విద్యార్థులతో కలిసి 'ఫీజుల బకాయి - బీజేపీ లడాయి' కార్యక్రమం ర్యాలీ నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి భరత్ ప్రసాద్, జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి హాజరై మాట్లాడుతూ
ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో వేలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలల యాజమాన్యాలు కూడా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకాలు కలగ కుండా ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి వారికి పూర్తి భరోసా కల్పించాలని కోరారు.
విద్యార్థుల సమస్యల పరిష్కారానికి బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రభుత్వం స్పందించే వరకు ప్రజా స్వామ్య బద్ధమైన ఆందో ళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.
ఈకార్యక్రమంలోజిల్లాఅధ్యక్షుడురామాంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు ,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, శ్యామ్ రావ్, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షుడు సమత గౌడ్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు కిష్టాన్న,ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ నరసింహులు,కౌన్సిలర్లుశాలన్న,తదితరులు ఉన్నారు.

# పలువురికి కొడాలి నాని పరామర్శ..

ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026

మండలంలో వైఎస్సార్ సీపీకి చెందిన నాయకుల కుటుంబాలను మాజీ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు(నాని) పరామర్శించారు. వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పార్టీ నాయకులను వారి స్వగృహాలలో కలిసి, యోగక్షేమాలు తెలుసుకుని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. వైయస్సార్ సిపి నాయకులు అబ్దుల్ సత్తార్ కొంత కాలంగా లివర్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతూ మణిపాల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. గుడ్లవల్లేరులోని సత్తార్ గృహానికి విచ్చేసిన మాజీ మంత్రి కొడాలి నాని ఆయనను పరామర్శించారు. సత్తార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కూరాడ గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ కాపు నాయకులు చిలంకుర్తి రాంప్రసాద్‌కు విజయవాడ హృదాలయంలో గుండె శస్త్ర చికిత్స చేశారు. వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందిన రాంప్రసాద్ ఆరోగ్యం నిలకడగా ఉండటంతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొడాలి నాని కుటుంబ సభ్యులను కలిసి రాంప్రసాద్ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని చికిత్సకు సంబంధించి తీసుకుంటున్న జాగ్రత్తలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడిన కొడాలి నాని అధైర్యపడకూడదని ధైర్యంగా ఉండాలని సూచించారు. పెంజెంద్ర గ్రామ వైయస్ఆర్ సిపి నాయకులు బలుసు జితేంద్ర మాతమూర్తి బలుసు క్రాంతి కుమారి(72) ఇటీవల తుదిశ్వాస విడిచారు. గ్రామంలోని వారి నివాసానికి వెళ్లిన కొడాలి నాని క్రాంతికుమారి చిత్రపటానికి ఘన నివాళులర్పించి, జితేంద్ర కుటుంబాన్ని కలిసి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ సత్యభూషణ్, గుత్తా నాని, తోట సాయి, గుదే రవి, మిరియాల బాబు రాజేంద్రప్రసాద్,యార్లగడ్డ మహేష్, కుంచపర్తి సాయి, పెద్దులు, శాయన దుర్గాప్రసాద్, ఫర్నిచర్ పార్క్ బెన్నీ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల మధ్య ఆప్యాయత.. ప్రజా నాయకుడికి అపూర్వ సన్మానం!

## అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులకు సభ్యులకు సన్మానం

ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026



ఒక నాయకుడి విజయం కేవలం పదవిని పొందడంతో ముగియదు. ఆ పదవి ద్వారా ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకోవడమే అసలైన గెలుపు. బీర్కూర్ గ్రామ సర్పంచ్ ఆరిగే ధర్మ తేజ గారి జీవితంలో ఈ నిజం అక్షరాలా సరిపోతుంది. తాజాగా వారు ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా/ఘనంగా ఎన్నికైన బీర్కూరు మండలంలో 13 గ్రామాలకు 7 గ్రామాలలో మెజార్టీ సర్పంచ్ల బలం చూయించి సత్తా చాటి సర్పంచుల ఫోరం ఎన్నికలకు సరిపడా బలాన్ని నిరూపించుకోని అధ్యక్ష పదవిని పొందారు...
. సందర్భంగా,దామరశీచ మరియు కిష్టాపూర్ గ్రామ ప్రజల హర్షాతిరేకాలు అంబరాన్ని అంటాయి.

**ప్రజా సేవకు అందిన గుర్తింపు:**

ధర్మ తేజ గారు తన సర్పంచ్ పదవీకాలంలో చేసిన నిస్వార్థ సేవలు, ప్రజల సమస్యలపై చూపిన చొరవ, అందరినీ కలుపుపోయే తత్వం ఆయన్ని కేవలం ఒక గ్రామానికి మాత్రమే పరిమితం చేయలేదు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను గుర్తించిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, ఆయనను ఫోరం అధ్యక్ష బాధ్యతలు చేపట్టాలని కోరుకున్నారు. ఈ బాధ్యతను ఆయన చేపట్టిన వేళ, రెండు గ్రామాల ప్రజలు సంతోషంతో ఉప్పొంగిపోయారు.

## సెప్టెంబర్ 1, 2 తేదీల్లో నల్లగొండలో జరిగే పి.డీ.ఎస్.యూ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి.

ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026



మహబూబాబాద్ జిల్లా(ఆగస్టు 24)కేంద్రంలో పి.డీ.ఎస్.యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బట్టు అంజయ్య భవన్ లో ప్రెస్ మీట్ నిర్వహించటం జరిగింది.
ఈ సందర్భంగా పి.డీ.ఎస్.యూ జిల్లా అధ్యక్షుడు మహేష్ కుమార్, కార్యదర్శి బోనగిరి మధు లు మాట్లాడుతూ సెప్టెంబర్ 1, 2, 2026 న రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుపుతున్నామని తెలిపారు. రెండు రోజులపాటుజరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ఎంపికైన విద్యార్థి ప్రతినిధులు, ప్రొఫెసర్లు, టీచర్లు, మేధావులు విద్యారంగ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొంటారన్నారు. ఈ రాష్ట్ర క్లాసులను జి.వెంకటేశ్వర్లు సీనియర్ అడ్వకేట్ ప్రారంభిస్తారని, పి.డీ.ఎస్.యూ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు జార్జి రెడ్డి మిత్రుడు బి ప్రదీప్, సాదినేని వెంకటేశ్వరరావు పి.డీ.ఎస్.యూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు,ప్రొఫెసర్ ఏ వినాయక్ రెడ్డి, అవినా పి.డీ.ఎస్.యూ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, ఎం శ్రీనివాస్, పి.డీ.ఎస్.యూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, జీడి సారయ్య భారత నాస్తిక సమాజం తదితరులు వివిధ అంశాలపై క్లాసులు బోధిస్తారన్నారు.
సమాజం మానవీయ విలువలు పడిపోయి సంక్షోభంలో ఉందన్నారు. విద్యార్థులకు సామాజిక స్పృహ లేకపోవడం వల్ల అశ్లీల సాహిత్యం, గంజాయి మత్తు పదార్థాలకు అలవాటై ఉజ్వలమైన భవిష్యత్తును కోల్పోతున్నారన్నారు. వీటిని కట్టడి చేయాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయన్నారు. మరోవైపు పాలకుల విద్యారంగ వ్యతిరేక విధానాలతోని విద్య సరుకుగా మారుతుంది అన్నారు. పేద విద్యార్థులు చదువుకునే పరిస్థితి నేడు లేదన్నారు. లక్షల రూపాయలు చెల్లిస్తేనే చదువు దొరికే దుస్థితి నేడు నెలకొంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చివిద్యాకార్పొరేటీకరణకుపాల్పడుతుందన్నారు. పేపర్ లీకేజీ అవినీతికి వ్యతిరేకంగా ఢిల్లీలో విద్యార్థులు వీరోచిత పోరాటం వల్లనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చింది అన్నారు. దేశంలో అనేక రాష్ట్రాల్లో విద్యార్థి ఉద్యమాలు వెల్లువ లాగా వస్తున్నాయని అన్నారు.
రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చి మూడుసంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. పదివేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ న్స్ స్కాలర్షిప్ లనువిడుదలచేయలేదన్నారు.పాఠశాల మూసివేతకు గురి చేస్తూ తీరని అన్యాయం చేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగాపాలిటెక్నిక్ విద్యార్థులు పోరాడుతుంటే కనీసం స్పందించకుండా పోలీసులను పెట్టి నిర్బంధం ప్రయోగిస్తుందన్నారు. ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను అన్నింటిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.
విద్యార్థులకు సామాజిక స్పృహ అందించడానికి, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడానికి ఉద్యమాలకు సన్నద్ధం చేయడానికి ఈ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని వీటిని జయప్రదం చేయాలని కోరారు.
పి.డీ.ఎస్.యూ జిల్లా నాయకులు షేక్ షబ్బీర్, సంజయ్, యోగేశ్వర్, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## బావ సంవత్సరరికం వేళ బావమరిది బలవన్మరణం

ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026




చిలకలూరిపేట: పట్టణంలోని మారుతీనగర్ ఎరుకల కాలనీకి చెందిన ఉప్పలపాటి బాలరాజు (32) ఇంట్లో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కళామందిర్ సెంటర్‌లోని పకోడీ బండి వద్ద పనిచేసే ఇతనికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. ఇంట్లో బావ సంవత్సరరికం జరుగుతున్న సమయంలోనే తీవ్ర మద్యం మైకంలో ఉన్న బావమరిది బాలరాజు ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు బంధువులు తెలిపారు. ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందగా, ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సాతులూరులో ఇంటింటికీ తెలుగుదేశం

### – రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026



నాదెండ్ల: నెలరోజులుగా కొనసాగుతున్న ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమానికి అపూర్వ ప్రజాదరణ లభిస్తోందని, రెండేళ్ల అభివృద్ధి, ప్రభుత్వ పథకాలపై అవగాహన, ప్రజా సమస్యల పరిష్కారమే ఈ కార్యక్రమ లక్ష్యమని చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం నాదెండ్ల మండలం సాతులూరులో ఆయన ఇంటింటికీ తెలుగుదేశం నిర్వహించారు. ముందుగా కాటి అంకమ్మ తల్లి ఆలయాన్ని దర్శించి, రూ.25 లక్షల జిల్లాపరిషత్ నిధులతో నిర్మించనున్న డ్రైన్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని, కూటమి ప్రభుత్వ విజయాలను వివరించారు. సమర్థులైన పాలకుల వల్లే సుపరిపాలన, అభివృద్ధి సాధ్యమని, కూటమి పాలనే అందుకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తొర్రూరు మండలంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ





ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026

తొర్రూరు మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమ పాలన అందిస్తోందని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పారదర్శకంగా ప్రజలకు నిత్యావసర సరుకులు అందడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు మరింత సులభతరం అవుతుందన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్ సోమా రజిని రాజశేఖర్, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యురాలు పంజా కల్పన, వార్డు కౌన్సిలర్లు ముద్దసాని సురేష్, వివిధ గ్రామ సర్పంచులు, మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ మరియు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వీఆర్వో సంతకం ఫోర్జరీ: నిందితుడిపై కేసు నమోదు

ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026



నాదెండ్ల: నూతన గృహ నిర్మాణ రుణం కోసం ప్రభుత్వ ధ్రువీకరణ పత్రంపై వీఆర్వో సంతకాన్ని ఫోర్జరీ చేసిన ఘటన నాదెండ్ల మండలంలో కలకలం రేపింది. మండల పరిధికి చెందిన ఎలీషాబాబు అనే వ్యక్తి కొత్త ఇంటి నిర్మాణం కోసం బ్యాంకు లోన్‌కు దరఖాస్తు చేసుకున్నాడు. ఈ ప్రక్రియలో భాగంగా సమర్పించాల్సిన పత్రంపై నాదెండ్ల వీఆర్వో అబ్దుల్ బాషా సంతకాన్ని ఫోర్జరీ చేసి బ్యాంకు అధికారులకు సమర్పించాడు. సదరు ధ్రువీకరణ పత్రంపై అనుమానం వచ్చిన బ్యాంకు సిబ్బంది వెంటనే వీఆర్వోను సంప్రదించి ఆరా తీయగా, తాను ఆ పత్రంపై సంతకం చేయలేదని స్పష్టం చేయడంతో ఫోర్జరీ బాగోతం వెలుగులోకి వచ్చింది. వీఆర్వో అబ్దుల్ బాషా ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు ఎలీషాబాబుపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన విజిలెన్స్ కమిటీ సభ్యురాలు పంజా కల్పన

ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026



పాలకుర్తి (ఆగస్టు 24)మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇటీవల జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యురాలిగా నియమితులైన పంజా కల్పన , తన నియామకానికి సహకరించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పంజా కల్పన కు శు భాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా పని చేసి ప్రజలకు సేవ చేయాలని సూచించారు. పంజా కల్పన తనపై ఉంచిన నమ్మకానికి ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలుపుతూ, కమిటీ సభ్యురాలిగా ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.

## శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర



ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026

పట్టణంలోని గుంటూరు రోడ్డులో శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 6 నుంచి 10 గంటల వరకు చేపట్టిన కార్యక్రమంలో రోడ్డుకు ఇరువైపులా గతంలో నాటిన మొక్కల్లో ఎండిపోయిన వాటిని తొలగించి కొత్త మొక్కలు నాటారు. మొక్కలకు రక్షణగా కర్రలను ఏర్పాటు చేశారు. మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు సహకారంతో మున్సిపల్ వాటర్ ట్యాంక్ ద్వారా మొక్కలకు నీటిని అందించారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ప్రతి ఆదివారం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు ఎర్రబోతుల నాగశంకర్‌రెడ్డి, రాజారావు, సుందరమ్మ, శ్రీనివాసులు, పి. హరిబాబు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్లు, డీఎఫ్‌ఓ లతో మంత్రి కొండా సురేఖ సన్నాహక సమావేశం.

ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026






రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 25న నిర్వహించనున్న 'ప్రత్యేక వనమహోత్సవం' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా అటవీ అధికారులు (డీఎఫ్‌ఓ)తో మంత్రి సన్నాహక సమావేశం నిర్వహించారు.

మంత్రి తన నివాసం నుంచి జూమ్ వేదికగా సమావేశంలో పాల్గొన్నారు. అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీం, పీసీసీఎఫ్ వినయ్‌కుమార్ అరణ్యభవన్ నుంచి సమావేశంలో పాల్గొన్నారు. పలువురు సీసీఎఫ్‌లు, సీఎఫ్‌లు, అటవీశాఖ అధికారులు హాజరయ్యారు.

**జిల్లాల వారీగా సమీక్ష**

ప్రత్యేక వనమహోత్సవం నిర్వహణకు జిల్లాల వారీగా చేపట్టిన ఏర్పాట్లు, ఇప్పటివరకు జరిగిన పురోగతిని మంత్రి సురేఖ సమీక్షించారు. కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం

ప్రత్యేక వనమహోత్సవంలో ప్రజలను పెద్దఎత్తున భాగస్వాములను చేయాలని మంత్రి అధికారులకు సూచించారు.

పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపునకు వనమహోత్సవం దోహదపడేలా కార్యక్రమాలను నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక వనమహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి కోరారు.

ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి లావణ్య, లతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అనంతరం సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ప్రకారం జిల్లా లక్ష్యాలను శాఖల వారీగా పూర్తి చేయుటకు పకడ్బందీగా ప్రణాళిక సిద్ధం చేయాలని మంగళవారం రోజు జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పీడీ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన నుండి ప్రజా వ్యతిరేక విదానాలు అవలంబిస్తున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపణ

ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026







మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జగిత్యాల జిల్లా బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు

**ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని ఆరోపించారు.

పేదలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు గత ప్రభుత్వంలో అందించిన గొప్ప విద్యా వ్యవస్థను ఈ ప్రభుత్వం పూర్తిగా సర్వనాశనం చేస్తోందని అన్నారు. పాఠశాలల్లో దాదాపు 2,000 పాఠశాలలు మూతపడటం లేదా సరిగ్గా లేకపోవడం వల్ల గ్రామాల్లోని పేద విద్యార్థుల అడ్మిషన్లు దాదాపు 1,26,000 వరకు తగ్గిపోయాయని తెలిపారు.

కెసిఆర్ గారి హయాంలో 1,023 గురుకులాలను స్థాపించి, 7 నుండి 8 లక్షల మంది పిల్లలకు ఒక్కో విద్యార్థిపై ఏడాదికి ₹1,20,000 ఖర్చు చేస్తూ నాణ్యమైన విద్య అందించారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం ఈ గురుకుల వ్యవస్థను నాశనం చేసిందని విమర్శించారు.

గురుకులాల్లో కనీసం సరిగా అన్నం పెట్టే పరిస్థితి లేదని, వివిధ కారణాల వల్ల 107 మంది విద్యార్థులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ చావులకు కారణాలను తెలుసుకునే కనీస పట్టింపుగాని, సోయి గాని విద్యాశాఖను చూస్తున్న ముఖ్యమంత్రికి లేదా సంబంధిత మంత్రులకు లేదని తీవ్రంగా విమర్శించారు.

తెలంగాణలో కేసీఆర్ (కెసిఆర్ ) గారి నాయకత్వంలో నడుస్తున్న గురుకుల పాఠశాలలు అత్యంత ప్రతిష్టాత్మకంగా పనిచేశాయని, దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఇవి ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు.

కేసీఆర్ కి మంచి పేరు వస్తుందనే ఉద్దేశంతో ప్రస్తుత ముఖ్యమంత్రి మరియు సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ గురుకుల వ్యవస్థను దెబ్బతీయడానికి/చిన్నాభిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

గురుకుల పాఠశాలల్లో సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల పిల్లలను చేర్పించడానికి తల్లిదండ్రులు భయపడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ విధానం' తీసుకురావడ వెనుక ఉద్దేశం గురుకులాల నునిర్వీర్యంచేయడమే అనివిమర్శించారు.

ఒక్కో నియోజకవర్గానికి దాదాపు ₹5600 కోట్ల అంచనా లేదా భవన నిర్మాణాల పేరుతో నిధులు కేటాయించడం నాయకులకు, కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూర్చే ఒక రకమైన "స్కామ్" అని ఆరోపించారు.

ఉన్న గురుకుల వ్యవస్థను బాగుచేసి అభివృద్ధి చేయకుండా, కొత్త విధానాల పేరుతో ఉన్న విద్యార్థులను, వ్యవస్థను డిస్టర్బ్ చేయడం సరైనది కాదని అభిప్రాయపడ్డారు.

ఎస్సీ, ఎస్టీ వర్గాల పేద విద్యార్థుల కోసం తీసుకొచ్చిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీమ్ ద్వారా వేలాది మందికి మేలు జరిగిందని తెలిపారు. 2014 నాటికి 9,000 మందికి ఉన్న అవకాశాన్ని తమ హయాంలో 26,000 మందికి విస్తరించినట్లు పేర్కొన్నారు.

ఈ పథకానికి సంబంధించి రాష్ట్రంలో 236 పాఠశాలకు ప్రభుత్వం 250 కోట్లు బకాయిలు ఉంటే, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ బకాయిలను విడుదల చేయడం లేదని విమర్శించారు.

ఫీజులు చెల్లించకపోవడం వల్ల విద్యార్థులను గేట్ల ముందు నిలబెడుతున్నారని, సర్టిఫికెట్లు ఇవ్వకుండా వెళ్లగొడుతున్నారని మరియు పుస్తకాలు, దుస్తులు, షూలు తమనే కొనుక్కోవాలని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో మొత్తం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ₹11,300 కోట్లకు చేరుకున్నాయని, దానివల్ల విద్యార్థులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు మరియు రాస్తారోకోలు చేస్తున్నారని తెలిపారు.

ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 97 (G.O. 97) వల్ల పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. 59 ప్రభుత్వ, 97 ప్రైవేట్ కళాశాలల ద్వారా గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ పేద విద్యార్థులకు లభించే అవకాశాలను దెబ్బతీస్తున్నారని పేర్కొన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థులు సెకండ్ ఇయర్ పూర్తి చేసిన తర్వాత నేరుగా బి .టెక్ లో చేరే అవకాశాన్ని కోల్పోయే పరిస్థితి వచ్చింది.

పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను లేబర్ డిపార్ట్‌మెంట్ లోని ఐటిఐ తో, స్కిల్ యూనివర్సిటీతో కల్పడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు.

ఈ నిర్ణయం వల్ల విద్యార్థులతో పాటు, అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్ల భవిష్యత్తు కూడా అంధకారంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

GO 97 ను వెంటనే రద్దు చేయాలని, పాలిటెక్నిక్ వ్యవస్థను యథాతథంగా కొనసాగించాలని బి ఆర్ ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

కెసిఆర్ గారి హయాంలో 400 మందికి పైగా కాంట్రాక్ట్ లెక్చరర్లను పర్మినెంట్ చేసి, ప్రమోషన్లు కల్పిస్తూ పాలిటెక్నిక్ వ్యవస్థను బలోపేతం చేశారని పేర్కొన్నారు.

ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేసేలా ప్రవర్తిస్తోందని, సమస్యను పరిష్కరించకుండా బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని విమర్శించారు.

ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవస్థలు బలహీనపడటం వల్ల నిరుపేదలు, కూలీలు మరియు డబ్బు లేని సామాన్య వర్గాలు తీవ్రంగా నష్టపోతున్నారు.

ప్రభుత్వ తీరు వల్ల సామాన్యుల పిల్లల చదువు, వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితిపై ప్రజలు, మేధావులు మరియు విద్యావంతులు తీవ్రంగా ఆలోచించాల్సిన అవసరం ఉందని కోరారు

ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ ఛైర్మన్ ఛైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మార్క్ ఫెడ్ లోక బాపు రెడ్డి, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## శ్రావణ సోమవారం పర్వదినాన శివాలయాల్లో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రత్యేక పూజలు

ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026



పవిత్ర శ్రావణ మాసం చివరి సోమవారం సందర్భంగా ముధోల్ నియోజకవర్గ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ నియోజకవర్గంలోని పలు ప్రసిద్ధ శివాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉదయం బైంసా మండలంలోని సుంక్లి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే, అక్కడి పురాతన నాగదేవత ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, నియోజకవర్గ ప్రజలందరూసుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ పరమశివుడిని కోరుకున్నారు.

అనంతరం సూర్యాపూర్ గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే , గ్రామస్తుల చిరకాల కోరిక అయిన నూతన స్వాగత తోరణాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం సూర్యాపూర్ గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆ తరువాత ఓలా గ్రామంలో పర్యటించి, అక్కడి శివాలయంలో భక్తి శ్రద్ధలతో రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ శ్రావణ మాసం శివునికి అత్యంత ప్రీతికరమైన మాసం. ఈ పవిత్ర మాసంలో ఆ పరమేశ్వరుడిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. నా నియోజకవర్గ ప్రజలందరూ ఎలాంటి ఆపదలు లేకుండా సుభిక్షంగా ఉండాలని, రైతులు పాడి పంటలతో వర్ధిల్లాలని ఆ భోలా శంకరుడిని కోరుకున్నాను"బి అని తెలిపారు.


ఎమ్మెల్యే వెంట వచ్చిన ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, బైంసా మండల బీజేపీ అధ్యక్షులు, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పర్యటనలో భాగంగా ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యేకు శాలువాతో ఘనంగా సన్మానించి, ఆలయ తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఫోటో క్యాప్షన్ బిశ్రావణ సోమవారం సందర్భంగా సుంక్లి, సూర్యాపూర్, ఓలా గ్రామాల శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తున్న ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తెలిపారు

## కొండా సురేఖ సమాధానం చెప్పాలి ఖర్గే

**కుమార్తె వ్యాఖ్యల వివాదంపై అధిష్ఠానానికి వివరణ -- పార్టీ క్రమశిక్షణపై ఖర్గే కీలక సూచనలు**



ట్రై నెట్ న్యూస్ । 24 ఆగస్టు 2026

తెలంగాణ కాంగ్రెస్‌లో కొండా కుటుంబానికి సంబంధించిన రాజకీయ వివాదం రోజురోజుకూ మరింత ఉత్కంఠను రేపుతోంది. మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలతో ప్రారంభమైన వివాదం ఇప్పుడు కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టికి చేరింది. ఈ నేపథ్యంలో మంత్రి కొండా సురేఖ ఆదివారం బెంగళూరులో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

తన కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయడం సరికాదని, ఆ వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగత అభిప్రాయాలని సురేఖ ఇప్పటికే టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి ఇచ్చిన సమాధానంలో పేర్కొన్నారు. కుటుంబ బంధం కారణంగా ఒకరి రాజకీయ అభిప్రాయాలకు మరొకరు బాధ్యత వహించాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై, పార్టీ క్రమశిక్షణపై తనకు సంపూర్ణ గౌరవం ఉందని కూడా ఆమె పేర్కొన్నారు.

**ఖర్గేతో ప్రత్యేక భేటీ**

తనపై పార్టీ నుంచి షోకాజ్ నోటీసు రావడం, కొందరు కాంగ్రెస్ నేతలు తనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం వంటి పరిణామాల మధ్య కొండా సురేఖ ఖర్గేను కలిశారు. తనపై, తన కుటుంబంపై రాజకీయంగా కుట్ర జరుగుతోందని ఆమె ఖర్గే దృష్టికి తీసుకెళ్లినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి. అలాగే కాంగ్రెస్ పార్టీని కానీ, గాంధీ కుటుంబాన్ని కానీ తాను విమర్శించలేదని ఆమె వివరించినట్లు సమాచారం.

ఈ సమావేశం సుమారు గంటకు పైగా కొనసాగినట్లు నివేదికలు వెల్లడించాయి. ప్రస్తుత రాజకీయ పరిణామాలు, కుమార్తె వ్యాఖ్యలు, పార్టీ నుంచి వచ్చిన నోటీసు, తనపై వస్తున్న విమర్శలు తదితర అంశాలను సురేఖ ఖర్గేతో చర్చించినట్లు సమాచారం.

**పార్టీ క్రమశిక్షణ ముఖ్యమన్న ఖర్గే**

కొండా సురేఖ వివరణ విన్న అనంతరం ఖర్గే కీలక సూచనలు చేసినట్లు సమాచారం. పార్టీ అంతర్గత విషయాలను బహిరంగంగా విమర్శించడం సరికాదని, కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణను ప్రతి నాయకుడు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించినట్లు వార్తా కథనాలు పేర్కొంటున్నాయి. ఈ అంశంపై రాష్ట్ర కాంగ్రెస్ కమిటీకి పూర్తిస్థాయిలో వివరణ ఇవ్వాలని కూడా ఖర్గే స్పష్టం చేసినట్లు సమాచారం.

దీంతో ఈ వ్యవహారం ఇక రాష్ట్రస్థాయి వివాదంగా మాత్రమే కాకుండా కాంగ్రెస్ అధిష్ఠానం పరిశీలనలో ఉన్న అంశంగా మారింది. కొండా సురేఖ ఇచ్చిన వివరణపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ మరోసారి చర్చించాల్సి ఉంది.

**సుస్మిత వ్యాఖ్యలతో మొదలైన వివాదం**

ఆగస్టు 19న కొండా సురేఖ జన్మదిన వేడుకల సందర్భంగా గీసుకొండలో జరిగిన కార్యక్రమంలో ఆమె కుమార్తె సుస్మిత పాల్గొన్నారు. ఆ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై, కాంగ్రెస్ పార్టీలోని పరిణామాలపై ఆమె చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారం రేపాయి. ఈ వ్యాఖ్యలను పార్టీ నాయకత్వం తీవ్రంగా పరిగణించింది. సుస్మితకు కాంగ్రెస్ సభ్యత్వం లేకపోవడంతో ఆమెపై నేరుగా పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం లేకపోవడంతో, ఆమె తల్లి కొండా సురేఖకు షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు వార్తలు వెలువడ్డాయి.

దీనిపై స్పందించిన సురేఖ, తన కుమార్తె వ్యాఖ్యలకు తనకు సంబంధం లేదని స్పష్టం చేశారు. ఒక కుటుంబంలో సభ్యులుగా ఉన్నంత మాత్రాన రాజకీయ అభిప్రాయాలు ఒకేలా ఉండాల్సిన అవసరం లేదని ఆమె వాదించారు. తనపై నోటీసు జారీ చేయడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని పేర్కొంటూ నోటీసును ఉపసంహరించుకోవాలని కోరారు.

**ఎమ్మెల్యేల విమర్శలు**

ఇదిలా ఉండగా కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కొండా సురేఖ వ్యవహారంపై తీవ్రంగా స్పందించారు. పార్టీ క్రమశిక్షణకు భంగం కలిగించే వ్యాఖ్యలు, పరిణామాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేసినట్లు జాతీయ మీడియా నివేదికలు పేర్కొన్నాయి. కొందరు ఆమెను మంత్రివర్గం నుంచి తొలగించాలని కూడా కోరినట్లు సమాచారం.

అయితే ఈ వివాదం కేవలం ఒక కుటుంబానికి సంబంధించిన అంశం కాదని, అధికార కాంగ్రెస్‌లో నాయకత్వం, పార్టీ క్రమశిక్షణ, వ్యక్తిగత రాజకీయ భేదాల మధ్య ఏర్పడిన అంతర్గత సమస్యగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**సురేఖ మరోసారి ఘాటు స్పందన**

తనపై విమర్శలు చేస్తున్న కొందరు ఎమ్మెల్యేల వెనుక ఎవరో ఉన్నారని కొండా సురేఖ ఆరోపించినట్లు కూడా వార్తలు వచ్చాయి. తన వివరణ ఇచ్చినప్పటికీ తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసినట్లు నివేదికలు పేర్కొన్నాయి. ఈ పరిణామాలు కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలను మరింత బహిర్గతం చేశాయి.

మరోవైపు ఈ వివాదం నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. కొండా సురేఖపై తుది నిర్ణయం తీసుకునే ముందు ఆమె వివరణ, క్రమశిక్షణ కమిటీ అభిప్రాయం, రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వం నుంచి వచ్చే నివేదికలను పరిశీలించే అవకాశం ఉంది.

**తుది నిర్ణయం ఎటువైపు?**


ప్రస్తుతం అందరి దృష్టి టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ తదుపరి సమావేశంపైనే ఉంది. సురేఖ ఇచ్చిన సమాధానాన్ని కమిటీ ఇప్పటికే పరిశీలించినప్పటికీ, తుది నిర్ణయాన్ని వాయిదా వేసి మరోసారి సమావేశం కావాలని నిర్ణయించినట్లు సమాచారం.

ఖర్గేతో భేటీ అనంతరం కొండా సురేఖకు పార్టీ అధిష్ఠానం నుంచి వచ్చిన సూచనలు ఈ వివాదానికి కీలక మలుపుగా మారే అవకాశం ఉంది. ఒకవైపు తనపై వచ్చిన ఆరోపణలకు సురేఖ వివరణ ఇస్తుండగా, మరోవైపు పార్టీ క్రమశిక్షణ విషయంలో అధిష్ఠానం స్పష్టమైన సందేశం ఇచ్చినట్లు తెలుస్తోంది.

కాంగ్రెస్‌లో వ్యక్తిగత నాయకత్వం కంటే పార్టీ క్రమశిక్షణకు ప్రాధాన్యత ఉంటుందని ఖర్గే చేసిన సూచనలు ఈ వ్యవహారంలో కీలకంగా మారాయి. ఇక సురేఖ విషయంలో పార్టీ రాష్ట్ర నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? క్రమశిక్షణ కమిటీ నోటీసు ఉపసంహరిస్తుందా? లేక మరింత చర్యకు సిఫారసు చేస్తుందా? అన్నది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ప్రధాన చర్చగా మారింది.

## మాజీ మంత్రి జోగి రమేష్ కుటుంబంపై కోడలు మేఘన ఫిర్యాదు

## వరకట్న వేధింపులు, గృహహింస, హత్యాయత్నం ఆరోపణలు -- 11 మందిపై కేసు



ట్రై నెట్ న్యూస్ । 24 ఆగస్టు 2026

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు జోగి రమేష్ కుటుంబానికి సంబంధించిన వివాదం మరోసారి చర్చనీయాంశంగా మారింది. జోగి రమేష్ కుమారుడు రాజీవ్ భార్య మేఘన తన అత్తింటి కుటుంబ సభ్యులపై పోలీసులకు చేసిన ఫిర్యాదు ఆధారంగా ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. జోగి రమేష్‌తో పాటు కుటుంబానికి చెందిన మొత్తం 11 మందిపై వరకట్న వేధింపులు, గృహహింస, మోసం, హత్యాయత్నం తదితర ఆరోపణలపై కేసు నమోదైనట్లు వార్తా నివేదికలు వెల్లడించాయి.

మేఘన ఫిర్యాదులో తన భర్త రాజీవ్‌తో వివాహం జరిగిన తరువాత నుంచే మానసికంగా, శారీరకంగా వేధింపులుఎదుర్కొన్నానని ఆరోపించినట్లు సమాచారం. అదనపు కట్నం కోసం ఒత్తిడి చేశారని, వివిధ సందర్భాల్లో తనను ఇబ్బందులకు గురిచేశారని ఆమె పోలీసులకు వివరించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే వివాహ సమయంలో తమ కుటుంబం భారీగా ఖర్చు చేసిందని, బంగారం, వెండి తదితర విలువైన వస్తువులు ఇచ్చినప్పటికీ అదనపు డిమాండ్లు కొనసాగాయని ఆమె ఆరోపించినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి.

మేఘన ఆరోపణల ప్రకారం అదనంగా రూ.5 కోట్లు, ఖరీదైన కారు, వజ్రాభరణాలు వంటి వాటి కోసం ఒత్తిడి చేసినట్లు పేర్కొన్నారు. అయితే ఇవన్నీ ప్రస్తుతం ఫిర్యాదులో చేసిన ఆరోపణలు మాత్రమేనని, వాటి నిజానిజాలను పోలీసులు దర్యాప్తు ద్వారా నిర్ధారించాల్సి ఉంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న కుటుంబ సభ్యులకు కూడా తమ వాదనను వెల్లడించే పూర్తి అవకాశం చట్టపరంగా ఉంటుంది.

**పెళ్లి అనంతరం వేధింపుల ఆరోపణలు**

జోగి రమేష్ కుమారుడు రాజీవ్, మేఘనలకు 2025 మే 28న సూర్యాపేటలో వివాహం జరిగినట్లు వార్తా నివేదికలు తెలిపాయి. వివాహం అనంతరం కొంతకాలానికే తనపై వేధింపులు ప్రారంభమయ్యాయని మేఘన ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. పెద్దల సమక్షంలో కుటుంబ వివాదాన్ని పరిష్కరించేందుకు పలుమార్లు ప్రయత్నాలు జరిగినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని ఆమె ఆరోపించినట్లు తెలుస్తోంది.

తనను శారీరకంగా, మానసికంగా ఇబ్బందులకు గురిచేశారని, ఇంట్లో తనకు స్వేచ్ఛ లేకుండా చేశారని కూడా మేఘన ఆరోపించినట్లు కొన్ని నివేదికలు పేర్కొన్నాయి. కుటుంబ సభ్యుల మధ్య ఏర్పడిన ఈ వివాదం చివరకు పోలీస్ స్టేషన్ వరకు వెళ్లడం రాజకీయ వర్గాల్లోనూ చర్చకు దారితీసింది.

**హత్యాయత్నాల ఆరోపణలు**

మేఘన తన ఫిర్యాదులో తనపై పలుమార్లు హత్యాయత్నం జరిగినట్లు కూడా ఆరోపించినట్లు వార్తా కథనాలు వెల్లడించాయి. గోవా పర్యటన సమయంలో ఒక ఘటన, ఘట్‌కేసర్‌లోని ఫామ్‌హౌస్‌లో మరో ఘటన, 2026 ఏప్రిల్ 13న మరో ఘటన జరిగినట్లు ఆమె పేర్కొన్నట్లు సమాచారం. కొన్ని సందర్భాల్లో తనను కిందకు తోసేందుకు ప్రయత్నించారని, మరికొన్ని సందర్భాల్లో ఊపిరాడకుండా చేసేందుకు ప్రయత్నించారని ఆమె ఆరోపించినట్లు నివేదికలు పేర్కొన్నాయి.

ఈ ఆరోపణలు అత్యంత తీవ్రమైనవిగా భావిస్తున్న పోలీసులు ఫిర్యాదులో పేర్కొన్న అంశాలు, అందుబాటులో ఉన్న ఆధారాలు, సంబంధిత వ్యక్తుల వాంగ్మూలాలను పరిశీలించే ప్రక్రియలో ఉన్నట్లు వార్తా కథనాలు తెలిపాయి. ఆరోపణలు రుజువయ్యే వరకు ఎవరినీ దోషులుగా పరిగణించరాదన్నది న్యాయవ్యవస్థలోని ప్రాథమిక సూత్రం.

**11 మందిపై కేసు నమోదు**

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో జోగి రమేష్, ఆయన భార్య శకుంతల, కుమారుడు రాజీవ్, కుటుంబానికి చెందిన ఇతర సభ్యుల పేర్లు ఉన్నట్లు సమాచారం. మొత్తం 11 మందిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి. భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్లతో పాటు వరకట్న నిషేధ చట్టంలోని సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సమాచారం.

కేసు నమోదు అనంతరం పోలీసులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు. మేఘన చేసిన ఆరోపణలు, ఆమె సమర్పించిన ఆధారాలు, వైద్యపరమైన వివరాలు, కుటుంబ సభ్యుల వాంగ్మూలాలు, ఇతర సంబంధిత అంశాలను పరిశీలించడం ద్వారా వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సి ఉంటుంది.

**ముందస్తు బెయిల్‌కు కుటుంబ సభ్యుల ప్రయత్నం**

కేసు నమోదైన తరువాత జోగి రమేష్ కుటుంబ సభ్యులు విజయవాడ మహిళా కోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసినట్లు డెక్కన్ క్రానికల్ నివేదించింది. కోర్టు పిటిషన్‌ను విచారణకు స్వీకరించి, ఇబ్రహీంపట్నం పోలీసులను కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించినట్లు సమాచారం. దీంతో ఈ కుటుంబ వివాదం ఇప్పుడు న్యాయపరమైన దశకు చేరింది. ఒకవైపు మేఘన తనపై తీవ్రమైన వేధింపులు, హత్యాయత్నాలు జరిగాయని ఆరోపిస్తుండగా, మరోవైపు కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కుటుంబ సభ్యులు న్యాయపరమైన మార్గాలను ఆశ్రయిస్తున్నారు.

రాజకీయ వర్గాల్లో చర్చ

జోగి రమేష్ గతంలో ఆంధ్రప్రదేశ్ మంత్రిగా పనిచేయడంతో పాటు వైఎస్సార్‌సీపీ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించిన నాయకుడిగా గుర్తింపు పొందారు. అలాంటి రాజకీయ నాయకుడి కుటుంబంలో చోటుచేసుకున్న ఈ వివాదం సహజంగానే రాజకీయ వర్గాల్లోనూ చర్చకు కారణమైంది. సామాజిక మాధ్యమాల్లో ఈ వ్యవహారంపై వివిధ రకాల వ్యాఖ్యలు, వీడియోలు, చర్చలు కొనసాగుతున్నట్లు తాజా నివేదికలు సూచిస్తున్నాయి.

అయితే కుటుంబ వివాదాన్ని రాజకీయ కోణంలో మాత్రమే చూడకుండా, ఫిర్యాదులోని ఆరోపణలపై నిష్పక్షపాత దర్యాప్తు జరగడం అత్యంత అవసరం. నిజంగా వేధింపులు జరిగి ఉంటే బాధితురాలికి న్యాయం జరగాలి. అదే సమయంలో నిర్దోషులైన కుటుంబ సభ్యులపై తప్పుడు ఆరోపణలు ఉంటే వారికి కూడా చట్టపరమైన రక్షణ లభించాలి.

మహిళలపై గృహహింస, వరకట్న వేధింపులు సమాజానికి తీవ్రమైన సమస్యలు. కుటుంబంలో సమస్యలు ఏర్పడినప్పుడు వాటిని దాచిపెట్టడం కంటే చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవడం మంచిది. ప్రస్తుతం జోగి రమేష్ కుటుంబానికి సంబంధించిన ఈ కేసులో పోలీసుల దర్యాప్తు, కోర్టు విచారణ ద్వారా వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది. అప్పటి వరకు ఫిర్యాదులోని ఆరోపణలను ఆరోపణలుగానే పరిగణిస్తూ, చట్టపరమైన ప్రక్రియను గౌరవించడం అవసరం


## “హంసధ్వని” సంగీత పరిశోధనా అంశాల శిక్షణా శిబిరం ఆగస్టు 29 నాడు.

ట్రై నెట్ న్యూస్ । 24 ఆగస్టు 2026

సుప్రసిద్ధ సాంస్కృతిక సంస్థ నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో“హంసధ్వని” సంగీత పరిశోధన అంశాల రూపకల్పన లో శిక్షణా శిబిరం ఈనెల 29వ తేదీనాడు నిర్వహింపబడుతుందని సమితి అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, సమన్వయకర్తలు నిష్టల సుధామాల, డాక్టర్ ఇందిరా హేమలు తెలియజేసారు.

ఈ కార్యక్రమానికి చెందిన పోస్టర్ ను సోమవారం నాడు సమితి కార్యాలయంలో ప్రముఖ సంగీత విద్వాంసురాలు,హైదరాబాద్‌కేంద్రీయవిశ్వవిద్యాలయం సంగీత విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.పావని

దుడ్డు, సమితి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.ఈ శిబిరంలో సంగీత పరిశోధనా రంగంలో కొత్తగా అడుగుపెట్టిన విద్యార్థులు, అధ్యాపకులు, మరియు ఆసక్తిగల పరిశోధకులకు విశ్లేషణాత్మక ఆలోచన, సరైన



**సోమవారం నాడు నవ్య నాటక సమితి “హంసధ్వని” శిక్షణా శిబిరం పోస్టర్ ను ఆవిష్కరించిన డా. దుడ్డు పావని, వేమరాజు విజయ కుమార్, నిష్ఠల సుధామాల తదితరులు.**

శోధనా అంశాల ఎంపిక, పరిశోధనా విధానాలు, మరియు సమాచార సేకరణ విధానాలు వంటి అంశాలపై ప్రాముఖ్యతనిచ్చి వివరంగా అవగాహన కల్పించబడుతుందని నిష్ఠల సుధామాల తెలిపారు. ఈ వర్క్‌షాప్‌ను డా. పావని దుడ్డు గారు ఇంటరాక్టివ్ సెషన్‌గా నిర్వహిస్తారు. ఈ సెషన్‌లో పాల్గొనేవారు పరిశోధనా విషయ అభివృద్ధి ప్రక్రియను సవివరంగా అర్థం చేసుకోవడమే కాకుండా, ఆలోచనలు, సూత్రీకరణ, పరిశోధనా ప్రశ్నలు, లక్ష్యాలు, మరియు సాహితీ సమీక్షపై అవగాహన పొందడం, మరియు పరిశోధనా విషయం తుది రూపుదిద్దుకునే విధానాలను నేర్చుకోవచ్చు. శాస్త్రీయ పరిశోధనలో ప్రామాణికత, ప్రాముఖ్యత, మరియు వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడానికి ఇది మంచి అవకాశం.

ఈ ఇంటరాక్టివ్ వర్క్‌షాప్ పరిశోధనా విషయాలను అభివృద్ధి చేయడానికి అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు రూపొందించబడిందని విజయ కుమార్ వివరించారు.వేమరాజు రమాదేవి, శృతి వారణాసి, యశస్విని పొన్నలు పాల్గొన్నారు.

## కాటికి కాళ్ళు చాపిన ముసలోడికి రేపటి తరవు చిగురాకులపై ఈర్ష్య!

యుద్ధం పేరు చెప్పి చిన్నారుల పాఠశాలపై బాంబుల వర్షం కురిపించాడు!పిల్లల సమాధుల పై నుంచి తన దేశాన్నినిర్మిస్తాడా? !దేశాల్ని చిదిమేసి పెత్తనమేమి చేస్తాడు?!విశ్వ శాం తిని కోరాల్సిన పెద్దరికం...వినాశనాన్ని కోరుతుందేమిటిరక్తాక్షరాలతో చరిత్రను రాస్తున్నవిధ్వంస యుద్ధం నేర్పుతున్న పాఠాలేమిటి?!మన కాలపు ఈ దుఃఖాన్నిఏమని నిర్వచిద్దాం?!ఏదో ఒక మూసలో పోసేసి ప్రశాంతంగా ఉందామా..!ఈ నరమేధం కొనసాగాల్సిందేనా?!యుద్ధానికి నిరసన గా శాంతి జెండా ఎగరేద్దాము రండి..స్వేచ్ఛా పావురాలనుపంపుదాం రండి!!

**----తంగెళ్లపల్లి కనకా చారిహైదరాబాద్**

**బోల్డు భావోద్వేగాలతోనిలువెత్తు మనిషి ఎదురైతిట్లో శుభాలో అక్షింతలువేస్తుంటే..విస్మయం గా చూస్తా..!**
**దైవమే నడిచి వచ్చి స్పందిస్తుందని చేతులెత్తి మొక్కుతా!కీర్తి కిరీటాలు..గాధల్ని కుప్పపోసి**
**దైవాన్ని ఆవాహనం చేయడంవెర్రేకదా!క్షల్లోలం ముగిసాక మనసులో**
**శాంతి ఊట చేరుతుంది!!రామాయణ కాలం నుండిలోకం దేహాన్ని చూసే రాళ్ళేస్తోంది ..మనసు చూసికాదు!!**
**కొన్ని దుఃఖాల్ని కొన్ని నవ్వుల్ని భుజాన వేసుకునిమైలు రాళ్లు దాటుతూ సాగిపోతాను!!**
**తంగెళ్లపల్లి కనకా చారిహైదరాబాద్8790874028**

## మల్లెల పరిమళం



**( కవిత)- రచన తంగెళ్లపల్లి కనకాచారి ం**

8790874028 హైదరాబాద్

వీధి అంతా మల్లెల పరిమళమే.. అవును మల్లెలమ్ముతూ పూల వాడు అటు వెళ్ళాడు! నిజం మంచి మనసు ముందు మన బతుకు పరిమళమే!
తేటతెల్లమైన మన అస్తిత్వాలు నిసిగ్గుగా అహంతో రంకెలు వేస్తాయి వేల నాటకాలలో తమని తాము దాచుకుంటాయి
కొండల్లో నుండి పారుతూ స్వచ్ఛమైన జలంలా ఓ నవ్వు మనల్ని తాకినప్పుడు
మన వేషాలు నగ్నత బట్టబయలౌతుంది ఎవ్వరూ మొరపెట్టుకోకండి .. మనుషులు మారుతారని భ్రమించకండి...
మీ తోవన పోతూ అందరికీ అభివాదం చేస్తూ నమస్కరిస్తూ పొండి!
నిజం చెప్తున్నాను ఘర్షణలు కేవలం అపోహలే! ఎవరికి మీ నిజాయితీని స్నేహాన్ని వివరించకండి!
మల్లెల పరిమళమై సాగిపోండి!!

## పాతబస్తీ నుంచి విమానాశ్రయానికి మెట్రో రైలు



ట్రై నెట్ న్యూస్ -- 24 ఆగస్టు 2026

ప్రత్యేక కథనం

హైదరాబాద్ నగర ప్రజల చిరకాల స్వప్నంగా ఉన్న పాతబస్తీ మెట్రో రైలు పనులకు వేగం పెరుగుతోంది. పాతబస్తీ ప్రాంతాన్ని నగరంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానించడంతో పాటు భవిష్యత్తులో విమానాశ్రయానికి మెట్రో మార్గం ద్వారా చేరుకునే అవకాశాలు హైదరాబాద్ రవాణా వ్యవస్థలో కీలకమైన మార్పులకు దారితీయనున్నాయి.

హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశలో పాతబస్తీ మార్గానికి ప్రత్యేక ప్రాధాన్యం లభించింది. మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు సుమారు 7.5 కిలోమీటర్ల మార్గాన్ని పాతబస్తీ మెట్రో మార్గంగా ప్రతిపాదించారు. ఈ మార్గం దారుల్‌షిఫా, శాలిబండ, ఫలక్‌నుమా మీదుగా చాంద్రాయణగుట్ట వైపు సాగుతుంది.

పాతబస్తీ మెట్రో మార్గం పూర్తయితే నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాలకు వేగవంతమైన ప్రజా రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం పాతబస్తీలో రహదారులపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మెట్రో అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా రహదారులపై వాహనాల ఒత్తిడి కూడా తగ్గే అవకాశం ఉంది.

మరోవైపు విమానాశ్రయ మెట్రో అనుసంధానానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. ప్రస్తుత ప్రతిపాదనల్లో నాగోలు నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం వరకు సుమారు 36.8 కిలోమీటర్ల మార్గాన్ని ప్రతిపాదించారు. ఈ మార్గం ఎల్‌బీనగర్, కర్మన్‌ఘాట్, ఉస్మానియా ఆసుపత్రి ప్రాంతం, చాంద్రాయణగుట్ట, మైలార్‌దేవ్‌పల్లి, ఆరాంఘర్ మీదుగా విమానాశ్రయానికి చేరుకునే విధంగా రూపొందించబడింది.

అంటే పాతబస్తీ మెట్రో, విమానాశ్రయ మెట్రో మార్గాలు పరస్పరం అనుసంధానమయ్యే విధంగా హైదరాబాద్ నగరానికి విస్తృతమైన రవాణా వలయం ఏర్పడే అవకాశం ఉంది. దీనివల్ల పాతబస్తీ నుంచి విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులకు భవిష్యత్తులో మెట్రో ఆధారిత సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది.

ఇటీవల ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి పాతబస్తీ మెట్రో పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎంజీబీఎస్--చాంద్రాయణగుట్ట 7.5 కిలోమీటర్ల మార్గంలో రహదారి విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలని, మెట్రో పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియను ప్రారంభించాలని సూచించారు. అవసరమైన సాంకేతిక అంశాలపై ఢిల్లీ మెట్రో అధికారుల సహకారం తీసుకోవాలని కూడా ఆదేశించారు.భూసేకరణకు సంబంధించిన సమస్యలపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. తెలంగాణ హైకోర్టు ఇటీవల రెండో దశ మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను కొనసాగించేందుకు అనుమతించింది. దీంతో పాతబస్తీ మార్గంలో మౌలిక పనులను ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులకు అవకాశం ఏర్పడింది.

పాతబస్తీ మెట్రో నిర్మాణంలో చారిత్రక కట్టడాలు, మతపరమైన నిర్మాణాలు, స్థానిక ప్రజల ప్రయోజనాలను కాపాడుతూ పనులు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే ఈ అంశంపై పలు అభ్యంతరాలు, న్యాయపరమైన అంశాలు తెరపైకి వచ్చాయి. అందువల్ల అభివృద్ధితో పాటు వారసత్వ సంపద పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది.విమానాశ్రయానికి మెట్రో అనుసంధానం పూర్తయితే హైదరాబాద్‌కు వచ్చే దేశీయ, అంతర్జాతీయ ప్రయాణికులకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. విమానాశ్రయం నుంచి నగరంలోని ప్రధాన ప్రాంతాలకు రోడ్డు మార్గంపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది. పాతబస్తీ ప్రాంతంలో నివసించే ప్రజలకు కూడా నగరంలోని ఇతర ప్రాంతాలకు, భవిష్యత్తులో విమానాశ్రయానికి సులభంగా చేరుకునే అవకాశం ఏర్పడుతుంది.

హైదరాబాద్ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో మెట్రో రైలు విస్తరణ నగర భవిష్యత్తుకు అత్యవసరంగా మారింది. రహదారి రవాణాపై పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించడం, కాలుష్యాన్ని నియంత్రించడం, ప్రయాణ సమయాన్ని తగ్గించడం, ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా అందించడం వంటి అనేక ప్రయోజనాలు మెట్రో విస్తరణతో సాధ్యమవుతాయి.పాతబస్తీ నుంచి విమానాశ్రయం వరకు మెట్రో అనుసంధానం పూర్తిస్థాయిలో అమలైతే హైదరాబాద్ నగర రవాణా చరిత్రలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచే అవకాశం ఉంది. పాతబస్తీ అభివృద్ధికి కొత్త ఊపునివ్వడంతో పాటు హైదరాబాద్‌ను మరింత ఆధునిక, సౌకర్యవంతమైన మహానగరంగా తీర్చిదిద్దడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషించనుంది.

## అంగన్వాడీ కార్యకర్తలు సేవా భావంతో పనిచేయాలి : ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు

ట్రై నెట్ న్యూస్ । 24 ఆగస్టు 2026



ఇటీవల జరిగిన అంగన్వాడీ నియామకాలలో ఆయా పోస్టులకు ఎంపిక అయిన అభ్యర్థులు సోమవారం మురమళ్ళ శాసనసభ్యుల వారి కార్యాలయంలో ప్రభుత్వం విప్,ముమ్మిడివరం శాసనసభ్యులుదాట్లసుబ్బరాజుని మర్యాద పూర్వకంగా కలిశారు

.ఈ సందర్భంగా ఎంపికైన అభ్యర్థులు శాసనసభ్యుల వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు మాట్లాడుతూ ఎంపికైన అభ్యర్థులు సేవాభావంతో ఈ వృత్తిని నిర్వహించాలని ఆకాంక్షించారు.

# సంపాదకీయం

## కృతజ్ఞత -- మనిషిని ఉన్నతుడిగా నిలబెట్టే మహోన్నత గుణం

మనిషి జీవితంలో ఎన్నో గొప్ప గుణాలు ఉన్నాయి. ప్రేమ, దయ, కరుణ, నిజాయితీ, సేవాభావం, సహనం వంటి గుణాలు మనిషి వ్యక్తిత్వాన్ని గొప్పగా నిలబెడతాయి. అయితే వీటన్నింటిలో కృతజ్ఞతాభావం ఒక ప్రత్యేకమైన, మహోన్నతమైన గుణం. మనకు మంచి చేసిన వారిని గుర్తుంచుకోవడం, వారి సహాయాన్ని మరువకుండా గౌరవించడం, మన హృదయపూర్వకంగా వారికి ధన్యవాదాలు చెప్పడం కృతజ్ఞతకు అసలైన అర్థం.మనిషి ఈ ప్రపంచంలో జన్మించడం మొదలుకొని తన జీవితాంతం ఎన్నో వ్యక్తుల సహాయం, ప్రేమ, మార్గదర్శకత్వం పొందుతూనే ఉంటాడు. అందువల్ల ప్రతి మనిషి తన జీవితంలో తనకు మేలు చేసిన వారిపట్ల కృతజ్ఞత కలిగి ఉండాలి. కృతజ్ఞత లేని జీవితం ఎంత సంపద ఉన్నా అసంపూర్ణమే. ఎదుటివారి సహాయాన్ని స్వీకరించి, తర్వాత దానిని మరచిపోవడం మానవత్వానికి తగిన లక్షణం కాదు.

మొదటగా మన జన్మకు కారణమైన తల్లిదండ్రుల పట్ల మనం జీవితాంతం కృతజ్ఞులుగా ఉండాలి. తల్లి తన గర్భంలో తొమ్మిది నెలలు మోసి, ఎన్నో బాధలను భరించి మనకు జన్మనిస్తుంది. చిన్నప్పటి నుంచి మన ఆకలి తీర్చడం, ఆరోగ్యం కాపాడడం, మనకు మంచి అలవాట్లు నేర్పడం, మన భవిష్యత్తు కోసం ఎన్నో త్యాగాలు చేయడం తల్లిదండ్రుల గొప్పతనం. తండ్రి తన కుటుంబం కోసం కష్టపడి, తన సంతోషాలను పక్కన పెట్టి పిల్లల ఉన్నతికి పాటుపడతాడు. మనం ఎంత పెద్ద స్థాయికి ఎదిగినా, ఎంత ధనం సంపాదించినా, మన తల్లిదండ్రుల ఋణాన్ని పూర్తిగా తీర్చలేము. వారిని గౌరవించడం, ప్రేమించడం, వారి వృద్ధాప్యంలో ఆదుకోవడం ద్వారా మన కృతజ్ఞతను తెలియజేయాలి.

అలాగే ప్రకృతిపట్ల, దేవుడిపట్ల కూడా మనం కృతజ్ఞతాభావంతో ఉండాలి. మనకు స్వచ్ఛమైన గాలిని అందించే ప్రకృతి, దాహాన్ని తీర్చే నీరు, ఆకలిని తీర్చే ఆహారం, మన శరీరాన్ని కాపాడే వస్త్రాలు -- ఇవన్నీ మన జీవితానికి ఎంతో అవసరం. ఈ సృష్టిలో మనకు జీవించే అవకాశం లభించడం కూడా ఒక గొప్ప వరమే. ప్రతిరోజూ ఉదయం కళ్లను తెరిచి కొత్త రోజును చూడగలగడం, ఆరోగ్యంగా జీవించగలగడం, కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండగలగడం -- ఇవన్నీ మనం కృతజ్ఞతతో గుర్తించాల్సిన వరాలు.

మన జీవితాన్ని తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర అత్యంత గొప్పది. అక్షర జ్ఞానం నేర్పిన ఉపాధ్యాయుడి నుంచి జీవితంలో సరైన మార్గాన్ని చూపిన గురువు వరకు ప్రతి ఒక్కరిపట్ల మనం కృతజ్ఞత కలిగి ఉండాలి. ఒక మంచి ఉపాధ్యాయుడు విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి, అతని భవిష్యత్తుకు బాటలు వేస్తాడు. మనం ఉన్నత స్థానాలకు చేరుకున్న తర్వాత మనకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను మరచిపోవడం సరికాదు. మన విజయానికి పునాది వేసిన గురువులను గౌరవించడం మన బాధ్యత.

జీవితంలో తల్లిదండ్రులు, గురువులు మాత్రమే కాదు, మనకు అనేక సందర్భాల్లో సహాయం చేసిన స్నేహితులు, బంధువులు, సహచరులు, పొరుగువారు, సహోద్యోగులు కూడా ఉంటారు. మనం కష్టాల్లో ఉన్నప్పుడు ధైర్యం చెప్పినవారు, అవసర సమయంలో ఆర్థికంగా ఆదుకున్నవారు, ఒక మంచి సలహా ఇచ్చినవారు, మనలో ఆత్మవిశ్వాసం నింపినవారు -- వీరందరూ మన జీవిత ప్రయాణంలో భాగస్వాములే. కొన్నిసార్లు ఒక మంచి మాట కూడా మనిషి జీవితాన్ని మార్చగలదు. కాబట్టి మనకు మంచి చేసిన ప్రతి ఒక్కరిని గుర్తుంచుకోవాలి.

కృతజ్ఞత అనేది కేవలం "ధన్యవాదాలు" అనే ఒక మాటతో మాత్రమే పరిమితం కాదు. మనకు మేలు చేసిన వారిని గౌరవించడం, వారి కష్ట సమయంలో వారికి తోడుగా నిలబడడం, వారి మంచిని ఇతరులకు చెప్పడం కూడా కృతజ్ఞతే. మనం పొందిన మేలును గుర్తుంచుకొని, అవకాశం వచ్చినప్పుడు ఇతరులకు కూడా అదే విధంగా సహాయం చేయడం కృతజ్ఞతకు గొప్ప రూపం.

నేటి సమాజంలో చాలా మంది తమ విజయానికి తామే కారణమని భావిస్తున్నారు. తమ ఎదుగుదలకు వెనుక నిలిచిన తల్లిదండ్రులు, గురువులు, స్నేహితులు, సహచరులను మరచిపోతున్నారు. ఈ స్వార్థపూరిత ఆలోచన పెరుగుతున్న కాలంలో కృతజ్ఞత విలువను పిల్లలకు చిన్నప్పటి నుంచే నేర్పించాలి. పిల్లలకు తమకు భోజనం పెట్టేవారికి, చదువు చెప్పేవారికి, సేవ చేసేవారికి ధన్యవాదాలు చెప్పే అలవాటు నేర్పాలి.

కృతజ్ఞత ఉన్న మనిషి వినయంతో ఉంటాడు. వినయం ఉన్న చోట మానవత్వం ఉంటుంది. మానవత్వం ఉన్న చోట ప్రేమ, శాంతి, ఆనందం ఉంటాయి. మనకు సహాయం చేసిన వారిని గుర్తుంచుకోవడం ద్వారా మన వ్యక్తిత్వం మరింత గొప్పదవుతుంది. కృతజ్ఞత అనేది మన హృదయంలో ఉండే వెలుగు. ఆ వెలుగును జీవితాంతం ఆరిపోనివ్వకూడదు.

మొత్తంగా చెప్పాలంటే, మన జన్మకు కారణమైన తల్లిదండ్రులకు, మనకు జీవనావకాశాన్ని ప్రసాదించిన దైవానికి, మంచి గాలి, నీరు, ఆహారం అందించే ప్రకృతికి, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, కష్టసుఖాల్లో తోడుగా నిలిచిన స్నేహితులు, బంధువులు, సహచరులకు మనం ఎప్పుడూ కృతజ్ఞులుగా ఉండాలి. మన జీవితంలో మంచి చేసిన వారి మంచి మాటలను, చేతలను, సహాయాలను ఎన్నటికీ మరచిపోకూడదు. కృతజ్ఞత ఉన్న చోటే నిజమైన మానవత్వం ఉంటుంది. కృతజ్ఞతను మన జీవితంలో ఒక భాగంగా చేసుకుందాం. మనకు మేలు చేసిన వారిని గౌరవిద్దాం. మనం పొందిన మంచిని సమాజానికి తిరిగి అందిద్దాం. అదే మనిషి జీవితానికి అసలైన అర్థం, అదే నిజమైన సంస్కారం.

## గొప్ప విషయం



మనం ఎంత ఎత్తుకు ఎదిగినామనుషుల్ని చిన్నచూపు చూడకూడదుఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలి
ఎదుటివారిని గౌరవించడం నేర్చుకోవాలిడబ్బు వచ్చిందని పొంగిపోకూడదు
అధికారంవచ్చిందనివిర్రవీగకూడదుపదవివచ్చిందని గర్వపడకూడదుమనిషితనం మాత్రం ఎప్పుడూ విడిచిపెట్టకూడదుఎందుకంటే ఎత్తు పెరిగే కొద్దీమన నీడ కూడా పెద్దదవుతుందిఆ నీడలో నలుగురికి చోటివ్వాలిఅదే నిజమైన గొప్పతనం
ఎదగడం గొప్ప విషయమేకానీ ఎదిగిన తర్వాతఒదిగి ఉండడం ఇంకా గొప్ప విషయం
మనకంటే తక్కువలో ఉన్నవారినిచిన్నచూపు చూడకపోవడమే సంస్కారం
మనకన్నా వెనుక ఉన్నవారినిచేయి అందించి ముందుకు నడిపించడమే మానవత్వంనిన్న మనతో నడిచిన మనుషులనునేడు మనం మరిచిపోకూడదుమన ఎదుగుదలకు కారణమైన వారినిఎప్పటికీ గుండెల్లో దాచుకోవాలిఎంత సంపద ఉన్నామంచి మనసు లేకపోతే అది వ్యర్థమేఎంత పేరు ఉన్నాగౌరవించడం తెలియకపోతే అది శూన్యమేమనిషి ఎదుగుదల కొలిచేదిఅతని ఎత్తు కాదు... అతని వ్యక్తిత్వమేఎదిగిన తర్వాత కూడా మనిషిగానే ఉంటేఅదే జీవితంలో నిజమైన గొప్ప విషయం!

రచన : కె.మురళీమోహన్ రాజు, నెల్లూరు.
చరవాణి : 9866179385

## శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు ఆదివారం శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు పవిత్ర ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి వారిని పవిత్ర మండపంలోని యాగశాలకు వేంచేపు చేశారు. అక్కడ హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం సంపంగి ప్రాకారంలో వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుంగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. అనంతరం వేద పండితులు పంచసూక్తాలను పఠించారు. ఆ తర్వాత పవిత్ర ప్రతిష్ఠ జరిగింది. మధ్యాహ్నం స్వామి, అమ్మవార్లకు విశేష సమర్పణ చేశారు.

సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, తితిదే ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, తితిదే బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 54 ఏళ్ల క్రితం మధురంగా మోగిన ప్రేమగీతం --- "నువ్వూ నేనూ ఏకమైనాము"

ట్రై నెట్ న్యూస్। 24 ఆగస్టు 2026

తెలుగు సినిమా సంగీత చరిత్రలో కొన్ని పాటలకు కాలంతో సంబంధం ఉండదు. దశాబ్దాలు గడిచినా వాటి మాధుర్యం తగ్గదు. అలాంటి చిరస్మరణీయ గీతమే "నువ్వూ నేనూ ఏకమైనాము". ఈ పాట 1972లో విడుదలైన "కొడుకు కోడళ్ళు" చిత్రంలోనిది. అక్కినేని నాగేశ్వరరావు, వాణిశ్రీపై చిత్రీకరించిన ఈ యుగళగీతం ఇప్పటికీ పాతతరం ప్రేక్షకులకు మధుర జ్ఞాపకమే.
2026 నాటికి ఈ పాటకు 54 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఇంత సుదీర్ఘ కాలం గడిచినా పాటను వింటే అప్పటి తెలుగు సినిమా ప్రేమ, సంగీతం, సాహిత్యం, నటన అన్నీ మన కళ్ల ముందు కదలాడుతాయి.

**చిత్రం, నటీనటులు**

"కొడుకు కోడళ్ళు" చిత్రంలో అక్కినేని నాగేశ్వరరావు, వాణిశ్రీ ప్రధాన పాత్రల్లో నటించారు. ఎస్.వి. రంగారావు, లక్ష్మి, గుమ్మడి, శాంతకుమారి తదితరులు కూడా నటించారు. ఈ చిత్రానికి పి. పుల్లయ్య దర్శకత్వం వహించారు. వి. వెంకటేశ్వర్లు నిర్మాతగా వ్యవహరించారు. చిత్రానికి కె.వి. మహదేవన్ సంగీతాన్ని అందించారు.
ఈ పాటకు ఆచార్య ఆత్రేయ సాహిత్యం అందించగా, ఘంటసాల, పి. సుశీల తమ మధురమైన గాత్రంతో పాటకు ప్రాణం పోశారు.
పాటలోని ప్రధాన భావం
ఈ పాట యొక్క కేంద్ర భావం ప్రేమలో ఇద్దరి మనసులు ఒక్కటవడం.
ప్రేమికులు తమను తాము ఇద్దరు వ్యక్తులుగా కాకుండా, ఒకే ప్రపంచంగా భావించుకుంటారు. ప్రపంచమంతా తమకు వ్యతిరేకంగా ఉన్నా, తమ అనుబంధాన్ని మాత్రం విడిచిపెట్టబోమనే దృఢమైన భావాన్ని పాట వ్యక్తం చేస్తుంది.
ఇది కేవలం ప్రేమను చెప్పే పాట కాదు. జీవితాన్ని కలిసి నిర్మించుకోవాలనే ఒక అందమైన కల కూడా ఇందులో కనిపిస్తుంది.
మొదటి చరణం --- ఒక ఇంటి కల
మొదటి చరణంలో ప్రేమికులు తమ రెండు మనసులను కలిపి ఒక ఇంటిని నిర్మించుకోవాలని కలలు కంటారు.
ఆ ఇల్లు కేవలం ఇటుకలు, గోడలతో నిర్మించిన ఇల్లు కాదు. అందులో ప్రేమ అనే దీపం ఎప్పటికీ వెలుగుతూ ఉండాలని కోరుకుంటారు.
తమ మనసులను బంగారంలా భావించి, తమ యవ్వన కోరికలను మల్లెపూలతో పోల్చడం ఈ చరణంలోని



కవితాత్మక అందం. ప్రేమతో నిండిన కుటుంబ జీవితాన్ని ముందుగానే ఊహించుకుంటున్నట్లుగా ఈ భాగం ఉంటుంది.
రెండో చరణం --- ప్రేమ అనే పందిరి
రెండో చరణంలో ప్రేమికులు తమ చెలిమితో ఒక చల్లని పందిరిని నిర్మించుకోవాలని భావిస్తారు.
ఇక్కడ కలల తీగలు అనే అందమైన ఊహను ఉపయోగించారు. ఆ తీగలు ఒకదానితో ఒకటి అల్లుకున్నట్లే తమ జీవితాలు కూడా పరస్పర అనుబంధంతో కలిసిపోవాలని కోరుకుంటారు.
తమ జీవితాలను ఎప్పటికీ వాడిపోని పువ్వులతో పోల్చడం ద్వారా ప్రేమ శాశ్వతంగా ఉండాలనే ఆకాంక్షను ఆత్రేయ ఎంతో అందంగా వ్యక్తం చేశారు.
మూడో చరణం --- వెన్నెల, వెచ్చదనం
మూడో చరణం పాటలో మరింత కవితాత్మకంగా ఉంటుంది.
ఒకరు మరొకరికి వెన్నెల చల్లదనాన్ని, ఎండలోని వెచ్చదనాన్ని అందించాలనే భావనను వ్యక్తం చేస్తారు.
ప్రేమలో ఉన్నప్పుడు జీవితంలోని ప్రతి అనుభూతి ప్రత్యేకంగా అనిపిస్తుంది. చల్లదనంలోనూ ఆనందం, వెచ్చదనంలోనూ ఆప్యాయత కనిపిస్తుంది. ఆ భావాన్ని ప్రకృతితో ముడిపెట్టి ఆత్రేయ ఎంతో అందంగా రాశారు.
ఇక సూర్యచంద్రులు లేని కొత్త ప్రపంచాన్ని సృష్టించుకోవాలనే ఊహ ద్వారా, ఇతరుల ప్రపంచంతో సంబంధం లేకుండా తమ ప్రేమే తమ ప్రపంచంగా జీవించాలనే భావన వ్యక్తమవుతుంది.
అక్కినేని--వాణిశ్రీల అభినయం
ఈ పాటకు మరో ప్రత్యేకత అక్కినేని నాగేశ్వరరావు, వాణిశ్రీల అభినయం.
అక్కినేని నాగేశ్వరరావు గారి ప్రేమగీతాల్లో కనిపించే సున్నితమైన హావభావాలు, చూపులు, చిరునవ్వులు ఈ పాటకు మరింత అందాన్ని ఇచ్చాయి. వాణిశ్రీ కూడా తన సహజమైన అభినయంతో పాటలోని ప్రేమ భావాన్ని తెరపై అద్భుతంగా ఆవిష్కరించారు.
అందుకే ఈ పాట కేవలం వినడానికి మాత్రమే కాదు, చూడటానికి కూడా ఒక అందమైన ప్రేమగీతంగా నిలిచిపోయింది.
ఆత్రేయ సాహిత్యం --- సరళతలో కవిత్వం
ఆచార్య ఆత్రేయ గారి సాహిత్యంలో ప్రేమను గొప్ప గొప్ప పదాలతో కాకుండా, మన రోజువారీ జీవితానికి దగ్గరగా ఉండే భావాలతో చెప్పే ప్రత్యేకత కనిపిస్తుంది.
ఇల్లు, దీపం, పందిరి, కలల తీగలు, పువ్వులు, వెన్నెల, వెచ్చదనం వంటి సాధారణమైన ప్రతీకలను తీసుకుని వాటిలో లోతైన ప్రేమ భావాన్ని నింపారు.
అందుకే పాట విన్నప్పుడు పదాలు మనకు సులభంగా అర్థమవుతాయి. అదే సమయంలో వాటి వెనుక ఉన్న కవిత్వం మనసును తాకుతుంది.
కె.వి. మహదేవన్ సంగీత మాధుర్యం
మంచి సాహిత్యానికి మంచి సంగీతం తోడైతేనే పాట చిరస్థాయిగా నిలుస్తుంది. ఈ పాటకు కె.వి. మహదేవన్ అందించిన స్వరకల్పన ఆత్రేయ సాహిత్యంలోని భావాలను మరింత మధురంగా వినిపించింది.
ఘంటసాల గారి గంభీరమైన గాత్రం, పి. సుశీల గారి మధురమైన స్వరం కలిసి ఈ పాటను అద్భుతమైన యుగళగీతంగా మార్చాయి. ఈ పాటను ఘంటసాల--సుశీల పాడినట్లు పలు సంగీత ఆధారాలు నమోదు చేస్తున్నాయి.
54 సంవత్సరాల తర్వాత కూడా అదే మాధుర్యం
1972 నుంచి 2026 వరకు 54 సంవత్సరాలు గడిచాయి. ఈ కాలంలో సంగీత ప్రపంచంలో ఎన్నో మార్పులు వచ్చాయి. రికార్డుల నుంచి క్యాసెట్లు, సీడీలు, టెలివిజన్, ఇంటర్నెట్, డిజిటల్ సంగీతం వరకు ప్రపంచం మారిపోయింది.
కానీ "నువ్వూ నేనూ ఏకమైనాము" వంటి పాటలకు మాత్రం వయసు లేదు.
ఒక మంచి పాటకు కాలం అడ్డంకి కాదని ఈ గీతం మరోసారి నిరూపిస్తోంది. ప్రేమలోని స్వచ్ఛత, కుటుంబ జీవితంపై అందమైన కల, మనసుల అనుబంధం---ఇవన్నీ ఈ పాటను తరతరాలకు చేరువ చేశాయి.
ఐదు దశాబ్దాలు దాటినా మధురంగా వినిపిస్తున్న ఈ గీతం తెలుగు సినీ సంగీతంలోని ఒక అందమైన జ్ఞాపకం.
పాట మారలేదు... మాధుర్యం తగ్గలేదు...
కాలం మారింది కానీ ప్రేమ భావం మాత్రం మారలేదు.

## బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు పిలుపు -- ఐదు రోజుల పనివారమే ప్రధాన డిమాండ్!

ట్రైనెట్ న్యూస్ -- 24 ఆగస్టు 2026

దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు, అధికారుల సంఘాలు తమ ప్రధాన డిమాండ్ల సాధన కోసం సమ్మెకు పిలుపునిచ్చాయి. ముఖ్యంగా వారానికి ఐదు రోజుల పనివారాన్ని అమలు చేయాలని కోరుతూ బ్యాంకు ఉద్యోగ సంఘాలు ఉద్యమబాట పట్టాయి. బ్యాంకింగ్ రంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది ఉద్యోగులు, అధికారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ డిమాండ్ చేసింది.
సెప్టెంబర్ 11న దేశవ్యాప్త సమ్మె నిర్వహించనున్నట్లు బ్యాంకు సంఘాలు ప్రకటించాయి. తమ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే తదుపరి దశలో మరింత ఉధృతమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించాయి. సెప్టెంబర్ 28 నుంచి మూడు రోజుల సమ్మెకు, అవసరమైతే అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మెకు కూడా సిద్ధమవుతున్నట్లు సంఘాలు ప్రకటించాయి.

**ఐదు రోజుల పనివారమే ప్రధాన డిమాండ్**

ప్రస్తుతం చాలా బ్యాంకుల్లో నెలలో రెండో, నాలుగో శనివారాలు సెలవులుగా ఉన్నాయి. మిగిలిన శనివారాల్లో బ్యాంకులు పనిచేస్తున్నాయి. అయితే ఇప్పుడు వారానికి ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేసి శనివారం, ఆదివారం రెండు రోజులు సెలవులు ఇవ్వాలని బ్యాంకు ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.
ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని అనేక సంస్థలు ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేస్తున్నాయి. అదే విధానాన్ని బ్యాంకింగ్ రంగంలో కూడా అమలు చేయాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. ఐదు రోజుల పనివారాన్ని అమలు చేయడానికి సంబంధించి గతంలో జరిగిన చర్చల్లో సానుకూల అవగాహన ఏర్పడినప్పటికీ, ప్రభుత్వం నుంచి తుది నిర్ణయం వెలువడకపోవడం పట్ల ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.
బ్యాంకు ఉద్యోగులు ప్రజల ఆర్థిక అవసరాలకు అనుగుణంగా నిరంతరం సేవలు అందిస్తున్నారని సంఘాలు పేర్కొంటున్నాయి. పెరుగుతున్న పని భారం, సిబ్బంది కొరత, సాంకేతిక పరిజ్ఞానంతో మారుతున్న బ్యాంకింగ్ విధానాల కారణంగా ఉద్యోగులపై ఒత్తిడి అధికమవుతోందని వారు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో వారానికి రెండు రోజుల విశ్రాంతి ఇవ్వడం అవసరమని అభిప్రాయపడుతున్నారు.

**పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలపై అభ్యంతరం**

బ్యాంకు ఉద్యోగుల మరో ప్రధాన డిమాండ్ పనితీరు



ఆధారిత ప్రోత్సాహక విధానానికి సంబంధించినది. ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ విధానంపై ఉద్యోగ సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఉద్యోగుల మధ్య అసమానతలకు అవకాశం కల్పించే విధంగా ప్రోత్సాహక పథకాలు ఉండకూడదని వారు స్పష్టం చేస్తున్నారు.
అందరికీ సమానమైన, న్యాయమైన విధానంలో ప్రోత్సాహకాలు అందించాలని బ్యాంకు సంఘాలు కోరుతున్నాయి. ముఖ్యంగా ఉన్నత స్థాయి అధికారులకు ఒక విధంగా, ఇతర ఉద్యోగులకు మరో విధంగా ప్రోత్సాహకాలు ఇవ్వడం సరైన పద్ధతి కాదని పేర్కొంటున్నాయి. ఈ అంశంపై ఉద్యోగ సంఘాలతో సంప్రదింపులు జరిపిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

**పెన్షన్ సమస్యల పరిష్కారం కోసం డిమాండ్**

బ్యాంకు ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన పెన్షన్ సమస్యలు కూడా చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని సంఘాలు పేర్కొంటున్నాయి. పెన్షన్‌ను ఎప్పటికప్పుడు సవరించడం, పెన్షనర్లకు సమానమైన ప్రయోజనాలు కల్పించడం వంటి అంశాలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతున్నాయి.
ప్రస్తుతం జాతీయ పెన్షన్ విధానంలో ఉన్న ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని ఎంచుకునే అవకాశం ఇవ్వాలనే డిమాండ్ కూడా ఉద్యోగ సంఘాల ప్రధాన డిమాండ్లలో ఒకటి. ఉద్యోగులు పదవీ విరమణ చేసిన తర్వాత ఆర్థిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని సంఘాలు పేర్కొంటున్నాయి.

**సెప్టెంబర్ 11న దేశవ్యాప్త సమ్మె**

సెప్టెంబర్ 11న జరగనున్న దేశవ్యాప్త సమ్మెతో బ్యాంకింగ్ సేవలకు కొంత అంతరాయం ఏర్పడే అవకాశం ఉంది. ముఖ్యంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల కార్యకలాపాలపై ప్రభావం పడవచ్చు. నగదు లావాదేవీలు, చెక్కుల క్లియరెన్స్, కొన్ని కార్యాలయ సేవల్లో జాప్యం సంభవించే అవకాశం ఉంది.
సమ్మె తేదీకి ముందు, తరువాత సెలవులు రావడంతో కొన్ని ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు వరుసగా పలురోజులు ప్రభావితమయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రజలు తమ అత్యవసర బ్యాంకింగ్ పనులను ముందుగానే పూర్తి చేసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.
అయితే ఏటీఎంలు, మొబైల్ బ్యాంకింగ్, అంతర్జాల బ్యాంకింగ్ వంటి డిజిటల్ సేవలు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. అయినప్పటికీ నగదు అవసరాలను దృష్టిలో ఉంచుకుని వినియోగదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.

**దశలవారీగా ఆందోళన**

తమ డిమాండ్లను పరిష్కరించకపోతే దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని బ్యాంకు సంఘాలు హెచ్చరించాయి. మొదట సెప్టెంబర్ 11న ఒక రోజు సమ్మె, అనంతరం సెప్టెంబర్ 28 నుంచి మూడు రోజుల సమ్మె చేపట్టాలని నిర్ణయించారు.
అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని సంఘాలు ప్రకటించాయి. ఈ పరిణామం బ్యాంకింగ్ రంగంలో తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా నెలవారీ, అర్ధవార్షిక ఆర్థిక కార్యకలాపాలపై సమ్మె ప్రభావం పడవచ్చని భావిస్తున్నారు.

**ప్రభుత్వం స్పందించాలి**

బ్యాంకు ఉద్యోగుల సమ్మె ప్రకటన నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చలు ప్రారంభించాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. సమ్మె అనేది చివరి మార్గమని, చర్చల ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వారు పేర్కొంటున్నారు.
ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, ఐదు రోజుల పనివారంపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పెన్షన్ సమస్యలు, ప్రోత్సాహక పథకాలు, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన ఇతర అంశాలపై కూడా స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతున్నారు.
మొత్తం మీద, ఐదు రోజుల పనివారం అమలు, పెన్షన్ సమస్యల పరిష్కారం, ఉద్యోగులకు న్యాయమైన ప్రోత్సాహక విధానం వంటి ప్రధాన డిమాండ్లతో దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు మరోసారి పోరాటానికి సిద్ధమయ్యారు. సెప్టెంబర్ 11న జరిగే సమ్మెకు ముందు ప్రభుత్వం చర్చల ద్వారా సమస్యలను పరిష్కరిస్తుందా? లేక బ్యాంకింగ్ రంగం వరుస సమ్మెల వైపు సాగుతుందా? అనేది ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆసక్తికరంగా మారింది.

## భోగి గణపతి పీఠంలో వైభవంగా అష్టలక్ష్మీ ఉత్సవాల ముగింపు ..
## మహాన్నదానం -కాగడా జ్యోతులతో నీరాజనం

ట్రైనెట్ న్యూస్ -- 24 ఆగస్టు 2026

నగరంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన స్వయంభు కాకినాడ భోగి గణపతి పీఠంలో వరలక్ష్మీ వ్రత మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.
పీఠం 19వ వార్షికోత్సవం మరియు కల్యాణ వెంకటేశ్వర స్వామి ప్రతిష్టాపనను పురస్కరించుకుని ఈ ఏడాది ప్రత్యేకంగా 'అష్టలక్ష్మీ ఉత్సవం' నిర్వహించినట్లు పీఠం వ్యవస్థాపక ఉపాసకులు దూసర్లపూడి రమణరాజు, వరలక్ష్మీ దంపతులు తెలిపారు.
నాలుగు రోజుల పాటు సాగిన ఈ వేడుకల్లో ప్రతిరోజూ ఉదయం, రాత్రి సమయాల్లో అష్టలక్ష్మీ కలశాలతో, సనాతన కాగడాల జ్యోతులతో నగర సంకీర్తన వైభవంగా సాగింది. సన్నాయి మంగళ వాయిద్యాల నడుమ సాగిన ఈ ఊరేగింపు భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపింది.



ఉత్సవాల్లో భాగంగా సోమవారం మధ్యాహ్నం వెయ్యి మందికి మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా రమణరాజు దంపతులు మాట్లాడుతూ – "శాస్త్రీయంగా అన్నదానం అనేది ఆకలి తీర్చడమే కాకుండా, కులమతాలకు అతీతంగా సామాజిక సమరసతను, ఐక్యతను పెంపొందిస్తుందని మంగళ వాయిద్యాల ధ్వని తరంగాలు ప్రతికూల శక్తిని నశింపజేసి



మానసిక ప్రశాంతతను ఇస్తాయన్నారు కలశాలలో ఉపయోగించే రాగి, జలం, పచ్చని ఆకులు ప్రకృతిలోని విశ్వ శక్తిని ఆకర్షించి వాతావరణాన్ని శుద్ధి చేస్తాయన్నారు. భక్తితో పాటు సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ, చేపట్టే వైజ్ఞానిక ఆధ్యాత్మిక సాధన వల్ల మానసిక వికాసం, పర్యావరణ సమతుల్యత కలుగుతుందన్నా రు

# డిమాండ్లు పరిష్కరించకపోతే సమ్మె తప్పదు -- బొప్పరాజు హెచ్చరిక

ట్రైనెట్ న్యూస్ -- 24 ఆగస్టు 2026

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఈ నెల 28వ తేదీలోగా ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి గడువు విధించారు. ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు దిగక తప్పదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

రాష్ట్రప్రభుత్వఉద్యోగులు ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వంతో పలుమార్లు చర్చలు జరిగినప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు కనిపించడం లేదని బొప్పరాజు ఆవేదనవ్యక్తం చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా కాలయాపన చేయడం సరైన విధానం కాదని ఆయన అన్నారు.

**ప్రధాన డిమాండ్ల పరిష్కారంపై స్పష్టత ఇవ్వాలి**

ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ ఆర్థిక అంశాలు, కరవు భత్య బకాయిలు, వేతన సవరణ, పదవీ విరమణ ప్రయోజనాలు, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన ఇతర అంశాలపై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి డిమాండ్ చేస్తోంది.

ప్రభుత్వ ఉద్యోగులు రాష్ట్ర పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడంలో ఉద్యోగ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. ఉద్యోగులు తమ బాధ్యతలనునిర్వర్తిస్తున్నప్పటికీ, వారి సమస్యల పరిష్కారంలో మాత్రం ప్రభుత్వం జాప్యం చేయడం బాధాకరమని అన్నారు.

**28వ తేదీలోగా గడువు**

ఈ నెల 28వ తేదీలోగా ఉద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం ప్రకటించాలని సంయుక్త కార్యాచరణ సమితి స్పష్టం చేసింది. ఈ గడువులోగా సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమ కార్యాచరణను మరింత ఉధృతం చేస్తామని బొప్పరాజు హెచ్చరించారు.

ప్రభుత్వంతో ఘర్షణ పడటం ఉద్యోగ



సంఘాల ఉద్దేశం కాదని, చర్చలు, సంప్రదింపుల ద్వారా సమస్యలకుపరిష్కారం లభించాలని ఉద్యోగులు కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. అయితే ఉద్యోగుల సహనాన్ని పరీక్షిస్తే మాత్రం సమ్మె వంటి కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

**సమ్మె తప్పదంటున్న ఉద్యోగ సంఘాలు**

ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం సకాలంలో పరిష్కరించకపోతేరాష్ట్రవ్యాప్తసమ్మెకు వెళ్లేందుకు ఉద్యోగ సంఘాలు సిద్ధమవుతున్నాయి. సమ్మె అనేది ఉద్యోగులకు ఇష్టమైన మార్గం కాదని, కానీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆ పరిస్థితి వస్తే తప్పదని ఉద్యోగ సంఘాల నాయకులు చెబుతున్నారు.

సమ్మెజరిగితే ప్రభుత్వ కార్యాలయాల పనితీరు, ప్రజలకు అందించే వివిధ సేవలపై ప్రభావం పడే అవకాశం ఉంది. అందువల్ల సమస్య తీవ్రమయ్యేలోపు ప్రభుత్వం చర్చలకు పిలిచి, ఉద్యోగులడిమాండ్లనుపరిష్కరించాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి.

**ఉద్యోగుల ఆర్థిక సమస్యలు**

ప్రస్తుత పరిస్థితుల్లో పెరుగుతున్న నిత్యావసర వస్తువులధరలు,కుటుంబవ్యయాలు ఉద్యోగుల పై అదనపు భారం మోపుతున్నాయని సంఘాలుపేర్కొంటున్నాయి. ఆర్థిక సమస్యలతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నప్పటికీ, పెండింగ్‌లోఉన్నఅంశాలను పరిష్కరించడంలో ప్రభుత్వం తగిన వేగం చూపడం లేదని విమర్శిస్తున్నారు.

కరవు భత్యానికి సంబంధించిన అంశాలు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు త్వరితగతిన అందించాలనిఉద్యోగులుడిమాండ్ చేస్తున్నారు. ఉద్యోగుల సమస్యలనుకేవలం హామీల కే పరిమితంచేయకుండా,ఆచరణాత్మకనిర్ణయాలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

**చర్చల ద్వారానే పరిష్కారం**

ప్రభుత్వం ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో తక్షణమే చర్చలు జరపాలని బొప్పరాజు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. చర్చల ద్వారానే ఉద్యోగుల సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ఉద్యోగ సంఘాలు తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి ఇప్పటికే పలుమార్లు తీసుకువెళ్లాయని, ఇప్పుడు ప్రభుత్వం స్పందించాల్సిన సమయం వచ్చిందని ఆయన అన్నారు. ఉద్యోగులసమస్యలనుపరిష్కరించడం లో ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరిస్తే సమ్మె వంటి ఉద్యమాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు.

**రాష్ట్ర పరిపాలనపై ప్రభావం పడకుండా చూడాలి**

ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె జరిగితే రాష్ట్ర పరిపాలనపై ప్రభావం పడే అవకాశం ఉంది. సాధారణ ప్రజలు వివిధ ప్రభుత్వ సేవల కోసం కార్యాలయాలకు వస్తుంటారు. ఉద్యోగులు సమ్మెలోకి వెళితే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడవచ్చు. అందుకే సమ్మెకు ముందే ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగ సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాకుండా, ఉద్యమం ఉధృతమై ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి రాకుండా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరుతున్నారు.

**ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూపు**

ఆగస్టు 28వ తేదీలోగా ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఉద్యోగ సంఘాల హెచ్చరిక నేపథ్యంలో ప్రభుత్వం చర్చలకు పిలుస్తుందా? లేక ఉద్యోగుల ఉద్యమం మరింత ఉధృతమవుతుందా? అనే అంశంపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. మొత్తం మీద, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి ప్రభుత్వం ముందు గడువు పెట్టింది. 28వ తేదీలోగా డిమాండ్లు పరిష్కరించాలి, లేదంటే సమ్మెకు వెళ్లక తప్పదని బొప్పరాజు వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, తక్షణమే పరిష్కారం చూపాలని ఉద్యోగ వర్గాలు కోరుతున్నాయి.

# హైదరాబాద్‌లో భారీ వర్షాలు -- అప్రమత్తమైన నగరం

ట్రైనెట్ న్యూస్ -- 24 ఆగస్టు 2026

హైదరాబాద్ నగరాన్ని మరోసారి వర్షాలు ముంచెత్తుతున్నాయి. నైరుతి రుతుపవనాల ప్రభావంతో పాటు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రాంతం కారణంగా తెలంగాణలో వర్షాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌లో సోమవారం ఆకాశం మేఘావృతమై ఉండటంతో పాటు పలుచోట్ల వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

గత కొన్ని రోజులుగా పొడి వాతావరణంతో ఇబ్బందిపడిన తెలంగాణలో మళ్లీ వర్షాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో ఒక్కసారిగా భారీ వర్షం పడటంతో రహదారులపై నీరు నిలిచింది. దీంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

**నగరానికి వర్ష హెచ్చరిక**

ఆగస్టు 24న తెలంగాణకు వాతావరణ శాఖ భారీ వర్షం, ఉరుములు, మెరుపులు, ఈదురుగాలుల హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

హైదరాబాద్‌లో సోమవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. మంగళవారం కూడా నగరంలో వర్షాలు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది.

**గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు**

వర్షాలతో పాటు నగరంలోని కొన్ని ప్రాంతాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికలు జారీ చేసింది. దీంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు, నిర్మాణ ప్రాంతాల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

వర్షం సమయంలో రహదారులు తడిసి జారుడుగా మారే అవకాశం ఉంది. లోతట్టు



ప్రాంతాల్లో నీరు నిలిచే ప్రమాదం కూడా ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. అవసరం లేకుండా ప్రజలు వర్షంలో ప్రయాణాలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

**ట్రాఫిక్‌పై ప్రభావం**

హైదరాబాద్‌లో వర్షం ప్రారంభమైన వెంటనే ట్రాఫిక్ సమస్యలు తలెత్తడం సాధారణంగా మారింది. ముఖ్యంగా ప్రధాన రహదారులు, వంతెనలు, లోతట్టు ప్రాంతాలు, రద్దీ కూడళ్లలో వాహనాల రాకపోకలు నెమ్మదించే అవకాశం ఉంది. వర్షం సమయంలో రహదారులపై నీరు నిలవడంతో ద్విచక్ర వాహనదారులు మరింత జాగ్రత్తగా ప్రయాణించాల్సి ఉంటుంది. వాహనదారులు వేగాన్ని తగ్గించి, ముందున్న వాహనాలకు తగిన దూరం పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.

**లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి**

ప్రతి భారీ వర్షం సమయంలో హైదరాబాద్‌లోని కొన్ని లోతట్టు ప్రాంతాలు నీట మునిగే పరిస్థితి ఏర్పడుతోంది. నాలాలు, చెరువులు, కాలువల పరిసరాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. నగరంలో భారీ వర్షం కురిసినప్పుడు వరద నీరు వేగంగా ప్రవహించే ప్రాంతాల్లోకి వెళ్లకూడదని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు వర్షపు నీటి ప్రవాహానికి దగ్గరగా వెళ్లకుండా కుటుంబ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలి.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం సమయంలో చెట్ల కింద నిలబడకూడదు. విద్యుత్ స్తంభాలు, బహిరంగ ప్రదేశాల్లోని లోహ నిర్మాణాలకు దూరంగా ఉండటం మంచిది. వర్షం సమయంలో విద్యుత్ తీగలు తెగిపడినట్లు కనిపిస్తే వాటికి దూరంగా ఉండి సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలి. ఇళ్ల చుట్టుపక్కల నీరు నిలవకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. వర్షాకాలంలో నీరు నిలిచే ప్రాంతాల్లో దోమల వ్యాప్తి పెరిగి డెంగీ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల ప్రమాదం పెరగవచ్చని వైద్య ఆరోగ్య శాఖ కూడా హెచ్చరిస్తోంది.

**మరో రెండు రోజులు వర్షాల ప్రభావం**

ప్రస్తుతం ఏర్పడిన వాతావరణ పరిస్థితుల ప్రభావంతోతెలంగాణలో మరికొన్ని ప్రాంతాల్లో వర్షాలుకొనసాగేఅవకాశంఉంది. హైదరాబాద్ లో సోమవారం, మంగళవారం వర్షాలు ఉండవచ్చని వాతావరణ శాఖ తెలిపింది.

వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ, విద్యుత్, పోలీసు, విపత్తు నిర్వహణ విభాగాలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలించి, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలి.

**అప్రమత్తతే రక్షణ**

హైదరాబాద్‌కు వర్షాలు ఎంత అవసరమో, అదే సమయంలో భారీ వర్షాలు నగర ప్రజలకు ఇబ్బందులు కూడా కలిగిస్తున్నాయి. వర్షపు నీరు సక్రమంగా వెళ్లేందుకు నాలాలు, కాలువలు, నీటి మార్గాలను నిరంతరం పరిశుభ్రంగా ఉంచడం అత్యంత అవసరం.

ప్రజలు కూడా అధికారుల సూచనలు పాటిస్తూ అత్యవసర పరిస్థితుల్లో సహాయక బృందాలకు సహకరించాలి. భారీ వర్షాల సమయంలో అనవసర ప్రయాణాలను తగ్గించి, పిల్లలు మరియు వృద్ధుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.

మొత్తం మీద హైదరాబాద్‌లో వర్షాల ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. వాతావరణ శాఖ హెచ్చరికలను నిర్లక్ష్యం చేయకుండా, పరిస్థితులకు అనుగుణంగా ప్రయాణాలు, రోజువారీ కార్యకలాపాలను నిర్వహించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# సాగునీటినీ విడుదల చేసిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య





ట్రైనెట్ న్యూస్ -- 24 ఆగస్టు 2026

నందికొట్కూరు నియోజకవర్గం,పాములపాడు మండలంలోని, ఇస్కాల లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా 20 క్యూసెక్కుల 2000 ఎకరాలకు సాగునీటిని తాగునీటిని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య బటన్ ఆన్ చేసి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూరైతులకుసాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సాగు నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఎకరాకు నీరు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు విడుదల చేయడంతో ఇస్కాల గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కి శాలువాలు కప్పి, పూల బొకేలు చేతికి అందించి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, నందికొట్కూరు నియోజకవర్గంలో సాగునీటి సౌకర్యాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పగిడ్యాల మండల కన్వీనర్ పలచాని మహేశ్వర్ రెడ్డి, అబ్జర్వర్ వెంకటశివుడు, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, మద్దూరు సొసైటీ చైర్మన్ వాడాల జనార్దన్ రెడ్డి, కూటమి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు ఏఎస్ఐ–జోసెఫ్,భానుముక్కలబల్లమూరి వెంకటేశ్వర రావు, జూటూరు నాయిని మధు, టిడిపి కల్చర్ మండల అధ్యక్షుడు భావన వినోద్ కుమార్, తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్.కరీం భాషా, రుద్రవరం రాచపుడి. సురేష్, లింగాల మాజీ సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి, ఇస్కాల లింగస్వామి, ఏర్వ.నాగలక్ష్మి రెడ్డి, చెలిమిల్ల ఆదినారాయణ, జలవనరుల శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల విద్యార్థులకు సంకల్ప మెటీరియల్ ను పంపిణీ చేసిన ప్రిన్సిపాల్ వీఎం.వెంకటేశ్వర్లు

ట్రైనెట్ న్యూస్ -- 24 ఆగస్టు 2026







మండల కేంద్రమైన పాములపాడులోని, మన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం మరియు రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ ఎగ్జామ్స్ కు చదువుకోవడానికి, పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం కోసం ప్రభుత్వం అందించినటువంటి సంకల్ప్ స్టడీ మెటీరియల్ ను ప్రిన్సిపాల్ వి.ఎం.వెంకటేశ్వర్లు,అధ్యాపకులతోకలిసి విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వి.ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అలాగే ప్రభుత్వం అందించిన టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్(ప్రతి విద్యార్థికి-12 నోట్ బుక్స్), కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కు సంబంధించిన (నీట్ మెటీరియల్, ఎంసెట్ మెటీరియల్, జెఈఈ మెయిన్స్ మెటీరియల్) మెటీరియల్స్ కూడా విద్యార్థులకు జూన్, జూలైలోనే అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు డీకే.ఈశ్వర్ (ఫిజిక్స్), ఏ.హేమలత (తెలుగు), కే.రాజు (కెమిస్ట్రీ), కే.భాగ్యమ్మ (జువాలజీ ), ఇ.రవీంద్ర (బాటని), సి.భాగ్యలక్ష్మి (మాథ్స్), వి.అశోక్ రత్నం (హిస్టరీ), ఆర్.రత్న ప్రభ (ఇంగ్లీష్), కె.విజయభాస్కర్ (ఎకనామిక్స్), ఎన్.లక్ష్మణస్వామి (కామర్స్), నాటి చింగ్ స్టాఫ్ రామ తులసి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టి ఖర్చులు అందజేత



ట్రైనెట్ న్యూస్ -- 24 ఆగస్టు 2026

పట్టణం 18వ వార్డుకు చెందిన పత్రా నాగరాజు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పల్నాడు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాతృమూర్తి పిన్నెల్లి రాములమ్మ, వైఎస్ఆర్సిపి నాయకులు పోలా శ్రీనివాసరావు బోయ రఘురామిరెడ్డి, జలీల్, మాచర్ల సుందర్రావు, మంద సంతోష్, ఖుదాల మరియమ్మ, తదితర పార్టీ నాయకులతో కలిసి నాగరాజు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు.

# జీవో 97తో పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను గందరగోళంలోకి నెట్టిన తుగ్లక్ రేవంత్ రెడ్డి. బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ.

ట్రైనెట్ న్యూస్ -- 24 ఆగస్టు 2026



జీవో 97తో పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను గందరగోళంలోకి నెట్టిన తుగ్లక్ రేవంత్ రెడ్డి అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ ఆరోపించారు. సోమవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. గత పది రోజులుగా విద్యార్థులు ఆందోళనలు చేస్తూ తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని ఆయన అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశంపై ప్రభుత్వం వెంటనే స్పందించి, విద్యార్థుల ఆందోళనలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలను స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడం వల్ల విద్యార్థుల విద్యా భవిష్యత్తుపై అనేక సందేహాలు నెలకొన్నాయని బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. స్కిల్ యూనివర్సిటీ చట్టంలోని నిబంధనలను పరిగణనలోకి తీసుకోకుండా పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను దాని పరిధిలోకి తీసుకురావడం సరికాదని పేర్కొన్నారు. విద్యార్థుల న్యాయమైన పోరాటానికి బిఆర్ఎస్వీ పూర్తి మద్దతుగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకు వారి పక్షాన పోరాడుతామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే జీవో 97పై పునరాలోచించి, పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రయోజనాలను కాపాడాలని బొడ్డుపల్లి కృష్ణ. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అరాధన ఆయుర్వేద వెల్‌నెస్ సెంటర్‌ను సందర్శించిన ఆల్ఫోర్స్ విద్యార్థులు



ట్రైనెట్ న్యూస్ -- 24 ఆగస్టు 2026

భైంసా: పాఠ్యాంశాలతో పాటు విద్యార్థులకు ఆచరణాత్మక జ్ఞానాన్ని అందించాలనే ఉద్దేశంతో ఆల్ఫోర్స్ స్కూల్ భైంసా 8వ తరగతి విద్యార్థులు సోమవారం మంజ్రీ గ్రామ సమీపంలోని అరాధన ఆయుర్వేద వెల్‌నెస్ రీసెర్చ్ సెంటర్‌ను సందర్శించారు. విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మార్గదర్శకత్వంలో ఈ విద్యా పర్యటన నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు ఆయుర్వేద వైద్యం, ఔషధ మొక్కలు, ప్రకృతి చికిత్స, యోగా, ఆరోగ్య పరిరక్షణ విధానాలపై నిపుణుల నుంచి ఆసక్తికరమైన విషయాలను తెలుసుకున్నారు. పరిశోధనా కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలించి, ఆయుర్వేద వైద్యంలో ప్రకృతి వనరుల ప్రాధాన్యతను ప్రత్యక్షంగా అవగాహన చేసుకున్నారు.

అంతేకాకుండా యోగా, ప్రకృతి చికిత్సలో శిక్షణ పొందేందుకు వివిధ దేశాల నుంచి వచ్చిన వారితో విద్యార్థులు ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు భారతదేశ గొప్పతనం, భారతీయ సంస్కృతి, యోగా, ప్రకృతి వైద్యం ప్రత్యేకతలను విద్యార్థులతో పంచుకున్నారు.

పుస్తకాల్లో నేర్చుకున్న విషయాలను క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లభించడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి విద్యా పర్యటనలు విద్యార్థుల్లో జ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు ప్రకృతి, ఆరోగ్యం, భారతీయ వైద్య విధానాలపై ఆసక్తిని పెంచుతాయని ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, 8వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# బుల్లెట్ ట్రైన్ అలైన్ మెంట్ మార్చొద్దు
## తాటికొండ సీతయ్య బిఆర్ఎస్ తుంగతుర్తి మండల అధ్యక్షులు

ట్రైనెట్ న్యూస్ -- 24 ఆగస్టు 2026



హైదరాబాద్ నుండి సూర్యాపేట మీదుగా అమరావతి చెన్నై ప్రతిపాధిత బుల్లెట్ ట్రైన్ పాత అలైన్మెంట్ కొనసాగాలని, తోలుత ప్రతిపాదన ప్రకారమే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని ఎట్టి పరిస్థితిలో సూర్యాపేట మీదుగానే బుల్లెట్ ట్రైన్ వెళ్లాల్సిందేనని డిమాండ్ చేశారు. జాతీయ రహదారి కీ అనుసంధానంగా గతంలో ఇచ్చినటువంటి బుల్లెట్ ట్రైన్ అలైన్ మెంట్ మళ్ళీ కొత్తగా మార్చాలనే కేంద్ర ప్రభుత్వ ఆలోచనను వెంటనే విరామించుకోవాలి. అలైన్ మెంట్ మార్చడం అంటే సూర్యాపేట జిల్లా అభివృద్ధిని అడ్డుకోవడమేనని అన్నారు.భావితరాల ప్రయోజనాల కోసం హైదరాబాద్ నుండి సూర్యాపేట మీదుగా రైల్వే లైన్ అవసరమన్నారు. 65వ జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీతో ప్రమాదాలు సంభవించి వందల మంది ప్రాణాలు కోల్పోయారని, ట్రైన్ సౌకర్యంతో ఈ ఇబ్బంది తొలగుతుందని, దీంతోపాటు పారిశ్రామికంగా వ్యాపార, వర్తక, వాణిజ్య, వైద్య రంగాలు అభివృద్ధి చెందేందుకు రైల్వే లైన్ ఉపకరిస్తుందన్నారు. ఇక్కడి ప్రజల ఉన్నత భవిష్యత్ కోసం కేంద్ర ప్రభుత్వం,రైల్వే శాఖ, రాష్ట్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని అన్నారు.బుల్లెట్ ట్రైన్ అలైన్ మెంట్ సాధన కోసం గత పది రోజులుగా సూర్యాపేట లో నిరాహారా దీక్ష లు జరుగుతున్న కేంద్రప్రభుత్వపెద్దలు కాని,రైల్వే అధికారులుకాని,స్పందించకపోవడన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. కేంద్రప్రభుత్వం వెంటనే స్పందించి జవాబు చెప్పాలని అన్నారు. లేనియెడల బుల్లెట్ ట్రైన్ సాధన సమితిఆధ్వర్యములో పోరాటం ఉధృత్తమవుతాదని అన్నారు. సాధనసమితి ఆధ్వర్యంలో జరిగే పోరాటానికి తుంగతుర్తి బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఉంటందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లానాయకులు గుండగాని రాములుగౌడ్, మాజీసర్పంచ్ వీరోజీ నాయక్, బల్లెంప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# రాయికల్ మాజీ మున్సిపల్ చైర్మన్ మొర హనుమాన్ల బంధువుల ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన మోర వందన అజయ్,మోర సోనీ విజయ్,భోగ నాగమణి రాజన్న గార్ల కు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమానికిఆహ్వానం మేరకు హాజరై ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపి ఆడపడుచులకు చీర కానుకగా అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు ,అచ్యుత్ రావు, పాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, పురుషోత్తం,మచ్చ శేఖర్,రాయికల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వాసం రాజేందర్ ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రావు ,కో ఆప్షన్ సభ్యులు ఇర్ఫాన్, మురళి,యూత్ నాయకులు రామ్మూర్తి రాజేష్ ,శివ ,జిల్లా పార్టీ ఉప అధ్యక్షులు ముఖీద్, డా.సుమన్ ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉండిలో శ్రీ కోదండరామాలయ ముఖద్వారం, సీసీ రోడ్డు ప్రారంభోత్సవంఉండి.



ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026

ఉండి స్థానిక బస్టాండ్ ఎదురుగా ఉన్న శ్రీ కోదండ రామాలయం నందు నూతనంగా నిర్మించిన ఆలయ ముఖద్వారం మరియు సీసీ రోడ్డును ఈనెల 26వ తేదీన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉప సభాపతి, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామకృష్ణరాజు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.మండల ప్రజా పరిషత్ ఎంపీపీ నిధుల నుంచి రూ. 5 లక్షలు, దాతల సహకారంతో ఈ సీసీ రోడ్డు మరియు ముఖద్వారాన్ని నిర్మించినట్లు వారు పేర్కొన్నారు.

గతంలో ఆలయానికి సరైన రహదారి లేక భక్తులు ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు సీసీ రోడ్డు నిర్మాణంతో రాకపోకలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు.

అలాగే ఆలయ ముఖద్వారం నిర్మాణంతో ఆలయానికి మరింత శోభ వచ్చిందన్నారు.

భక్తుల సౌకర్యార్థం ఆలయంలో మరిన్ని అభివృద్ధి పనులు దాతల సహకారంతో చేపడతామని ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు.

# గణపవరంలో బాలికల పాఠశాలలో ఓపెన్ స్కూల్ ప్రారంభం.

ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026

గణపవరం పీఎం శ్రీ జెడ్పీపీ బాలికల ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం ద్వారా ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్మీడియట్ కోర్సులను ప్రారంభించారు. 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమయ్యాయి.

ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఏపీ ఓపెన్ స్కూల్ జిల్లా కో-ఆర్డినేటర్ పి.వి. సత్యనారాయణరాజు మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. మధ్యలో చదువు ఆపేసిన వారికి, వివిధ కారణాల వల్ల చదువుకు దూరమైన వారికి,మళ్లీ చదువుకోవాలనుకునే వారికి ఇది మంచి సువర్ణావకాశమని తెలిపారు.ఈ కార్యక్రమంలోఎంఈఓబాలయ్య, ప్రధానోపాధ్యాయులు హోతా ఆంజనేయులు, వీరవేణి, అంగన్వాడీ సూపర్వైజర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




చదువు నిలిపివేసిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# బయ్యారం అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించిన వేములపల్లి వెంకటప్పయ్య.

ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026



బయ్యారం ప్రాంత విద్యాభివృద్ధితో పాటు ప్రజల అభివృద్ధిలో వేములపల్లి వెంకటప్పయ్య పోషించిన పాత్ర అద్వితీయమైనదని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. వెంకటప్పయ్య గారి 11వ వర్ధంతి సందర్భంగా బయ్యారం న్యూ డెమోక్రసీ పార్టీ శ్రేణులు స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐలయ్య ప్రసంగిస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విద్యా వైద్యం రంగాలలో బయ్యారాన్ని ముందువరుసలో నిలపడంలో వెంకటప్పయ్య విశేషమైన కృషి చేశారని, మండలంలోని అన్ని పార్టీలను కలుపుకొని జిల్లాలో అన్ని మండలాల కంటే ముందు ప్రభుత్వ జూనియర్ కళాశాలను బయ్యారానికి సాధించడంలో వెంకటప్పయ్య కృషి ప్రధానమైనదని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న వెంకటప్పయ్య తుది శ్వాస దాకా ఆదర్శ విప్లవ కమ్యూనిస్టుగా జీవితం కొనసాగించారని, ఎంపీటీసీగా, సొసైటీ డైరెక్టర్ గా గెలిచి రైతు కూలీలకు సేవలు అందించారని కొనియాడారు. విప్లవోద్యమం ఆటుపోట్లకు గురైనప్పుడు ఆయన ప్రజలకు ఆత్మవిశ్వాసం కల్పిస్తూ వారి వెంట దృఢంగా నిలబడ్డారని అన్నారు. పాలకవర్గాల తోకలు పట్టుకొని వెళితే ప్రజల అభివృద్ధి సాధ్యం కాదని ప్రజా పోరాటాల ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని దానికి వెంకటప్పయ్య జీవితమే ఉదాహరణ అని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వేములపల్లిచూపించినమార్గంలోయువతపయనించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాసంఘాల నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, మోకాల మురళీకృష్ణ, మాదంశెట్టి నాగేశ్వరరావు, రామగిరి బిక్షం, ఊకే పద్మ, తుడుం వీరభద్రం, నేతగానిరాకేష్,ఏపూరివీరభద్రం,కొదుమూరినాగేశ్వరరావు, యాకూబ్ పాషా, బొల్లం సోమక్క తదితరులు పాల్గొన్నారు.

# వేంపెంటలో ప్రభుత్వం రెండేళ్ల పాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త.జయసూర్య

ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026



పాములపాడు మండలంలోని,వేంపెంట గ్రామంలో "రెండేళ్ల నమ్మకంఅభివృద్ధిసంక్షేమం" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కూటమి ప్రభుత్వం డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొని, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య ప్రభుత్వ అధికారులు, నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి తెలుపుతూ, కరపత్రాలు ఇచ్చి, అవగాహన కల్పించడం జరిగింది.

ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నియోజవర్గ అబ్జర్వర్ వెంకటశివుడు యాదవ్, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ, సొసైటీల చైర్మన్లు లక్ష్మీకాంతరెడ్డి, వాడాల జనార్దన్ రెడ్డి, టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడ్, మాజీ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, నాయకులు చెల్లె.హరినాధ రెడ్డి, బండ్లమూరి వెంకటేశ్వరరావు, టిడిపి కల్చరల్ మండల అధ్యక్షుడు భావన వినోద్ కుమార్, తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్.కరీం బాషా, రుద్రవరం రాచపుడి.సురేష్, జూటూరు నాయిని మధు, తహసిల్దార్ జి.సుభద్రమ్మ, ఇన్చార్జి ఎంపీడీవో & ఈఓఆర్డి సులోచన, విబిజి రాంజీ ఏపీవో బి.జయంతి, జెఈ- సువర్చల, ఆర్ఐ డి.ఖాజాబీ, అగ్రికల్చర్ ఏవో ఎం.వెంకట మహేశ్వర్ రెడ్డి, ఐకెపి ఏపిఎం-ఏ.ఉమామహేశ్వరి, ఏఎస్ఐ జోసెఫ్, ఐసిడిఎస్ సూపర్వైజర్, వేంపెంట టీడీపీ గ్రామ నాయకులు ఎంపీటీసీ బోనాల నాగలక్ష్మమ్మ, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ (డీసీ)ఆల్ఫ్రెడ్, బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్, బీసీ సెల్ మండల సెక్రటరీ మల్లికార్జున నాయుడు, మాజీ ఉప సర్పంచ్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, యువరాజు, నెంబర్ లక్ష్మన్న, చిన్న స్వామి ఆచారి, వేమా రెడ్డి, జనసేన శేషు, సోమాని నాయక్, బోనాల భాస్కర్, రత్నాకర్, నారాయణ, గోకారి, నులక చంద్ర, శేషరెడ్డి, బాబు రావు, హరికృష్ణ నాయక్, సుబ్బారావు, ఎర్రసాని రాము, తాటిపాటి నాయుడు, శ్యామా రాజు, శ్రీధర్, నాగరాజు, జీవన్న,ప్రసాద్, నాగేశ్వర్ నాయక్, బాలాజీ, సుబ్బారాయుడు, శీలం శ్రీనివాసులు, సురేష్, జయన్న, మొగిలి శ్రీను, పెద్ద రాజయ్య, రామయ్య, ఆదిరెడ్డి, లెనిన్ బాబు, బాలస్వామి, చంద్రశేఖర్ గౌడ్, శంకరాములు నాయక్, సోముల నాయక్, ఇస్కాల ఏర్వ.నాగలక్ష్మి రెడ్డి, లింగస్వామి, చెలిమిల్ల మాజీ సర్పంచ్ ఆదినారాయణ, లింగాల మాజీ సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, పగిడ్యాల మండల కన్వీనర్ పలచాని మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఎ రవీంద్ర, సోషల్ మీడియా ప్రతినిధి ప్రవీణ్, ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కోటి కాంతుల నడుమ శ్రీ వేంకటేశ్వరుని ఊంజల్ సేవ..

ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026

భూ సమేత శ్రీ వేంకటేశ్వరాలయ ప్రాంగణంలోని అద్దాల మండపంలో కోటి కాంతులను ప్రసరించే దీపాల నడుమ స్వామివార్ల ఉత్సవ మూర్తులకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛరణ నడుమ ఊంజల్ సేవను వైభవోపేతంగా చేపట్టారు. అనంతరం ప్రత్యేక పూజల్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు. ఆలయ నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ



భాస్కరమ్మ దంపతులు తదితరులు ఉన్నారు.

# వివాహ నిశ్చితార్ధ వేడుకకు హాజరైన.




ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026

దీపక్ మాధవి దంపతుల ఆహ్వానం మేరకు, కొండాపూర్‌లోని మాయా ఫంక్షన్ హాల్‌లో జరిగిన అక్షయ్అదితి వివాహ నిశ్చితార్ధ వేడుకకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సతీమణి వాసంతి హాజరయ్యారు.ఈ సందర్భంగా కాబోయే వధూవరులు అక్షయ్, అదితిలను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ సజ్జానర్ దంపతులు, విఘ్నేశ్వర్ రెడ్డి , సింగిరెడ్డి ప్రత్యూష ,కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# సన్నారకాలు వరి సాగు చేసే రైతులకు సమాచారం.




ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026

సన్నపు రకాల వరి సాగు చేసే రైతులకు ప్రభుత్వం ముఖ్య సూచనలు చేసింది. ఈ నిబంధనలు సన్నపు రకాల వారి సాగు చేసే రైతులు పాటించాలని మండలం వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ ఖరీఫ్ లో 2026 ప్రభుత్వం సూచించిన 7(ఏడు) వరి రకాలకు క్వింటాల్ 500రూ. బోనస్ ఇవ్వడం జరుగుతుంది. రైతులు ఎక్కడైతే వరి విత్తనాలు కొనుగోలు చేశారు ఆ సీడ్ డీలర్ వద్ద మీ యొక్క వివరాలను నమోదు చేసుకోగలరు. నమోదు చేసుకున్న వారికి బోనస్ ఉండును. కావున రైతులు గమనించగలరు రైతులు వెళ్లేటప్పుడు పట్టా జిరాక్స్, ఆధార్ జిరాక్స్, ఫోన్ తీసుకొని వెళ్లి వివరాలను నమోదు చేసుకోవాలి. విత్తనాల కొనుగోలు రసీదు తదితర వివరాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సన్నపు రకాల్లో బి పి టి 5204, ఆర్ ఎన్ఆర్15048, కే ఎన్ ఎం1638, జైశ్రీరామ్, హెచ్ ఎం టి సోనా,వరంగల్-44(WGL-44),కేఎన్ ఎమ్-7715 రకాలకు వర్తిస్తాయి. రైతులు తేదీ: 10-09-2026 లోపు విత్తనాల డీలర్ వద్ద తమ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి. కావున చివరి వరకు వేచి ఉండకుండా సమీప వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి ఆన్లైన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని అని సొంత విత్తనం అయితే AEO దగ్గరికి వెళ్లి "రైతు ధ్రువీకరణ పత్రం" ఇవ్వాలి వ్యవసాయ శాఖ వేల్పూర్.

# జగిత్యాల రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్




ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026

జగిత్యాల రూరల్ మండలం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు.

ప్రజల నుండి అందుతున్న వినతులు, ఫిర్యాదుల స్వీకరణ విధానాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉదేశ్యం తో గత వారం నుండి మండల స్థాయిలో ప్రజా వాణి కార్యక్రమాలు ప్రారంభించింది.

ఈ నేపథ్యంలో ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సానుభూతితో విని, శాఖల వారీగా సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం ప్రజా సమస్యల




పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు న్యాయం చేకూరేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపిడివో రమా దేవి, తహసీల్దార్ హకీమ్, సంబంధిత అధికారులు, కార్యాలయ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

ట్రై నెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
మంగళవారం ,ఆగస్టు ,25, 2026
www.trinetnews.com

# గౌడ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా దేశగాని కుమార్ గౌడ్

ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026

గౌడ సహకార పరపతి సంఘం నూతన అధ్యక్షునిగా దేశగాని కుమార్ గౌడ్ ఎన్నికయ్యారు.అని గోపా జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ తెలిపారు.

సోమవారం డివిజన్ కేంద్రంలో గౌడ సహకార పరపతి సంఘం 22వ వార్షిక సమావేశం దీకొండ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత న రాయి పెల్లి యాకయ్య గౌడ్ సమన్వయకర్త గా నిర్వహించారు.

ఈ సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు. సంఘ ప్రధాన కార్యదర్శిగా పులి ముత్తి లింగం గౌడ్, కోశాధికారిగా బాలగాని నర్సయ్య గౌడ్, లను గౌరవాధ్యక్షుడిగా మోడెం వెంకన్న గౌడ్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా తాళ్ల పెల్లి బిక్షం గౌడ్, పెరుమాళ్ళ వెంకన్న గౌడ్, కార్యదర్శులుగా బండారి ఎల్ల గౌడ్, చిరగాని రమేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా రావుల సదానందం గౌడ్, తాళ్ళపెల్లి నాగయ్య గౌడ్,గుండ్ల అనిల్ ఎన్నికయ్యారు.

నూతన అధ్యక్షుడు కుమార్ గౌడ్ మాట్లాడుతూ.

గౌడ కులస్తులకు బీసీ రుణాల్లో ప్రాధాన్యత కల్పించాలని, గౌడ కులస్తులకు ప్రత్యేక పథకాలు ప్రకటించాలన్నారు.

గీతా పారిశ్రామిక అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసి రూ.



వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. వృద్ధులైన గీత కార్మికులకు ఐదు వేలు పెన్షన్ ఇవ్వాలని, ఈత, తాటి చెట్లు ఎక్కేందుకు ఉపయోగపడే యంత్ర పరికరాలను రాయితీపై గీత కార్మికులకు అందించాలని కోరారు. అనుబంధ పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

రాబోయే 2 సంవత్సరాలలో అందరి సహకారంతో సంఘ పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు.


సంఘ ముఖ్య సలహాదారుడు గోపా మండల అధ్యక్షుడు రాయి పెల్లి యాకయ్య గౌడ్ విశిష్ట సేవా జ్యోతి" గురుదేవోభవ" కళా రత్న" గురుబ్రహ్మ వంటి జాతీయ"రాష్ట్ర అవార్డులు అందుకున్న సందర్భంగా మెమొంటో శాలువాతో ఘనంగా సన్మానించారు.

అదేవిధంగా గతంలో చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచి అమెరికాలో ఎమ్మెస్ చేస్తున్న కొండం సింధును,ఐఐటీ,ఎంటెక్ సీటు పొందిన గంగోత్రిని మరియు మెడిసిన్ లో సీటు పొందిన సాయి మన్విత ,సంకీర్తన, సంజీవనలతోపాటు ఐఐటి లో సీటు సంపాదించిన యశ్వంతులను శాలువా మెమెంటో తో సంఘ సభ్యులు అందరూ ఘనంగా సత్కరించారు.

నూతన కమిటీ నియామకానికి సహకరించిన పరపతి సంఘం ప్రతినిధులకు శ్రీనివాస్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధాన కార్యదర్శి జలగం శ్రీనివాస్ గౌడ్,గోపా జిల్లా ఉపాధ్యక్షుడు పెరుమాళ్ళ రమేష్ గౌడ్ గౌడ్,తండా,రామస్వామి గౌస్,కొయ్యడ కుమారస్వామి గౌడ రమేష్ గౌడ్, కొండం జనార్దన్ గౌడ్ నానం రత్నశేఖర్ గౌడ్ బండారి ఎల్లా గౌడ్ మోడం వెంకన్న గౌడ్ సోమ నరసయ్య గౌడ్ నగేష్ గౌడ్ , అనేపురం వెంకన్న గౌడ్,దేవేందర్ గౌడ్,గునిగంటి శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు.. కీలక సూచనలు చేసిన డీటీఓ శంకర్ నాయక్



ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026

తొర్రూరు (ఆగస్టు 24)పట్టణంలో ప్రైవేట్ పాఠశాలల బస్సు యజమానులు, డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల బస్సులు నడిపే డ్రైవర్లు రవాణా నిబంధనలు పాటిస్తూ విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని డీటీఓ శంకర్ నాయక్ సూచించారు.

ఇటీవల చోటుచేసుకున్న పాఠశాల బస్సు ప్రమాదాల నేపథ్యంలో జిల్లా రవాణా శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవల జరిగిన సెయింట్ పాల్



హైస్కూల్ బస్సు ప్రమాద ఘటన స్థలాన్ని డీటీఓ శంకర్ నాయక్ స్వయంగా పరిశీలించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించి, డ్రైవర్లు అప్రమత్తంగా వాహనాలను నడపాల్సిన అవసరాన్ని వివరించారు.

ఈ సందర్భంగా పాఠశాల బస్సుల ఫిట్‌నెస్, డ్రైవర్ల నైపుణ్యం, వేగ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, విద్యార్థుల భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా మారే అవకాశం ఉన్నందునడ్రైవర్లుబాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

డీటీఓ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. కనీసం ఐదేళ్ల డ్రైవింగ్ అనుభవం ఉన్న వారినే పాఠశాల బస్సు డ్రైవర్లుగా నియమించుకోవాలని, 60 సంవత్సరాలు దాటినవారినిస్కూల్ బస్సు డ్రైవర్లుగా నియమించరాదని పాఠశాల యాజమాన్యాలకు సూచించారు. డ్రైవర్లు వాహనం నడుపుతున్న సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడకూడదని, మద్యం సేవించి వాహనం నడపరాదని, ఓవర్‌లోడ్‌కు పాల్పడకూడదని స్పష్టం చేశారు.

ప్రయాణ పరిస్థితులకు అనుగుణంగా ఇండికేటర్లను వినియోగిస్తూ వాహనాలను నడపాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులను బస్సులో ఎక్కించుకునే ముందు డ్రైవర్లు బ్రేకులు సక్రమంగా పనిచేస్తున్నాయా, టైర్లలో తగినంత గాలి ఉందా, వాహనం సురక్షితంగా ఉందా అనే అంశాలను తప్పనిసరిగా తనిఖీ చేసిన అనంతరం మాత్రమే విద్యార్థులను ఎక్కించుకోవాలని సూచించారు.

పాఠశాల యాజమాన్యాలు బస్సుల నిర్వహణతో పాటు డ్రైవర్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని డీటీఓ సూచించారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వరాదని, రోడ్డు భద్రతా నిబంధనలను ఉల్లంఘించే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంవీఐ వెంకట్‌రెడ్డి, ఎంఈఓ బుచ్చయ్య, మండల ట్రాస్మా అధ్యక్షులు నరేష్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు, స్కూల్ బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఎల్వాట్ సర్పంచ్ సంతోష్ మురళీధర్ పాటిల్ కదం కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణరావు పటేల్

ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026

తానూర్ మండలం ఎల్వాట్ గ్రామ సర్పంచ్ మురళీధర్ పాటిల్ కదం (నానా) కుమారుడు సంతోష్ ఇటీవల తీవ్ర అనారోగ్యంతో అకాల మరణం చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు భోస్లే నారాయణరావు పటేల్ ఈరోజు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సంతోష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన అనంతరం, వారి తల్లిదండ్రులు, భార్య, పిల్లలు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

సంతోష్ మరణం చాలా బాధాకరం. చిన్న వయసులోనే గ్రామ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన వ్యక్తి. వారి



కుటుంబానికి ఇది తీరని లోటు. మీరు మనోధైర్యం కోల్పోవద్దు. కష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ, నేను ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాము. మీకు ఎటువంటి సహాయం కావాలన్నా నిస్సంకోచంగా చెప్పండి అని హామీ ఇచ్చారు.

**ఈ పరామర్శ కార్యక్రమంలో...**

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ చంద్రే. సీనియర్ నాయకులు శ్యామ్ రావు పాటిల్ , భోజరాం పాటిల్ , తానూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పుండ్లిక్ అన్న నాయకులు .చంద్రకాంత్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాయినాథ్ .ఆటల్ దేవదాస్ , శెట్టి పాటిల్ , షేక్ సాజిద్ , పాండురంగ్ పాటిల్, హన్మంత్ పాటిల్, మాధవ్ రావు పాటిల్ , లక్ష్మణ్ పాటిల్ .యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు మరియు గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏపీఆర్‌జేసీ లోపరిశుభ్రతా కార్యక్రమం

ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026

ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల నాగార్జునసాగర్‌లో ప్రిన్సిపాల్ డా. ఎం. హేమాంబర రెడ్డి ఆధ్వర్యంలో, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ సమన్వయంతో సోమవారం కళాశాల ప్రాంగణంలో విస్తృత పరిశుభ్రతా కార్యక్రమం, ప్రతిజ్ఞా కార్యక్రమం, పారిశుద్ధ్య సిబ్బందికి అభినందనల కార్యక్రమాలు నిర్వహించారు.

కళాశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాల భాగంగా ఎన్ ఎస్ ఎస్ యూనిట్‌తో పాటు అందరూ బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, పారిశుద్ధ్య సిబ్బంది కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, బాధ్యతాయుతమైన వ్యర్థాల నిర్వహణపై ప్రతిజ్ఞ చేశారు. పారిశుద్ధ్య సిబ్బందిని సత్కరించారు.

ఈ ప్రతిజ్ఞను నెట్‌జీరో లక్ష్యంలో భాగంగా నిర్వహిస్తున్న ఎస్ ఏ, ఎస్ ఏ కార్యకలాపాల్లో ఒకటిగా



చేపట్టారు. పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల తగ్గింపు, పరిశుభ్రమైన క్యాంపస్ స్థిరమైన జీవన విధానంపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిలిచింది.

అనంతరం విద్యార్థులు కళాశాల ప్రాంగణంలోని వివిధ ప్రాంతాల్లో పరిశుభ్రతా కార్యక్రమాన్ని నిర్వహించి, చెత్తాచెదారం మరియు ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. సేకరించిన వ్యర్థాలను వేర్వేరు డస్ట్‌బిన్‌లలో వేసి, వ్యర్థాల విభజన మరియు సరైన నిర్వహణపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కళాశాల పరిశుభ్రతను నిరంతరం కాపాడటంలో కీలకపాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించి, వారి సేవలను గుర్తించారు. విద్యార్థులు, సిబ్బంది మరియు పారిశుద్ధ్య సిబ్బంది సమన్వయంతోనే పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన క్యాంపస్ సాధ్యమవుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

ప్రిన్సిపాల్ డా. ఎం. హేమాంబర రెడ్డి మాట్లాడుతూ, నెట్‌జీరో లక్ష్య సాధనలో భాగంగా ఇటువంటి పర్యావరణ, పరిశుభ్రత మరియు అవగాహన కార్యక్రమాలను ప్రతి నెలా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి పరిశుభ్రతను తన బాధ్యతగా భావించి, కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. "పరిశుభ్రమైన క్యాంపస్ పచ్చని క్యాంపస్, నెట్‌జీరో వైపు అడుగులు" అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్, బోధనా మరియు బోధనేతర సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికి దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు... ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ..

ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026

అర్హులైన వారందరికీ దశల వారిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే పవార్ రామరావ్ గారు తెలియజేశారు. కుంటాల మండల కేంద్రంలోని రైతు వేదికలో 73 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు అందజేసిన సందర్భంగా మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల పాటు పేద ప్రజలకుజ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాక ఇబ్బందులు పడ్డారని, ముధోల్ నియోజకవర్గంలో మొదటి దశలో 3,500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ప్రస్తుతం రెండో విడతలో మరో 2500 ఇండ్లు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం గ్రామాల్లో రేకుల షెడ్లు,గుడిసెలో ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని ప్రస్తుతం వారికి ఇండ్లు మంజూరు అవుతాయని చెప్పారు. ఎల్ టూ లిస్టులో ఉన్నవారిని ఎల్ వన్ లోకి మార్చుకోవచ్చని పంచాయతీ కార్యదర్శికి తమ వివరాలు అందజేయాలని చెప్పారు. ప్రతి పేద వాడు



ఇల్లు నిర్మించుకునేలా తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఇందిరమ్మ ఇండ్లు మంజులవుతున్నాయన్న విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో అధికారులు, సర్పంచ్ లు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఖేలో ఇండియా ఆర్చరీ సెంటర్ లో పనిచేయుటకు అర్హత కలిగిన కోచ్ ల నుండి దరఖాస్తులు ఆహ్వానం.



ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026

కేంద్రంలో ఖేలో ఇండియా సెంటర్ (ఆర్చరీ) లో పనిచేయుటకు అర్హత మరియు అనుభవం ఉన్న ఆర్చరీ కోచ్ (విలువిద్య శిక్షకులు) నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి డాక్టర్ ఓలేటి జ్యోతి సోమవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్చరీ (విలువిద్య) క్రీడలో జాతీయ లేదా అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించి ఉండాలని అన్నారు. సంబంధిత క్రీడలో కోచింగ్ డిప్లొమా లేదా సర్టిఫికేట్ కోర్సు పూర్తి చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అన్నారు. క్రీడాకారులకు ప్రామాణికమైన శిక్షణ ఇవ్వగల సామర్థ్యం మరియు అనుభవం ఉండాలని అన్నారు.

ఆసక్తి మరియు తగిన అర్హతలు ఉన్న అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా, విద్యార్హతలు, క్రీడా ప్రాతినిధ్య సర్టిఫికెట్లు మరియు అనుభవ ధృవీకరణ పత్రాల జిరాక్సు .27. తేదీ సాయంత్రం 5 గంటలలోపు జిల్లా కలెక్టరేట్ లోని రూం.నెం.16 నందు గల జిల్లా యువజన మరియు క్రీడల శాఖ కార్యాలయంలో నేరుగా సమర్పించవలెనని అన్నారు. పూర్తి వివరాలకు కార్యాలయ పనివేళల్లో సంప్రదించగలరని అన్నారు.

# ప్రజావాణి వినతుల పరిష్కారానికి ప్రాధాన్యత: రెవెన్యు అదనపు కలెక్టర్ కె అనిల్ కుమార్

ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026



కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కె. అనిల్ కుమార్, ఇన్చార్జి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల ఇంచార్జ్) పురుషోత్తం, జిల్లా రెవెన్యూ అధికారిని నాగలక్ష్మి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, లు ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు.

జిల్లాలోని వివిధ మండలాల నుండి విచ్చేసిన బాధితులు, రైతులు, గ్రామస్తులు వినతులను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

భూ సమస్యలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, సర్వే, ధరణి సవరణలకు సంబంధించిన వినతులు అధికంగా వచ్చాయి. గ్రామ పంచాయతీ, పురపాలక, పింఛన్లు, ఉపాధి హామీ మరియు ఇతర సంక్షేమ పథకాలకు సంబంధించిన వినతులు నమోదు అయ్యాయి.

కురవి మండలం నారాయణపురం గ్రామ శివారు దారావత్ తండ కు చెందిన ధరావత్ రవి రికార్డు పరంగా తన భూమి పట్టా చేసి ఇవ్వగలరని కోరారు.

గూడూరు మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు కు సంబందించిన డబ్బులు త్వరగా ఇప్పించాలని కోరారు.

ప్రజావాణికి వచ్చిన ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యత కలిగినదిగా భావించి, సంబంధిత శాఖాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలలో సోమవారం రోజు నిర్వహించిన ప్రజవాణి కార్యక్రమంలో ( 178 ) దరఖాస్తులు వచ్చిన వినతులను వివిధ శాఖల అధికారులకు పరిష్కారం కొరకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూకరాజు కుటుంబ ఘటనపై సమగ్ర విచారణ జరపాలి



సీఐ నసీర్ బేగ్ కు వినతి పత్రం అందజేస్తున్న బీజేపీ నేతలు క్రాంతి కుమార్..

ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026

నూకరాజు కుటుంబానికి సంబంధించిన విషాదకర ఘటనపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ, బీజేపీ మాచర్ల పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు మాచర్ల పట్టణ సీఐ నజీర్ బేగ్‌కు వినతి పత్రంను సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్లో అందజేశారు. ఘటనకు సంబంధించి ఆర్థిక మోసం, బ్లాక్‌మెయిల్, బెదిరింపులు, ఆర్థిక వేధింపులు, మత మార్పిడికి ఒత్తిడి వంటి ఆరోపణలపై దర్యాప్తు చేయాలని కోరారు. ఘటన వెనుక ఇతరుల ప్రమేయం లేదా కుట్ర ఉందా అనే కోణంలోనూ విచారణ జరిపి, ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బొగ్గవరపు మస్తాన్రావు, పోకూరి కాశీపతి, ఏచూరి సురేష్, గోపవరపు చెన్నకేశవ, రమావత్ శివ కోటయ్య నాయక్, వరకవి నాగరాజు, బైరం రాజశేఖర్, పసుమర్తి అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# పురాతన ఆలయాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం..యూవ నేత గౌతమ్

ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026



మాచర్ల నియోజకవర్గ పరిధిలో పల్నాడు ప్రాచీన చరిత్రకు ఆనవాళ్లుగా విరాజిల్లుతున్న పురాతన ఆలయాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయులు, టీడీపీ యువ నాయకులు గౌతమ్ జూలకంటి చెప్పారు. సోమవారం మండల పరిధిలోని లోయపల్లి గ్రామంలో పర్యటించిన ఆయన, గ్రామ సివారులో కొలువుదీరిన స్వయంభూ శ్రీ బాల త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు అనంతరం స్థానికులతో గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్వామి వారి ఆలయానికి రోడ్డు మార్గం ఇబ్బందిగా ఉందని గ్రామస్తులు గౌతమ్ దృష్టికి తీసుకొచ్చారు. 800 ఏళ్ల ఘన చరిత్ర ఉన్న ఈ ఆలయం నల్లమల ఫారెస్ట్ లో ఉన్నందున, ఆటవిశాఖ అనుమతులు రోడ్డు నిర్మాణానికి అడ్డుగా మారాయని స్థానికులు వాపోయ్యారు. కనీసం గ్రావెల రోడ్డుకైనా అనుమతులు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వారి వినతులపై స్పందించిన గౌతమ్.. తప్పనిసరిగా ఆలయానికి పోవు రోడ్డు మార్గం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కళ్లం రామాంజి రెడ్డి, ముండ్లమూరి కోటయ్య, గంట కృష్ణమూర్తి, ముప్పాళ్ల శ్రీనివాసరావు, ముప్పాళ్ల బాలయ్య, రామారావు, నరసయ్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

మంగళవారం ,ఆగస్టు ,25, 2026

www.trinetnews.com

# రాయికల్ నవదుర్గ సేవ సమితి అధ్యక్షునిగా శ్రీరాముల సాయికిరణ్ ప్రధాన కార్యదర్శి బుర్ల గోపి నూతన కమిటీ ఎన్నిక

ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026



జగిత్యాల జిల్లా కురాయికల్ పట్టణ నవదుర్గ సేవ సమితి 25వ ( సిల్వర్ జూబ్లీ) ఉత్సవ నూతన కమిటీ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది నవదుర్గ సేవ సమితి అధ్యక్షుడుగా శ్రీరాములు సాయికిరణ్, ఉపాధ్యక్షులుగా గొల్లవత్తిని కృష్ణభరత్, ప్రధాన కార్యదర్శి భూర్ల గోపి, కోశాధికారి మోర చైతన్య, ప్రచార కార్యదర్శి మ్యాకల భాను సంయుక్త కార్యదర్శులుగా జోపువార్ మధు,మానాల రాము, సంయుక్త కోశాధికారులు అనుమల్ల సాయికృష్ణ,గట్టు నవీన్, సంయుక్త ప్రచార కార్యదర్శులు,ఆకు నర్సయ్య,రేగొండ వంశీకృష్ణ,నరంశెట్టి మనోజ్,కట్టెకొల రాజుకుమార్,సుంటిగికర్ భరత్,వాసం ఫణిదర్ ఎన్నుకున్నారు కార్యవర్గ సభ్యులుగా ,సిరిపురం రవి,సంగ రాము,వాసం అరుణ్,తోట అన్వేష్,రాడం ధనుంజజయ్, గౌరవ సలహాదారులు గట్టు వినయ్,ముంజ సుజిత్,మాచర్ల మారుతి,బొమ్మకంటి నవీన్,ఎలిగేటి ఆనంద్,సాంబార్ శ్రీధర్,సాంబార్ రంజిత్,రాచకొండ సురేష్,అంకం శ్రీకర్ లు మరియు కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ ఈ సంవత్సరం సిల్వర్ జూబ్లీ కావున 25 వ సంవత్సర నవరాత్రులలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాలు అన్నీ కూడా అంగరంగ వైభవంగా నిర్వహించాలని నూతన కమిటీ నిర్ణయించింది.

# భైంసా మండలంలో ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం.. హస్గుల్ గ్రామంలో ఘనంగా భూమి పూజ



ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026

భైంసా మండలం హస్గుల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా

లబ్ధిదారురాలు షిందే వర్ష బాయి ఇంటి నిర్మాణానికి సోమవారంఘనంగా భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ కదం ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంటి నిర్మాణానికి మొగ్గ వేసి, కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారురాలికి శుభాకాంక్షలు తెలిపి, స్వీట్లు పంచారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా సర్పంచ్ ఝాన్సీ రాణి మాట్లాడుతూ.**

రాష్ట్రంలో ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని అన్నారు. ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోంది. భైంసా మండలంలోని హస్గుల్ గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేరాలి – ఇదే మా లక్ష్యం.అని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న 5 లక్షల రూపాయలతో నాణ్యమైన ఇంటిని నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. గ్రామంలో మిగిలిన లబ్ధిదారులు కూడా త్వరగా ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించాలని కోరారు.

# మానవత్వం చాటుకున్న ఎన్ఆర్పీ అగ్రహారం పూర్వ విద్యార్థులు - చిన్నారికి రూ.13 వేలు విరాళం

ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026



తలసేమియా వ్యాధితో బాధపడుతున్న మక్కా లిఖిత మంజు ప్రియకు వచ్చే నెల 10వ తేదీలోపు వైద్యం అందించాలని, లేనిపక్షంలో పరిస్థితి విషమిస్తుందని వైద్యులు తెలిపిన నేపథ్యంలో ఆ చిన్నారిని ఆదుకోవడానికి పలువురు ముందుకు వస్తున్నారు. ఉండి పెదవంచం సెంటర్ వద్ద హెల్పింగ్ హాండ్స్ యువ సాయిరాం ఆధ్వర్యంలో విరాళాలు సేకరిస్తుండగా ఎన్ఆర్పీ అగ్రహారం 2003-04 పదవ తరగతి పూర్వ విద్యార్థులు మానవత్వం చాటుకున్నారు. జామి శ్రీను, ఉండి శ్రీను, కోలా హరి, ఈదుపల్లి గోవర్ధన్, దాసరి రంగ తదితరులు తమ మిత్ర బృందం తరఫున రూ.13 వేల విరాళాన్ని అందజేశారు. ఎక్కడో తెలియని ప్రాంతాల వారికి కూడా సహాయం చేస్తున్నామని, లిఖిత మంజు ప్రియ మన ప్రాంత బిడ్డ కాబట్టి ఆదుకోవడం మనందరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. మిగిలిన వారు కూడా ఆర్థికంగా సహకరించి చిన్నారి ప్రాణాలను కాపాడాలని కోరారు. వారి సేవా స్ఫూర్తి పలువురికి ఆదర్శంగా నిలిచింది.

# అత్తాపూర్లో జగిత్యాల మైనార్టీల వివాహ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026

హైదరాబాద్ అత్తాపూర్ ఎమ్ క్యూ పాలస్ లో జరిగిన జగిత్యాల పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బద్రు ద్దీన్ వాల్ల మనుమాల పెండ్లి కి హాజరై శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వెంట జగిత్యాల పట్టణ మైనార్టీ నాయకులు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా గిద్దలూరు ఏరియా ఆసుపత్రిలో నల్లబ్యాడ్జీలతో నిరసన

ఆగస్టు 24 వార్తాలోకం న్యూస్ ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రతినిధి శంకర్



రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు కాంట్రాక్టు ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు మద్దతుగా గిద్దలూరు ఏరియా ఆసుపత్రిలో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమం ఆగస్టు 24 నుంచి 27వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు, డిమాండ్లకు మద్దతు తెలుపుతూ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయనున్నారు.

ఈ సందర్భంగా కాంట్రాక్టు ఉద్యోగులు తమ షరతులతో కూడిన వినతిపత్రాన్ని గిద్దలూరు ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ కడప రమణారెడ్డి కి అందజేశారు. కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ లు ల్యాబ్ టెక్నీషియన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్లకు నోటీసుల పంపిణీలో 100 శాతం లక్ష్యం సాధించిన బి ఎల్ ఓ లకు సన్మానం

ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026

చిగురుమామిడి గ్రామపంచాయతీ పరిధిలో ఓటర్ల జాబితాలోని ఓటర్లకు నోటీసుల పంపిణీ ప్రక్రియను ఎలాంటి నోటీసులు పెండింగ్ లేకుండా 100 శాతం పూర్తి చేసిన సందర్భంగా బి ఎల్ ఓ లను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ లు గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్, ఉప సర్పంచ్ విజయలక్ష్మి రాజు, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రమేష్లు శాలువాలతో సన్మానించి అభినందించారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ..

ఓటర్ల జాబితా సంబంధిత ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించి, నోటీసుల పంపిణీని 100 శాతం పూర్తి చేసిన బి ఎల్ ఓ ల సేవలను అభినందించారు.

ప్రభుత్వ ఎన్నికల ప్రక్రియలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరిన పోలుకొండ నూతన వంతెన మూడునాళ్ళ ముచ్చటగా మారిన ముచ్చట గా వంతెన నిర్మాణం







ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026

కాంట్రాక్టర్ స్వార్థం అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. మండలంలోని పోలుకొండ గ్రామంలోని చంద్రయ్య కాలువపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. 75 సంవత్సరాల క్రితం చంద్రయ్య కాలువపై గ్రామ మాజీ సర్పంచ్ పర్వతనేని బసవ శంకరరావు కృషి రైతుల సౌజన్యంతో వంతెన రెగ్యులేటర్ నిర్మించారు. రెగ్యులేటర్ నిర్మాణం వలన పరిసర ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యంతో పాటు చుట్టుపక్కల వేలాది ఎకరాలకు సాగునీరు సైతం అందుతుంది. రెగ్యులేటర్ పాతది కావడంతో గ్రామంలోని ఆర్.సి.యం చర్చి ఎదురుగా కాలువపై ఐదేళ్ల క్రితం నూతన వంతెన నిర్మాణం చేపట్టారు. సుమారు మూడు కోట్ల వ్యయంతో నిర్మించిన వంతెన పట్టుమని 5 ఏళ్ళు కాకుండానే శిథిలావస్థకు చేరింది. వంతెన స్లాబ్ శిథిలమై పెచ్చులు పట్టు మన 5 ఏళ్ళు కాకుండా వంతెన శిథిలావస్థకు చేరడంపై గ్రామస్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల క్రితం నిర్మించిన వంతెన ఇప్పటికీ సురక్షితంగా ఉంది. నూతనంగా నిర్మించిన వంతెన నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలకుతిలోదకాలు ఇచ్చి నిర్మించడం వలన వంతెన నిర్మాణం మూడు నెలల ముచ్చటగా మారిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన వంతెన నిర్మాణం పట్ల సంబంధిత అధికారులు స్పందించాలని గ్రామస్తులు పరిసర ప్రాంత ప్రజలు కోరుతున్నారు

# జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న వెన్నా ఇందిరా

ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026

ఒంగోలులోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జిల్లా చైర్మన్ బూచేపల్లి వెంకాయలు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.

ఈ సమావేశానికి ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పలు మండలాలకు చెందిన జెడ్పీటీసీలు హాజరయ్యారు.

ఈ సర్వసభ్య సమావేశంలో జిల్లాలోని అభివృద్ధి పనులు, గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు, ఉపాధి హామీ, తాగునీటి సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. ప్రతి మండలంలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని చైర్మన్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో తర్లుపాడు జెడ్పీటీసీ వెన్న ఇందిర పాల్గొని మండలంలోని సమస్యలను సభ దృష్టికి



తీసుకెళ్లారు. మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావించారు.

సమావేశం అనంతరం ఇటీవల శాసనమండలి డిప్యూటీ చైర్మన్ గా ఎన్నికైన ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ తూమాటి మాధవరావును జిల్లా చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆధ్వర్యంలో వెన్న ఇందిరా తో పాటు జెడ్పీటీసీలు ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించారు.



**ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ**

జిల్లా అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ తో పాటు ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పలువురు జెడ్పీటీసీలు,ఎంపీపీలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించి అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించిన మాలల జేఏసీ సంఘం

ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026

మార్కాపురం జిల్లా రాచర్ల మండలం రంగారెడ్డిపల్లె గ్రామంలో స్వర్ణ రాజశేఖర్, రాచర్ల మండల మాలల జేఏసీ అధ్యక్షుల కుమార్తె షారోన్ రోని వివాహం సందర్భంగా నూతన వధూవరులు షారోన్ రోనివినయ్ కుమార్లకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని ఘనంగా బహూకరించారు.

ఈ సందర్భంగా నూతన దంపతులు అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ వారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో



మార్కాపురం జిల్లా మాలల జేఏసీ, మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు గోపనబోయిన శామ్యూల్ రాజ్, మార్కాపురం జిల్లా ఆల్ ఇండియా షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాసులు, మాలల జేఏసీ జిల్లా గౌరవ సలహాదారు పరదేశి రాజశేఖర్, జిల్లా జాయింట్ సెక్రెటరీ పరదేశి శ్రీనివాసులు, గిద్దలూరు నియోజకవర్గ మాలల జేఏసీ అధ్యక్షులు శ్రీధర్ల రమేష్ బాబు, గిద్దలూరు మాలల జేఏసీ ఉపాధ్యక్షులు సిహెచ్. రాబర్ట్, గుల్ల ఓబులు, మెరుగ సురేష్,గుర్రాల శేఖర్, ఆకుమల్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఏఈ నూకరాజు కుటుంబ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్రంగా పరిశీలించాలి బీజేపీ జిల్లా అధ్యక్షులు పి.వి. కృష్ణారావు

ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026

ఏ ఈ నూకరాజు కుటుంబానికి సంబంధించిన విషాద ఘటనపై వెలువడుతున్న వివిధ ఆరోపణలు, అనుమానాల నేపథ్యంలో ఘటనకు సంబంధించిన అన్ని అంశాలను పోలీసు అధికారులు సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని భారతీయ జనతా పార్టీ మార్కాపురం జిల్లా అధ్యక్షులు పి.వి. కృష్ణారావు తెలిపారు.ఈ మేరకు సోమవారం మార్కాపురం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించి, ఘటనకు సంబంధించిన పలు అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లారు.ఘటనకు ముందు జరిగిన పరిణామాలు, సంబంధిత వ్యక్తుల మధ్య ఉన్న పరిచయాలు, ఫోన్ కాల్స్, సందేశాలు, సీసీటీవీ దృశ్యాలు, ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలించి పూర్తి వాస్తవాలను నిర్ధారించాలని పి.వి. కృష్ణారావు కోరారు. అలాగే ఈ వ్యవహారంలో “లవ్ జిహాద్” కోణంలో ఆరోపణలు



ఎందుకు వస్తున్నాయి, వాటిలో వాస్తవం ఎంతవరకు ఉంది అనే అంశాన్ని కూడా చట్టపరమైన పరిధిలో పోలీసులు పరిశీలించాలని తెలిపారు.

ఎవరిపైనా ముందస్తుగా ఆరోపణలు చేయడం తమ ఉద్దేశం కాదని, అయితే ఘటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిష్పక్షపాతంగా పరిశీలించడం ద్వారా వాస్తవాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సంబంధిత వ్యక్తుల పాత్ర, గతంలో ఏవైనా ఫిర్యాదులు లేదా వివాదాలు ఉన్నాయా, వాటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారనే అంశాలను కూడా అధికారులు పరిశీలించాలని తెలిపారు. ప్రభుత్వంలోఉన్నభారతీయజనతాపార్టీబాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, ప్రజలకు వాస్తవాలు తెలియజేసే విధంగా పోలీసు అధికారులు అన్ని అంశాలను చట్టప్రకారం పరిశీలిస్తారని భావిస్తున్నామని పి.వి. కృష్ణారావు అన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా, ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలు వెలుగులోకి వచ్చేలా పోలీసు శాఖ చేపట్టే చర్యలకు బీజేపీ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కాపురం, జిల్లా ప్రధాన కార్యదర్శులు లక్ష్మణ్ యాదవ్ మరియు అశోక్ రెడ్డి,టౌన్ అధ్యక్షులు ప్రవీణ్ రాష్ట్ర నాయకులు భాదరయ్య గౌడ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, జిల్లా కార్యదర్శులు వడ్డిపాటి వెంకటేష్ మరియు లక్ష్మి, యువ మోర్చా నాయకులు జి.వి. రెడ్డి, మల్లెల గోమ్స్ మరియు కమల్, ఆంజనేయులు రెడ్డి తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుమ్మలచెరువు గ్రామం రజక వీధిలో వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలి డా. షేక్ మహబూబ్ వలి

ట్రై నెట్ న్యూస్, 24 ,ఆగస్టు 2026

మార్కాపురం జిల్లా, తర్లుపాడు మండలం, తుమ్మలచెరువు గ్రామంలోని రజక వీధిలో నీటి ట్యాంకును ఏర్పాటు చేయాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత కి వినతి పత్రం అందజేశారు.గత కొన్ని నెలలుగా తుమ్మలచెరువు గ్రామంలోని రజక వీధిలో రింగులతో ఏర్పాటు చేసిన నీటి ట్యాంక్ రింగులు పగిలిపోయాయి. దీని వలన ఆ చుట్టుపక్కల ప్రాంతానికి చెందిన దాదాపు 50 కుటుంబాలకు పైగా రజకలు మరియు యాదవ సోదరులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రస్తుతం ఒక్క రింగుకే పరిమితమై బోరు వేయడం వల్ల, ఆ ఒక్క రింగు నిండి నీళ్లు వృధాగా బయటకు వెళ్ళిపోతున్నాయి. దాదాపు 50 కుటుంబాలు గత కొన్ని సంవత్సరాలుగా నీటి సమస్యతో అవస్థలు పడుతున్నాయి.



ఈ ట్యాంకు తుమ్మలచెరువు నుండి నాసర్ సాహెబ్ పల్లెకు, తుమ్మలచెరువు నుండి తర్లుపాడు రోడ్డుకు మధ్యలో ఉండగా, ప్రభుత్వ అధికారులు ఈ సమస్యను పట్టించుకోకపోవడం చాలా దురదృష్టకరం.మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జల్ జీవన్ మిషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టినప్పటికీ, ఈ రహదారి గుండా వెళ్లే మండల స్థాయి అధికారుల నుండి గ్రామ స్థాయి అధికారుల వరకు చూస్తూ చూడనట్టు వ్యవహరించడం బాధాకరం.కావున, తుమ్మలచెరువు రజక వీధిలో గతంలో చేదుడు బావి ఉన్న



గ్రామపంచాయతీ స్థలంలో ఒక నూతన నీటి ట్యాంకును మంజూరు చేసి, దాదాపు 50 కుటుంబాల నీటి సమస్యను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డాక్టర్ షేక్ మహబూబ్ వలి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బాబు, పఠాన్ రసూల్ ఖాన్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తుమ్మల చెరువు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా తొలగిస్తాం అని చెప్పడం రాజ్యాంగ విరుద్ధం

### చింతకుంట్ల వెంకన్న తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్

ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026



ప్రజాస్వామ్య వ్యవస్థలో నచ్చిన మతాన్ని అవలంబిస్తారు. హిందుత్వాన్ని మాత్రమే స్వీకరించాలి మిగతా మతాల పట్ల వక్రబుద్ధి చూపిస్తున్న మతతత్వ బిజెపి పార్టీ ఆలోచనను ధ్వంసం చేయాలన్నారు.భారతదేశం " భిన్నత్వంలో ఏకత్వం " మిగతా కులాల మతాల మీద లేని ఆంక్షలను దళిత క్రైస్తవుల మీద కుట్రపూరితంగా ఏర్పాటు చేయడం సమాజానికి మంచిది కాదని తెలిపారు.హిందుత్వ శక్తులు ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా వేదికలుగా రిజర్వేషన్ విధానాన్ని ప్రస్తావిస్తూ దళితులకు రిజర్వేషన్లు ఎందుకని ప్రశ్నిస్తున్నారు. ఓటు హక్కు, ఆయుధం పట్టే హక్కు మరియు విద్యను అభ్యసించే హక్కు ఆలయంలోకి ప్రవేశించే హక్కు లేకుండా చేసిన మనుధర్మం మీ వ్యక్తిత్వం కాదా నిశ్చన మెట్ల సమాజంలో మీ మొత్తం పనులను బడుగు బలహీన వర్గాలపై మోపి బడుగు బలహీన వర్గాలకు అవకాశం లేకుండా చేసిన వ్యక్తులు మీరు కాదా అని అన్నారు.సమానత్వాన్ని పద్ధతి ప్రకారం ఒక 20 సంవత్సరాలు అమలు చేస్తే ఎవరికి ఏ రిజర్వేషన్లు ఇవ్వాల్సిన అవసరం లేదు. స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఏ ప్రభుత్వాలు కూడా సమానత్వాన్ని పాటించలేదు .దాని ఫలితమే రిజర్వేషన్ల కొనసాగింపు భారత రాజ్యాంగాన్ని అనుసరించి కచ్చితంగా దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలి. లేనియెడల కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిపై దళిత బహుజనులు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం అని తెలిపారు.

## విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ




ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం మంజూరు చేసిన ఉచిత నోట్ పుస్తకాలను భెల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ జి. రవీందర్ మొత్తం 1680 మంది విద్యార్థులకు ఈ పుస్తకాలను అందజేశారు.

ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయాన్ని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకొని చదువులో ముందంజలో ఉండాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## మత్స్యశాఖ నూతన కమిటీ ఎన్నిక

ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026



తుంగతుర్తిలోనిగ్రామపంచాయతీకార్యాలయంలో నూతన మత్స్యశాఖ కమిటీని జిల్లా సహకార సంఘం కార్యాలయ అసిస్టెంట్ రిజిస్టర్ కె.పద్మజ అధ్యక్షతనసోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మత్స్యశాఖ అధ్యక్షుడిగా రెండోసారి కొండ లింగయ్య, ఉపాధ్యక్షుడిగా అంబటి బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా మామిడి నాగరాజులను మెంబర్లుగా మామిడి లింగయ్య, మామిడి నరేష్, దిండి ముత్యాలు కొండ వెంకన్న, సాధు వెంకన్న, అంబటిబుచ్చయ్యఏకగ్రీవంగాసొసైటీఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సభ్యులు, నాయకులు కొండ ఎల్లయ్య, కొండ రాజు, కొండా పరుశురాం, సుధాకర్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం- డిండి. ఎన్ హెచ్. 765 రోడ్డు పై ప్రమాదం



ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026,

డిండి మండల కేంద్రంలోని రోడ్డుపై కారు ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి లింగాల మండలం రాయవరానికి చెందిన అంగన్వాడీ టీచర్ లలిత అంత్రక్రియలకు కుటుంబ సభ్యులు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు రోడ్డు మార్గం మధ్యలో ప్రమాదం జరిగింది మృతురాలి కూతురు చంద్రకళ అల్లుడు నాగరాజు అక్కడికక్కడే ఇద్దరు మృతిచెందారు కొడుకు శ్రీకాంత్ తీవ్ర గాయాలు అవ్వగా హైదరాబాద్ కు తరలించి, పోలీసులు దర్యాప్తు చేపట్టారు

## ప్రజావాణికి 13 వినతులు.

ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026



మండల పరిషత్ కార్యాలయంలో సోమవారంనిర్వహించిన ప్రజావాణి కి 13 వినతులు వచ్చాయని అధికారులు తెలిపారు. రెవిన్యూ 9, విద్యుత్ శాఖ 3, ఆర్ అండ్ బి 1 వినదతులు అర్జీదారుల ద్వారా స్వీకరించామని తెలిపారు. వినతులను పరిశీలించి త్వరలోనే పరిష్కరిస్తామని మండల అభివృద్ధి అధికారి సుజాత, తాసిల్దార్ విజయలక్ష్మి తెలిపారు. అదేవిధంగా చింతపల్లి గ్రామంలో నెలకొన్న పలు సమస్యలతో కూడిన వినతి పత్రం మండల నోడల్ అధికారి ఎంపీడీఓ,తహసిల్దారుకు అందించడం జరిగింది. చింతపల్లి గ్రామంలో చౌరస్తా వద్ద మండల కార్యాలయాలకు వెళ్లే ప్రధాన రహదారి చెడిపోయి వర్షపునీరు నిలిచి బాటసారులకు ఇబ్బందులుగా మారింది.చింతపల్లి గ్రామంలో లో ఓల్టేజి, హై వోల్టేజీ విద్యుత్ సమస్య, విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోవడం, సెరికల్చర్ భూమిలో గో మాంసం అమ్మే దుకాణం ఏర్పాటు చేయడం,బిసి కాలనీలో మోరీ వాటర్ నిలిచిన డ్రైనేజీ సమస్య తదితర సమస్యల మీద బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివర్ల రమేష్ యాదవ్,బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కుకుడపు రామకృష్ణ,బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు కుంభం శ్రీనివాస్ రెడ్డి,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వెన్నం శేఖర్ ,వార్డు సభ్యులు నల్ల సైదులు ,బీజేపీ బూత్ అధ్యక్షులు గజ్జె అభినవ్, బీజేపీ నాయకులు బొడ్డు మహేష్, మోర వెంకటరమణ,సోమరాజు ప్రదీప్, కడారి సతీష్ యాదవ్, కడారి కృష్ణ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతపూరీ తండా గ్రామపంచాయతీలో అనుమతులు లేని చర్చిలు నిలిపివేయాలి



ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026

ప్రశాంత పూరి తండా గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రశాంత పూరి తండా–2, హరిచంద్రు తండా సమీపంలో అనుమతి లేకుండా నివాస గృహ స్థలంలో చర్చిని (ప్రార్థనా స్థలాన్ని) ఒక సంస్థగా నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ, దీనిపై తక్షణమే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఇస్లావత్ రాంకోటి, ఇస్లావత్ పరమేష్ (మాజీ ఉప సర్పంచ్), ఇస్లావత్ నరేష్, ఇస్లావత్ చంద్ర, ఇస్లావత్ విజయ్, బాణావత్ ప్రవీణ్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరులో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలి.

### వ్యవసాయ కార్మిక సంఘం బి కే ఎం యు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముట్టడి.



ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026

ఆలూరులో పేదలు వేసుకున్న గుడిసెలకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం కేటాయించి ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. భూపేష్, సీపీఐ మండల కార్యదర్శి ఎస్.ఎస్. భాష డిమాండ్ చేశారు.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఆలూరులో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బి కే ఎం యు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి, అనంతరం తహసీల్దార్‌కు మెమోరాండం అందజేశారు.

ఈ సందర్భంగా కె. భూపేష్, ఎస్.ఎస్. భాష మాట్లాడుతూ.. సిద్దేశ్వర కాలనీలో ఏళ్లుగా నివాసం ఉంటున్న పేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని, కాలనీలో ప్రతి ఇంటికీ నీటి కుళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయాలని కోరారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర మౌలిక వసతులు వెంటనే కల్పించాలని డిమాండ్ చేశారు.

ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు రోజుకు రూ.700 కూలి, సంవత్సరానికి 200 పని దినాలు కల్పించాలని వారు కోరారు. పేదల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో. సీపీఐ మండల సహాయ కార్యదర్శి. చంద్రకాంత్ రెడ్డి, సీపీఐ పట్టణ కార్యదర్శి సిద్ధిలింగ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి. జే. రాజు, రైతు సంఘం నాయకులు చాపల గోపాల్, శివరామిరెడ్డి, వన్నూరు వలి, జే. రాముడు, వన్నూరు స్వామి, ఉలిగప్ప, గాది లింగ, వడ్డె రాములు, తులసమ్మ, లక్ష్మి, చంద్రమ్మ, ప్రభావతి, జే. మంజుల, నరసమ్మ సిద్దేశ్వర కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరులో మంత్రుల పర్యటనవిజయవంతం.

### ఆలూరు ప్రాంతం అభివృద్దె కూటమి ప్రభుత్వం యొక్క ధ్యేయం నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026



ఆలూరు నియోజకవర్గం పర్యటనకు భారీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సవిత సోమవారం ఆలూరు కు వచ్చారు. ఈ సందర్భంగా ఆలూరు టిడిపి ఇన్చార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి శివప్రసాద్ మంత్రులకు ఘన స్వాగతం పలికారు. గుంటకల్ చౌరస్తా నుండి భారీ ఊరేగింపుతో మంత్రులను తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రులు చేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అక్కడనుండి స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ కార్యాలయంలో కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి మంత్రి శ్రీమతి సమిత మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గం బాగా వెనకబడి ఉంది ఈ నియోజకవర్గ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందించి ఆదుకుంటానని అన్నారు. అదేవిధంగా బీసీ సంక్షేమ శాఖ నుండి ఆలూరు నియోజకవర్గం ఇన్చార్జి శ్రీమతి వైకుంఠం జ్యోతి బీసీ హాస్టల్ మరియు బీసీ గురుకుల పాఠశాల కావాలని కోరారు కచ్చితంగా ఆమె ఇచ్చిన మాట ప్రకారం రాబోవు సంవత్సరంలో ఈ రెండు నెరవేర్చి ఆలూరు అభివృద్ధిని చాటుతామన్నారు. అనంతరం భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ కర్నూలు పశ్చిమ ప్రాంతం కరువు ప్రాంతంగా ఉంది ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటే ముఖ్యంగా సాగునీరు అవసరం ఉంది. అదేవిధంగా తాగునీరు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు వీటన్నింటినీ గమనించిన నేను నా మంత్రిత్వ శాఖ తరపున శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ వేదవతి ప్రాజెక్టును రెండు సంవత్సరాల లోపు పూర్తి చేసి ఆలూరు నియోజకవర్గం రైతులకు ప్రజలకు సాగునీరు తాగునీరు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా హంద్రీనీవా కాలువ నుండి చిప్పగిరి మండలానికి తూము ఏర్పాటు చేసి తాగునీరు సాగునీరు అందించే విధంగా అధికారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. గత పాలకులు ఐదు సంవత్సరాలు మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి రాయలసీమ ప్రాంతాన్ని రాయలసీమ గా మార్చిన ఘనత గొడ్డలి పార్టీ నాయకులకు దక్కిందన్నారు. గత ఐదు సంవత్సరాలలో రాయలసీమపై ప్రియమే ఉంటే ఒక్క ప్రాజెక్ట్ అయినా పూర్తి చేశారా అని ఆయన అన్నారు. వేదవతి ప్రాజెక్టును నిర్మాణ దశలో ఉన్న దానిని నిలిపివేసి ఆలూరు నియోజకవర్గం రైతులను గొంతు కోశారని ఆయన అన్నారు. గత ఐదు సంవత్సరాలలో పని ప్రారంభించుంటే ఈపాటికి వేదవతి ఎత్తిపోతల పథకం పూర్తి అయి రైతులకు కరువంటే ఏమో తెలియకుండా సస్యశ్యామలంగా పంటలు పండించుకునేవారు. మరి రైతుల పరిస్థితులను గమనించని వైసీపీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కర్నూలు పశ్చిమ ప్రాంత ప్రజల బాధలు తెలియవా అని అన్నారు. చేతగాని వారిని ఎన్ని మాటలు అన్నా వ్యర్థం రాబోవు రెండు సంవత్సరాలలో ఆలూరు నియోజకవర్గం రైతులను ఆదుకుంటాం ప్రజలకు తాగునీరు అందించి వారు గొంతులు తడుపుతాం అంటూ ఆయన అన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి ప్రభుత్వం విభేదాలను పక్కనపెట్టి ప్రతి ఒక్క నాయకుడు ఒక సైనికుడు వలె గెలుపే ధ్యేయంగా ముందుకు సాగాలని ఆయన నాయకులకు కార్యకర్తలకుపిలుపునిచ్చారు. పార్టీ కోసం పని చేసే వారి సేవలను గుర్తించి పార్టీలో పదవులు అందుతాయని ఆయన అన్నారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు విభేదాలను పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ ఒక సిద్ధాంతంతో ముందుకు సాగాలని ఆ సిద్ధాంతమే స్థానిక సంస్థలు మరియు సార్వత్రిక ఎన్నికలు గెలుపే అని అన్నారు. మంత్రుల పర్యటనలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య ఆధ్వర్యంలో ఆలూరు సిఐ రవిశంకర్ రెడ్డి, ఆస్పరి సీఐ శ్రీనివాస్ నాయక్, దేవనకొండ సిఐ వేణుగోపాల్, మరియు ఆరు మండలాల ఎస్ఐలు స్పెషల్ పార్టీ పోలీసులు, ఆరు మండలాల కానిస్టేబుల్ లో భారీ బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, ఆలూరు నియోజకవర్గం పరిశీలకుడు ఆదినారాయణ, పత్తికొండ శాసనసభ్యుడు శ్యామ్ బాబు, వాల్మీకి బోయ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ రామచంద్ర నాయుడు, కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, రజక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సావిత్రమ్మ, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు ఆరు మండలాల కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జులు బూత్ లెవెల్ కన్వీనర్లు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఈనెల 28న పాములపాడులో జరిగే జిల్లా కలెక్టర్ నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్ కోసం స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య



ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026

మండలకేంద్రమైనపాములపాడులోని, జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ మరియు మండల తహసీల్దార్ కార్యాలయం సోమవారం ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, ఆత్మకూరు ఆర్డిఓ వెంకట శివ, తదితర అధికారులతో కలిసి శుక్రవారంనిర్వహించేపిజిఆర్ఎస్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, ఆత్మకూరు ఆర్డీవో వెంకట శివ లు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కలెక్టర్ గ్రీవెన్స్ శుక్రవారం నందికొట్కూరు నియోజకవర్గంలోని, కొత్తపల్లి, పాములపాడు మండలాలకు చెందిన చెందిన గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ప్రజలు అనేక సమస్యల కోసం నంద్యాల జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ కు వెళ్లకుండా నియోజకవర్గంలోనీ, పాములపాడు ను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం నిర్వహించే పిజిఆర్ఎస్ కు నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా, ఎస్పీ సునీల్ షోరాన్ రానున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రజలందరూ జిల్లా కలెక్టర్ పాల్గొనే ప్రత్యేక గ్రీవెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకట శివ, మండల తహసీల్దార్ జి.సుభద్రమ్మ, ఇంచార్జి ఎంపీడీఓ సులోచన, ఎంఈఓ బాలాజీ నాయక్, హైస్కూల్ హెచ్ఎం ఎన్. శ్రీధర్ రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు జి.రవీంద్ర రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు చెల్లె హరినాథ్ రెడ్డి, పగిడ్యాల మండల కన్వీనర్ పలచాని మహేశ్వరరెడ్డి, మద్దూరు సొసైటీ చైర్మన్ వాడల జనార్దన్ రెడ్డి, మండల తెలుగు కల్చరల్ అధ్యక్షులు భావన వినోద్ కుమార్, రుద్రవరం నాయకుడు రాచపూడి సురేష్, తెలుగు యువత మండల అధ్యక్షులు షేక్.కరీంబాషా, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఎ– రవీంద్ర, అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాలను జయప్రదం చేయండి

ట్రై నెట్ న్యూస్। 24 ,ఆగస్టు 2026

అర్ధవీడు జనవిజ్ఞాన వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకులం ఆవరణలో చెకుముకి సైన్స్ సంబరాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు అటుకర మల్లికార్జున రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు, శాస్త్రీయ భావాలు, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించినప్పుడే శాస్త్రీయ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. అందులో భాగంగానే చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.చెకుముకిటాలెంట్ టెస్ట్‌లో విద్యార్థులందరూ పాల్గొనేలా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.మండల గౌరవ అధ్యక్షులు యం.తిరుపతిరెడ్డి



మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక గత 37 సంవత్సరాలుగా అనేక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలు, మూఢవిశ్వాసాలను తొలగించేందుకువిశేష కృషి చేస్తోందని కొనియాడారు.మండల ప్రధాన కార్యదర్శి యం. కేసిరెడ్డి మాట్లాడుతూ చెకుముకి టాలెంట్ టెస్ట్ నాలుగు దశల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆగస్టు



27న పాఠశాల స్థాయి, సెప్టెంబర్ 11న మండల స్థాయి, సెప్టెంబర్ 27న జిల్లా స్థాయి, నవంబర్ 1, 2, 3 తేదీల్లో రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతాయని వెల్లడించారు.కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు ఎస్. మల్లికార్జున రెడ్డి, ఉపాధ్యాయులు శివరాం, బ్రహ్మం, వెంకట రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన ఎస్.పి. కోదండపాణి' సినీ సంగీత విభావరి






**చిక్కడపల్లి త్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 23:**

వెన్నెల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'బృందావనం' సుబ్రహ్మణ్యం సమర్పణలో "స్వర్ణయుగ సంగీత దర్శకులు ఎస్.పి. కోదండపాణి" శీర్షికతో సినీ సంగీత విభావరి చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ వద్దగల కళా సుబ్బారావు కళావేదికలో నిర్వహించారు.వెన్నెల కల్చరల్ అసోసియేషన్ 'బృందావనం' సుబ్రహ్మణ్యం సమర్పణ వై.ఎస్. రామకృష్ణ, డాక్టర్ శంకర్, భాస్కర్, రవి ప్రసాద్‌లతో పాటు ప్రసిద్ధ గాయనీ, గాయకులు జగద్ధాత్రి, జ్యోతిర్మయి, కృష్ణవేణి, ఇందుశ్రీ తదితరులు పాల్గొని ఎస్.పి. కోదండపాణి గారి స్వరపరచిన అమర గీతాలను ఆలపించారు.

## శంకర నారాయణ అరణ్య శతకం ఆవిష్కరణ





**హైదరాబాద్, చిక్కడపల్లి, త్రై నెట్ న్యూస్, ఆగస్టు 24 :**

గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి చే శతక నారాయణుడు గా పేర్కొన్న ప్రముఖ జర్నలిస్ట్ హాస్యావధాని శంకర నారాయణ రచించిన మరో శతకం అరణ్య శతకం ఆవిష్కరణ సమావేశం శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో గాన సభ నిర్వహణలో జరిగింది ముఖ్య అతిథిగా గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి పాల్గొని అరణ్య శతకం ఆవిష్కరణ చేసి మాట్లాడారు ఇప్పటి వరకూ ఏభై శతకాలు అధ్యాత్మిక భావనలు అంశాలు గా రాసిన శంకర నారాయణ అరణ్య శతకం పర్యావరణ ను ప్రకృతి నీ కాపాడేందుకు అరణ్యాల అవసరం తెలుపుతూ శతక పద్యాలు రాసారని వివ రించారు అడవి తల్లి నీ అమృత వల్లి గా భావించటం అర్ధవంతం గా ఉందని ఉదాహరించారు వేదిక పై శంకర నారాయణ తన




సంపుటిని ప్రముఖ రచయిత్రి అటవీ శాఖ ఉన్నత అధికారి దేవనపల్లి వీణా పాణి కి లాంఛనం గా అంకిత మిచ్చారు వీణా పాణి మాట్లాడుతూ శంకర నారాయణ తనకు చెప్పిన విధం గా పది పదిహేను రోజులలో అడవులు ను అంశం గా గ్రహించి వంద పద్యాలు రాయడం ఆయనకు భాష పై ఉన్న సాధికారత కి నిదర్శనం అన్నారు సులభ శైలి లో వున్న అరణ్య శతకం ప్రతి ఒక్కరూ చదివి అడవులు ప్రాధాన్యత అర్థం చేసుకోవలనీ కోరారు శంకర నారాయణ మాట్లాడుతూ వంద శతకాలు రాయటం తన లక్ష్యం అని చెప్పారు కుక్కను పెంచే



వాడు మనిషి మొక్క ను పెంచే వాడు మహర్షి అనే స్ఫూర్తి తో అరణ్య శతకం రాశానని తెలిపారు వేదిక పై బాల సాహితీ రచయిత చొక్కాపు రమణ సిని దర్శకుడు మల్లం రమేష్ పాల్గొన్నారు

## స్వర ఝురీ భువన భాస్కరం ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి






**చిక్కడపల్లి త్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 24:**

సినీ ప్రముఖులు చిరంజీవి, నాగార్జున, మహేష్ బాబు, శ్రీదేవి జన్మదిన సందర్భాలను పురస్కరించుకుని స్వర ఝురీ భువన భాస్కరం సంగీత సాహిత్య సేవా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ప్రత్యేక సినీ సంగీత విభావరి చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభ, కళా సంగీత నాట్య కళావేదికలో నిర్వహించారు .కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఅంజనీ కుమారి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గాయనీ గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి

## మిమిక్రీ రత్న 'స్వరముఖి' చంద్రముఖి చంద్రశేఖర్‌కు స్వర్ణ కంకణం బహుకరణ

**చిక్కడపల్లి త్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 24:**

గోల్డెన్ స్టార్ ది యూత్ కల్చరల్ ఆర్గనైజేషన్, జంట నగరాల సాంస్కృతిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ మిమిక్రీ కళాకారులు 'స్వరముఖి' శ్రీ చంద్రముఖి చంద్రశేఖర్ మిమిక్రీ రంగంలో 35 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 'స్వర్ణ కంకణ బహుకరణ' మహోత్సవ సభ చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గాన సభ (మెయిన్ హాల్ లో నిర్వహించారు . సంస్థ అధ్యక్షుడు బింగి సురేందర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్సీ మధుసూదనా చారి, ప్రముఖ సినీ నటులు బాబు మోహన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రముఖి చంద్రశేఖర్ కు స్వర్ణ కంకణం బహుకరించారు. ఈ సందర్భంగా వారు






మాట్లాడుతూ.. చంద్రముఖి చంద్రశేఖర్ మిమిక్రీ రంగానికి చేసిన సేవలు అపారమైనవని కొనియాడారు.సభకుముందుగాయనీ,గాయకులు ఆలపించినసినీ గీతాలు అలరించాయి.

## అలరించిన 'వాగ్దేవి మెలోడీస్' తెలుగు – హిందీ సినీ సంగీత విభావరీ సీజన్–2






**చిక్కడపల్లి త్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 24:**

వాగ్దేవి మెలోడీస్ సంస్థ ఆధ్వర్యంలో "సంగీత సాహిత్య సమలంకృతే..." సీజన్ – 2 తెలుగు, హిందీ సినీ సంగీత విభావరి శ్రీ త్యాగరాయ గానసభలోని గుండవరపు హనుమంతరావు వేదికలో నిర్వహించారు. సంస్థ అధ్యక్షురాలు , గాయని వి. శ్రీవాణినిర్వహణలో గాయనీ గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

## మిమిక్రీ రత్న 'స్వరముఖి' చంద్రముఖి చంద్రశేఖర్‌కు స్వర్ణ కంకణం బహుకరణ

**చిక్కడపల్లి త్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 24:**

గోల్డెన్ స్టార్ ది యూత్ కల్చరల్ ఆర్గనైజేషన్, జంట నగరాల సాంస్కృతిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ మిమిక్రీ కళాకారులు 'స్వరముఖి' శ్రీ చంద్రముఖి చంద్రశేఖర్ మిమిక్రీ రంగంలో 35 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 'స్వర్ణ కంకణ బహుకరణ' మహోత్సవ సభ చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గాన సభ (మెయిన్ హాల్ లో నిర్వహించారు . సంస్థ అధ్యక్షుడు బింగి సురేందర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి హర్యానా పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎమ్మెల్సీ మధుసూదనా చారి, ప్రముఖ సినీ నటులు బాబు మోహన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రముఖి చంద్రశేఖర్ కు స్వర్ణ






కంకణం బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చంద్రముఖి చంద్రశేఖర్ మిమిక్రీ రంగానికిచేసినసేవలుఅపారమైనవని కొనియాడారు. సభకు ముందు గాయనీ, గాయకులు ఆలపించిన సినీ గీతాలు అలరించాయి.

## డా" దేవుల పల్లి రామానుజ రావు 109 జయంతిని తెలంగాణ సారస్వత పరిషత్తు లో ఘనంగా జరిపారు

**త్రై నెట్ న్యూస్ । 24 ఆగస్టు 2026**

శ్రీ రింగు రామమూర్తి స్వాగతోపన్యాసం చేస్తూడా దేవుల పల్లి రామానుజ రావు పరిషత్తు పూర్వ అధ్యక్షులు దశాబ్దాలుగా తెలుగు భాష సేవలను గుర్తు చేస్తూ గోల్కొండ లాంటి పలు గొప్ప పత్రికలకు సంపాదకత్వం వహించారు. నాటి ఆంధ్ర సారస్వత పరిషత్తు నేటి తెలంగాణ సారస్వత పరిషత్తు చేసిన సేవలకు కొనియాడారు తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షులు సభాధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి ప్రసంగిస్తూ ప్రాచీన కాలంలో తెలంగాణ వైతాళికుడు డా దేవులపల్లి రామానుజారావు అన్నారు వారు రచించిన గ్రంథాలు ప్రవహించే సప్త నదుల సంగ్రాహం లాంటిదన్నారు పరిషత్తు కోశాధికారి శ్రీ మంత్రి రామారావు ప్రసంగిస్తూ రామానుజ రావు అంటేనే పరిషత్తు అంటేనే రామానుజరావువారి రేడియో ప్రసంగాలు గురించి కొనియాడుతూ అనేకమందినీ అనేక రంగాలలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పించిన గొప్ప మానవతావాది రామానుజారావు అన్నారు ప్రముఖ రచయిత బహుభాషావేత్త డా " నలిమెల భాస్కర్ సాహితీ పురస్కార గ్రహీత ప్రసంగిస్తూ రామానుజ రావు అంటే తెలుగు సాహిత్య క్షేత్రము మరియు





ఆంగ్ల భాషలో అనార్గళంగా ప్రసంగించిన ప్రసంగకుడు . విశ్వ మానవుల భావాలను అనువాదం చేసిన గొప్ప అనువాదకుడు డా దేవులపల్లి రామానుజారావు అన్నారు






Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136